Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

ఏలురు ELURU | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 192 Issue No : 192 | మంగళవారం Tuesday | జూన్ 23, 2026 23 JUNE 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



దక్షిణ కొరియా మాజీ న్యాయశాఖ మంత్రికి 25 ఏళ్ల

## జైలు శిక్ష

సియోల్ : దక్షిణ కొరియా మాజీ న్యాయశాఖ మంత్రికి న్యాయస్థానం సోమవారం 25 ఏళ్ల జైలుశిక్ష విధించింది. 2024లో మాజీ అధ్యక్షుడు యున్ సుక్ యోల్ విధించిన సైనికపాలన (మార్షల్ లా) ప్రకటనలో మంత్రి పార్క్ సంగ్ జేను సెంట్రల్ డిస్ట్రిక్ట్ కోర్టు దోషిగా తేల్చినట్లు స్థానిక మీడియా తెలిపింది. సైనిక పాలన విధించిన కొన్నిగంటల్లోనే పార్క్ న్యాయమంత్రిత్వ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారని, ఒక వేళ అధికారులు ప్రభుత్వ వ్యతిరేక వ్యక్తులను అరెస్ట్ చేస్తే, జైళ్ల సామర్థ్యంపై పరిశీలించారని ప్రాసిక్యూటర్లు వాదించారు.

వివరాలు 2లో..

మెప్మా ఆర్పీల దోపిడీ

# పర్వం..?




ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి : పేద, మధ్యతరగతి మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాలు కొందరు మెప్మా ఆర్పీలకు ఆదాయ వనరులుగా మారాయా.. మహిళల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు కొందరి అక్రమ వసూళ్లకు వేదికగా మారుతున్నాయా..? అనే ప్రశ్నలు తాజాగా మహిళల నుంచి వినిపిస్తున్న ఆరోపణలతో తెరపైకి వస్తున్నాయి. పలువురు మహిళల తెలిపిన వివరాల ప్రకారం, మెప్మా పరిధిలో పనిచేస్తున్న కొందరు ఆర్పీలు ప్రతి గ్రూపు నుంచి రికార్డు బుక్కులు రాసే పేరుతో నెలకు రూ.200 చొప్పున వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇది అధికారిక రుసుమా..? వ్యక్తిగత వసూళ్లా..? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.అంతేకాకుండా బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరైన తర్వాత ప్రతి సభ్యురాలు పొందే లక్ష రూపాయల రుణానికి రూ.1000 చొప్పున "సర్వీస్ ఛార్జ్" పేరుతో వసూలు చేస్తున్నారని మహిళలు చెబుతున్నారు.

- ఊపేద మహిళల రుణాలపై కమిషన్ల వలయం..!
- ఐలోన్ ఇప్పిస్తే 1000, బుక్కు రాస్తే నెలకు రూ.200..!
- ప్రశ్నిస్తే మానసిక వేధింపులంటూ సభ్యుల ఆవేదన.
- ప్రభుత్వ గౌరవ వేతనం తీసుకుంటూనే అదనపు వసూళ్ల ఆరోపణలు
- లోన్ పేరుతో లూటీ..? మెప్మా ఆర్పీలపై మహిళల ఆగ్రహం
- పేద మహిళల రుణాలపై కమిషన్ల దందా..?
- గౌరవ వేతనం సరిపోదా..? ఆర్పీలపై అక్రమ వసూళ్ల ఆరోపణలు
- డ్వాక్రా గ్రూపులపై అదనపు భారం.. సర్వీస్ ఛార్జీల పేరిట వసూళ్లు..?
- మహిళల సంక్షేమమా.. వసూళ్ల వ్యవస్థా..?
- మెప్మాపై ప్రశ్నల వర్షం

2 పేజీలో..



స్వర్ణాంధ్ర లక్ష్యాలపై

ప్రణాళికా విభాగం

## ఎంఓయూ

- ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ రీసెర్చ్‌తో ఒప్పందం
- 15 శాతం వృద్ధిరేటు లక్ష్యమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో భాగంగా 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 2014-19 మధ్య 13.5 శాతం మేర సీఏజీఆర్ సాధించామని.. వివిధ కారణాల వల్ల ప్రస్తుతం 11 శాతం మేర వృద్ధి రేటు నమోదైందని తెలిపారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రణాళికా విభాగం-కేఆర్ఈఏ యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ రీసెర్చ్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల సాధనలో పది సూత్రాల అమలుపై ఈ ఎంఓయూ కుదుర్చుకున్నారు. రాష్ట్ర ప్రణాళికా విభాగం ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఐఎఫ్ఎంఆర్ సంస్థ ప్రతినిధి కపిల్ విశ్వనాధన్ ఒప్పందాలు మార్చుకున్నారు.రాష్ట్ర స్థూల ఉత్పత్తి, వృద్ధిరేటు సాధనలో పది సూత్రాల మిషన్ సెల్స్ ఏర్పాటుతో పాటు కార్యక్రమం అమలుపై ఐఎఫ్ఎంఆర్ సంస్థ పర్యవేక్షణ చేయనుంది.

- మిగతా 2లో..




గుంటూరులో ముగ్గురు విద్యార్థులు

## మిస్సింగ్

ప్రజాభూమి ప్రతినిధి, గుంటూరు : ఎపిలోని గుంటూరు జిల్లాలో ముగ్గురు విద్యార్థులు మిస్సింగ్ అవడం స్థానికంగా కలకలం రేపింది. చేబ్రోలుకు చెందిన రాయల భరత్, జమీర్ అహ్మద్, తుపాకుల గోపి శనివారం స్కూల్‌కు వెళ్లి తిరిగిరాలేదు. విద్యార్థుల తల్లిదండ్రులు స్నేహితులు, బంధువుల ఇండ్లలో ఆరా తీసినా వారి ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



నేడు పులివెందులకు

## వైఎస్ జగన్

పులివెందులలో మూడు రోజులు పాటు పర్యటించనున్న జగన్

- రేపు సాయంత్రం పులివెందులకు చేరుకోనున్న వైసీపీ అధినేత
- నేతలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్న జగన్

ప్రజాభూమి ప్రతినిధి, వైఎస్సార్ జిల్లా : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ రేపటి నుంచి తన సొంత నియోజకవర్గమైన పులివెందులలో మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. రేపటి నుండి జూన్ 25 వరకు సాగే ఈ పర్యటనలో ఆయన స్థానిక నేతలతో సమీక్షలు జరపడంతో పాటు ప్రజలను నేరుగా కలవనున్నారు. రేపు సాయంత్రానికి జగన్ పులివెందులకు చేరుకుం టారు. అక్కడ ఉన్న తన క్యాంప్ కార్యాలయంలో స్థానిక వైసీపీ నేతలు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమవుతారు.

2 పేజీలో..



## రాష్ట్రంలో భారీ వర్షం..

వాతావరణ శాఖ హెచ్చరికలు


ప్రజాభూమి ప్రతినిధి, విశాఖ : వాతావరణ శాఖ నేడు ( సోమవారం) రాష్ట్రానికి భారీ వర్ష సూచన జారీ చేసింది. కాకినాడ,అల్లూరి, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలకు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో రాష్ట్రవ్యాప్తంగా మోస్తారు వానలు ఉండే అవకాశాలున్నాయని తెలిపింది.ఈ నేపథ్యంలో ప్రజలంతా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

- మిగతా 2లో..

మానవీయ కోణంలో పీజీఆర్ఎస్

## అర్జీల పరిష్కారం

ఆర్టీజీఎస్ పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : పీజీఆర్ఎస్ సహా ప్రజల నుంచి వచ్చే అర్జీలను మానవీయ కోణంలో పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉద్యోగులు, అధికారులు సాఫ్ట్ స్కిల్స్ అలవరచుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పని తీరుపై సమీక్షించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఉద్యోగులు వినూత్నంగా ఆలోచనలు చేసేలా ప్రోత్సహిస్తాం. పనితీరు ఆధారంగా బాధ్యతలు అప్పగిస్తాం. అర్జీదారుల స్థానంలో ఉండి ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించాలి.



లెబనాన్ నుండి

## ఇజ్రాయిల్ వైదొలగదు

ఎల్అవీవ్ : ఇజ్రాయిల్ లెబనాన్‌పై దాడులు ఆపాలని అమెరికాతో కుదర్చుకోనున్న శాంతి ఒప్పందం లో ఇరాన్ ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి గిడియన్ సార్.. న్యూజిలాండ్ విదేశాంగ మంత్రి విన్‌స్టన్ పీటర్స్‌తో జరిపిన ఫోన్ సంభాషణలో కీలక వ్యాఖ్యలు చేశారు.

- మిగతా 2లో..

కార్యకర్తలపై

## ఖర్గే ఫైర్..

- 'పనికిమాలిన వాళ్లు' అంటూ తీవ్ర వ్యాఖ్యలు
- 'డీకే డీకే' నినాదాలతో హోరెత్తించిన కార్యకర్తలపై కాంగ్రెస్ చీఫ్ ఖర్గే ఆగ్రహం
- 'పనికిమాలిన వాళ్లు' అంటూ మండిపాటు.. క్రమశిక్షణా చర్యలు తప్పవని వార్నింగ్
- ఇది పార్టీ కార్యక్రమం, వ్యక్తిగత భజన కోసం కాదన్న ఖర్గే
- స్వయంగా జోక్యం చేసుకుని కార్యకర్తలను శాంతపరిచిన సీఎం డీకే శివకుమార్
- కర్ణాటక కాంగ్రెస్‌లో సిద్ధరామయ్య, డీకే వర్గాల మధ్య పోరు నేపథ్యంలో ఈ ఘటన

2 పేజీలో..



కర్ణాటక : కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సొంత పార్టీ కార్యకర్తలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకలో జరిగిన ఓ పార్టీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు మద్దతుగా కొందరు కార్యకర్తలు 'డీకే డీకే' అంటూ నినాదాలు చేయడంతో ఆయన సహనం కోల్పోయారు. 'పనికిమాలిన వాళ్లు' అంటూ వారిపై మండిపడ్డారు. కర్ణాటక పీసీసీ నూతన అధ్యక్షుడిగా బీకే హరిప్రసాద్ పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న వేదికపై ఈ ఘటన చోటుచేసుకుంది.

కోచింగ్ సెంటర్‌లో ఘోర

## అగ్నిప్రమాదం..

14కి పెరిగిన మృతులు



లక్నో : ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నోలోని ఓ కోచింగ్ సెంటర్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది ఈ ఘటనలో మృతుల సంఖ్య 14కి పెరగ్గా.. మరికొందరు గాయాలతో చికిత్సపొందుతున్నారు. ఈ ఘటనలో కొందరు తమ ప్రాణాలను కాపాడుకొనేందుకు భవనం పైఅంతుస్తుల నుంచి కిందికి దూకారు. ఈ ప్రమాద దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. లఖ్‌నవూలోని అలీగంజ్ ప్రాంతంలోని మూడంతస్తుల భవనం పైభాగంలో తొలుత మంటలు చెలరేగాయి. తర్వాత పైఅంతస్తులో ఉన్న కోచింగ్ సెంటర్‌కు ఎగబాకాయి. భవనమంతా మంటల్లో చిక్కుకుపోవడంతో ఆ ప్రాంతంలో దట్టమైన పొగలు అలముకున్నాయి. మృతుల్లో పలువురు విద్యార్థులతో పాటు మరికొందరు ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. మంటల్లో చిక్కుకున్న పలువురు తమ ప్రాణాలు కాపాడుకోవడానికి పైనుంచి దూకిన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఒక వ్యక్తి పగిలిన కిటికీ నుంచి బయటకు వచ్చే క్రమంలో కిందికి పడిపోయాడు. అది గమనించి స్థానికులు వెంటనే అతడిని

2 పేజీలో..

'హార్మూజ్' అనిశ్చితితో

పెరిగిన చమురు

## ధరలు

నౌకా రవాణాపై ప్రభావం



సింగపూర్ : హార్మూజ్ జలసంధిలో కొనసాగుతున్న అనిశ్చిత పరిస్థితులు, అమెరికా-ఇరాన్ శాంతి చర్చలపై నెలకొన్న సందిగ్ధత ప్రపంచ చమురు మార్కెట్లపై ప్రభావం చూపుతున్నాయి. జలసంధి గుండా నౌకా రవాణా మందగించడంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు సోమవారం పెరిగాయి. ట్రేడింగ్ ప్రారంభంలో బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ బ్యారెల్‌కు 82.30 డాలర్ల గరిష్ట స్థాయిని తాకిన అనంతరం 54 సెంట్లు పెరిగి 81.11 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి. మరోవైపు, యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ ఫ్యూచర్స్ 2.02 డాలర్లు పెరిగి బ్యారెల్‌కు 78.62 డాలర్లకు చేరుకున్నాయి.

2లో..

# సంపాదకీయం

## లాకప్ డెత్ !



"జై భీమ్" సినిమాలో సెంగేణి తన భర్త రాజాకన్ను కోసం పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కి దిగుతూ, 'నా మనిషి ఎక్కడ?' అని అడిగిన ప్రతి ప్రశ్న ప్రేక్షకుల గుండెలను తాకుతుంది. ఇది వాస్తవ కథే. అయినా సినిమా కథగానే మనకు తెలుసు. కానీ నిజ జీవితంలో నేడు విజయవాడలో ఓ తల్లి 'నా కొడుకు ఎక్కడ?' అని అడుగుతుంటే, తెరపై చూసిన ఆ దృశ్యమే వాస్తవ జీవితంలో మళ్లీ కళ్లముందు కదలాడుతోంది. తేడా ఒక్కటే... అక్కడ అది కథ, ఇక్కడ ఒక తల్లి కన్నీటి వ్యధ. ఆ తల్లి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన వ్యవస్థ... 'నీ కొడుకు ఫొటోకు దండ వేసుకో- అనే హేళనతో స్పందించిందనే ఆరోపణలు వినిపిస్తున్నప్పుడు, అది కేవలం ఒక కుటుంబం విషాదగాథ కాదు; ప్రజాస్వామ్య మనస్సాక్షిని కుదిపేసే ప్రశ్న. పుట్టిన ప్రతి బిడ్డకు జీవించే హక్కు ఉంటుంది. భారత రాజ్యాంగం ఇచ్చిన ఆ హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది, చట్టాన్ని అమలు చేసే వ్యవస్థలది. న్యాయాన్ని రక్షించాల్సిన చేతులే ప్రాణాలు తీస్తే, ఆ సమాజం ఆటవిక రాజ్యంగా మారుతుంది. ఒక వ్యక్తి నేరం చేశాడా లేదా అనేది నిర్ణయించేది పోలీసు స్టేషన్ కాదు; కోర్టు. శిక్ష విధించేది లాఠీ కాదు; న్యాయవ్యవస్థ. ఇదే నాగరిక సమాజానికి పునాది.? విజయవాడ కృష్ణలంక పోలీసులు గత నెలలో స్టేషన కు తీసుకొచ్చిన గాదె సాయికృష్ణ అదృశ్యం కావడం, అతని తల్లి ఫిర్యాదు చేసినా స్పందించకపోవడం తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. బాధితురాలు హైకోర్టును ఆశ్రయించిన తర్వాతే ప్రభుత్వం స్పందించి సీఐని సస్పెండ్ చేసింది. తద్వారా సాయికృష్ణది లాకప్ డెత్ అనే ఆరోపణలను పరోక్షంగా అంగీకరించినట్లయింది. ఇదే కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో సీఐ వేధింపులు భరించలేక క్రాంతికుమార్ అనే యువకుడు సెల్ఫీ వీడియో రికార్డ్ చేస్తూ ఆత్మహత్య చేసున్న సంఘటన తెలిసిందే. ఈ విధంగా స్వల్ప వ్యవధిలోనే ఇద్దరు యువకుల మరణాలకు కారణమైన సదరు సీఐపై క్రిమినల్ కేసులు నమోదు చేయకుండా కేవలం సస్పెన్షన్‌తోనే చేతులు దులుపుకోవడం వెనుక ఉన్న అసలు నిజాలు నిష్పక్షపాత విచారణతోనే బయటకు రావాల్సి ఉంది. 'రాజ్యాంగం ఎంత గొప్పదైనా, దాన్ని అమలు చేసే వ్యక్తులు మంచివారు కాకపోతే అది ఫలించదు- అని అంబేద్కర్ ఒక సందర్భంలో అంటారు. ఈ మాటలు నేడు మరింత ప్రాసంగికతను సంతరించుకున్నాయి. చట్టాన్ని కాపాడాల్సినవారే అతిక్రమించారనే అనుమానం కలిగితే ప్రజల విశ్వాసం కూలిపోతుంది. ఇటీవల తమిళనాడులో వెలుగుచూసిన అజిత్ కుమార్ కస్టడీ మరణం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అక్కడ కూడా ప్రశ్న ఒక్కటే... కస్టడీలో ఉన్న వ్యక్తి ప్రాణాలకు బాధ్యత ఎవరిది? ఈ ప్రశ్నకు ఇంకా దేశం సరైన సమాధానం వెతుకుతూనే ఉంది. రాష్ట్రాలు మారవచ్చు, పేర్లు మారవచ్చు; కానీ తల్లుల కన్నీటి రంగు ఒక్కటే, కడుపుకోతా ఒక్కటే. ? ముద్దాయిపై కేసులు వుంటే చట్టబద్ధంగా వ్యవహరించి, శిక్షలు వేయించాల్సిన పోలీసులే... చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని లాకప్ డెత్‌లు చేస్తే, ప్రజల ప్రాణాలకు రక్షణ ఉండదు. నిందితుడిగా భావిస్తున్న సిఐ ను కాపాడుతూ ఎసిపి, ఎసిపి ని కాపాడుతూ కమిషనర్, కమిషనర్‌ను కాపాడుతూ డిజిపి... ఇలా అందరూ ఈ ఘటనలో భాగస్వాములైనట్లుగా ఆరోపణలొస్తున్నాయి. పోలీసులు చేయాల్సిన పని, న్యాయ వ్యవస్థ చేయాల్సిన పని కూడా పోలీసులే చేసేస్తే, న్యాయాన్ని రక్షించేదెవరు? పౌరహక్కులను కాపాడేదెవరు? రేపు మరో తల్లి పోలీస్ స్టేషన్ ముందు నిలబడి "నా బిడ్డ ఎక్కడ?" అని అడిగే దుస్థితి రాకూడదు. బాధితులు హైకోర్టు దాకా వెళ్లకపోయింటే ఈ ఘటన వెలుగు చూసేది కాదని ప్రజాసంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులపై పోలీసులే విచారణ జరిపితే బాధితులకు న్యాయం జరుగుతుందా? అన్నది ప్రశ్న. నిష్పక్షపాతమైన న్యాయ విచారణ జరిగితే తప్ప ఈ సంఘటనలోని నిజానిజాలు వెలుగులోకి రావు. శాఖపరమైన విచారణలో వాస్తవాలు వెల్లడికావని, తక్షణమే న్యాయ విచారణకు ఆదేశించాలని పలువురు మేధావులు, న్యాయనిపుణులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. 'ఒక దేశం ఎంత నాగరికమో తెలుసుకోవాలంటే, అది బలహీనులను ఎలా చూస్తుందో చూడాలి- అంటారు గాంధీజీ. కస్టడీలో ఉన్న వ్యక్తి ఎంతటి నేరారోపణలు ఎదుర్కొంటున్నా, అతడు కూడా రాజ్యాంగం కల్పించిన హక్కులకు అర్హుడే. అతని ప్రాణ భద్రత కూడా ప్రభుత్వ బాధ్యతే. సాయికృష్ణ తల్లి కన్నీరు ఈరోజు ఒక కుటుంబ వేదన మాత్రమే కాదు; ప్రజాస్వామ్యాన్ని సవాలు చేసే ప్రశ్న. ఒక తల్లి తన బిడ్డ కోసం వెతుకుతున్నప్పుడు, ఆమెకు కావలసింది సానుభూతి కాదు-సత్యం. ఓదార్పు కాదు- న్యాయం. ఆ న్యాయం జరిగే వరకు ఈ కన్నీటి చరిత్ర ముగియదు.

# మెప్మా ఆర్పీల దోపిడీ పర్వం..?

పది మంది సభ్యులు ఉన్న ఒక గ్రూపుకు రూ.10 లక్షల రుణం మంజూరైతే, మొత్తం రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. ఈ వసూళ్లపై ఎవరైనా ప్రశ్నిస్తే భవిష్యత్తులో రుణాలు ఆలస్యమవుతాయని, ఇతర ప్రయోజనాలు దూరమవుతాయని పరోక్షంగా హెచ్చరిస్తున్నారని సభ్యులు వాపోతున్నారు. కొందరు మహిళలు గ్రూపు సమావేశాల్లో అవమానాలు, మానసిక ఒత్తిళు ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు.పథకాలపై అవగాహన శూన్యం

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, ఉపాధి, ఆర్థికాభివృద్ధి పథకాలపై మహిళలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆర్పీలదే. అయితే చాలా ప్రాంతాల్లో సమావేశాలు సక్రమంగా నిర్వహించకపోవడం, పథకాల వివరాలు తెలియజేయకపోవడం, సభ్యుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకపోవడం జరుగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం గౌరవ వేతనం చెల్లిస్తున్నప్పటికీ కొందరు ఆర్పీలు అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారనే విమర్శలు మహిళల నుంచి వ్యక్తమవుతున్నాయి. పేద మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థలోనే దోపిడీకి తావు కల్పించడం దురదృష్టకరమని సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని, అక్రమ వసూళ్లు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

# కార్యకర్తలపై ఖర్గే ఫైర్..

కార్యకర్తలు నినాదాలు ఆపకపోవడంతో ఖర్గే తీవ్ర స్వరంతో మాట్లాడారు. "నోరుమూయండి! కింద కూర్చోండి. దేశమంతా మీ చేతుల్లోకి వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ సమావేశం. ఎవరో ఒక వ్యక్తి కోసం ఏర్పాటు చేసింది కాదు. పార్టీని బలోపేతం చేయడానికి, ఐక్యంగా ఉంచడానికి అందరం ఇక్కడకు వచ్చాం. ఒకరు ఒకరి పేరు, మరొకరు ఇంకొకరి పేరు అరుస్తుంటే.. మిగిలిన వాళ్లు ఇక్కడ చెత్త ఊడ్చడానికి వచ్చారా?" అని గట్టిగా అరిచారు. ఈ సమయంలో ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా స్వయంగా లేచి నిలబడి, కార్యకర్తలను శాంతించాలని సైగలు చేయడం గమనార్హం.అంతటితో ఆగకుండా పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరమని ఖర్గే స్పష్టం చేశారు. "ఇక్కడ ఎవరు అల్లరి చేస్తున్నారో వీడియో ఫుటేజ్‌లో రికార్డ్ అవుతోంది. ఆ ఫుటేజ్ చూసిన తర్వాత కచ్చితంగా క్రమశిక్షణా చర్యలు తీసుకుంటాను. ఎవర్నీ వదిలిపెట్టను" అని తీవ్రంగా హెచ్చరించారు. పార్టీ వల్లే మనందరికీ గుర్తింపు అని, వ్యక్తిగత నినాదాలతో పార్టీ ప్రతిష్టను దెబ్బతీయవద్దని సూచించారు.కర్ణాటక కాంగ్రెస్‌లో కొంతకాలంగా నెలకొన్న వర్గపోరు నేపథ్యంలో ఈ ఘటన ప్రాధాన్యం సంతరించుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించినప్పటి నుంచి ముఖ్యమంత్రి పదవి కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌ల మధ్య తీవ్ర పోటీ నడిచింది. అధిష్ఠానం జోక్యంతో సిద్ధరామయ్య సీఎం కాగా, డీకే ఉపముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకున్నారు. రెండేళ్ల తర్వాత సీఎం మార్పు ఉంటుందనే ఒప్పందం కుదిరినట్టు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఒప్పందం ప్రకారం



సిద్ధరామయ్య ప్రభుత్వం రెండున్నరేళ్లు పూర్తి చేయగానే డీకే వర్గం అధిష్ఠానంపై ఒత్తిడి పెంచింది. దీంతో రానున్న 2028 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అధిష్ఠానం నాయకత్వ మార్పునకు అంగీకరించింది. ఈ క్రమంలోనే గత మే 28న సిద్ధరామయ్య రాజీనామా చేయగా, వారం రోజుల తర్వాత డీకే శివకుమార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ రాజకీయ పరిణామాల నేపథ్యంలో తాజా ఘటన పార్టీలోని వర్గపోరును మరోసారి బహిర్గతం చేసింది.

### డీటీవో వెంకన్న మృతిపై రేవంత్ రెడ్డి

# దిగ్భ్రాంతి.. విచారణకు ఆదేశం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో టిప్పర్ ఢీకొని డీటీఓ వెంకన్న దుర్మరణం**

- విచారణ జరపాలంటూ రవాణాశాఖ జాయింట్ కమిషనర్‌కు రేవంత్ ఆదేశం
- వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని సీఎం హామీ

**తెలంగాణ, ప్రజాభూమి ప్రతినిధి** :జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విధి నిర్వహణలో ఉండగా బొగ్గు టిప్పర్ లారీ ఢీకొని జిల్లా రవాణా శాఖ అధికారి ఎం. వెంకన్న ఘోర మరణం చెందిన ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డీటీఓ వెంకన్న మృతిపై సమగ్ర విచారణ జరపాలని రవాణాశాఖ జాయింట్ కమిషనర్‌ను సీఎం ఆదేశించారు. ఈ ఘటనపై వీలైనంత త్వరగా పూర్తి స్థాయి నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రెస్ నోట్ విడుదల చేసింది. వెంకన్న మృతి పట్ల సంతాపం




ప్రకటించిన సీఎం.. ఆయన కుటుంబానికి ప్రభుత్వం తరపున భరోసా ఇచ్చారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన డీటీఓ వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా ఆ కుటుంబానికి అందాల్సిన అన్ని ప్రయోజనాలు త్వరగా అందేలా చూస్తామన్నారు.ప్రమాదం వివరాల్లోకి వెళితే... ఈ ఉదయం గణపురం మండలం చెల్పూరు శివారులో వాహనాలను తనిఖీలు చేస్తుండగా బొగ్గు లోడ్‌తో వెళుతున్న టిప్పర్ లారీ వెంకన్నపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు.

### మానవీయ కోణంలో పీజీఆర్ఎస్

# అర్జీల పరిష్కారం

సమస్య పరిష్కారం కోసం అధికారులు, ఉద్యోగుల వద్దకు వచ్చే పౌరులతో సౌమ్యంగా వ్యవహరించాలి. దీని ద్వారా పాలనపై ప్రజల్లో మంచి భావన కలుగుతుంది. మానవ వనరులను సద్వినియోగం చేసుకోవాలి. ఎప్పటికప్పుడు ఉద్యోగులు పాలనా పరంగా సామర్థ్యాలను పెంచుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా పని విధానం మార్చుకోవాలి. క్షేత్ర స్థాయిలో పర్యటిస్తేనే వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోగలుగుతాం. మంత్రులు, అధికారులు, ఉద్యోగులు క్షేత్ర స్థాయి పర్యటనలకు ప్రాధాన్యమివ్వాలి. ఏపీకి బలమైన మానవ వనరుల వ్యవస్థ అవసరం. పాలనలో



సంస్కరణలపై ఉద్యోగులకు, అధికారులకు శిక్షణ ఇప్పించాం. పాత రోజుల్లో ఫైళ్ల క్లియరెన్స్ అనేది అతి పెద్ద టాస్క్ గా ఉండేది. టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక సులభంగా వాటిని క్లియర్ చేయగలిగే పరిస్థితి ఉంది. వినూత్నంగా ఆలోచన చేయకపోతే వ్యవస్థలు నిర్వీర్యం అవుతాయి.''అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

**పాత కేసుల ట్రేసింగ్**

''రాష్ట్రంలో కుట్రలు పన్నే పార్టీలు ఉన్నాయి. ప్రతి అంశాన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. వివిధ సంఘటనలకు కులం, మతం అనే రంగు పులుముతున్నారు. వాటిని వివాదాస్పద అంశాలుగా మార్చేస్తున్నారు. ఫేక్ ప్రచారం చేస్తూ ఉద్యోగులను, అధికారులను బద్నాం చేస్తున్నారు. ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి విషయాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలి. తప్పుడు ప్రచారాలను, విద్వేషాలు పెంచే ఘటనల్ని కంట్రోల్ చేసేలా ఉద్యోగులు, అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలి. ఇటీవల కాలంలో మానసిక సమస్యల కారణంగా కూడా కొంత మంది నేరాలకు పాల్పడుతున్నారు. డ్రగ్స్, గంజాయిలకు అలవాటు పడి తప్పు దారి పడుతున్నారు. పాత కేసులను పరిష్కరిస్తున్నాం. 2019లో జరిగిన కొన్ని నేరాలను ఇప్పుడు ట్రేస్ చేసి పట్టుకుంటున్నారు. శిక్షలు కూడా పడుతున్నాయి. ఇలాంటివి ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. తప్పు చేసిన వాడు ఎప్పుడూ తప్పించుకోలేడు. వాహనాల నెంబర్ ప్లేట్ల విషయంలో నిబంధనలను పక్కాగా పాటించాలి. ప్రమాణాల ప్రకారం నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలి. డిసెంబర్ నెలలో క్వాంటం కంప్యూటర్ లాంచ్ చేయాల్సి ఉంది. ఈలోగా క్వాంటం పార్కు, సెమీ కండక్టర్ల పార్క్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో పచ్చదనం పెంపు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీటి భద్రత, భూగర్భ జలాల పెంపు, నీటి వనరుల సంరక్షణ, నదీ జలాలను కాలుష్యం నుంచి కాపాడడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దక్షిణ కొరియా మాజీ న్యాయశాఖ మంత్రికి 25 ఏళ్ల జైలుశిక్ష

పార్క్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష విధించాలని ప్రాసిక్యూటర్లు కోరారు. అధికారాన్ని దుర్వినియోగం చేసి చట్టాన్ని తిరుగుబాటు సాధనంగా మార్చారని, చట్టబద్ధమైన పాలనకు సవాలు విసిరారని వారు వాదించారు. ఆయన ఏమాత్రం పశ్చాత్తాపం చూపలేదని అన్నారు.

యూన్ విధించిన మార్షల్ లా ఆరుగంటలు మాత్రమే కొనసాగింది. ఉత్తర్వులు వెలువడిన వెంటనే చట్టసభ సభ్యులు అత్యవసర సమావేశంలో వాటిని తిరస్కరించారు. తిరుగుబాటుకు నేతృత్వం వహించిన యూన్ సుక్ యోల్ ను దోషిగా నిర్ధారించిన కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ శిక్షను అప్పీల్ చేయడంతో ప్రస్తుతం ఆయన నిర్బంధంలో ఉన్నారు. తన మార్షల్ లా ఉత్తర్వులను సమర్థించుకోవడానికి జాతీయ సంక్షోభాన్ని సృష్టించేందుకు ఉత్తర కొరియాకు డ్రోన్ లను పంపిన ఆరోపణలపై ఈ నెల ప్రారంభంలో యూన్ కు 30ఏళ్ల జైలు శిక్ష విధించింది.

## స్వర్ణాంధ్ర లక్ష్యాలపై ప్రణాళికా విభాగం ఎంఓయూ

జీరో పావర్టీ మిషన్, వాటర్ సెక్యూరిటీ, డీప్ టెక్ మిషన్లపై ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ రీసెర్చి సంస్థ రాష్ట్రంలో ప్రభుత్వంతో పనిచేయనుంది. ఈ ఒప్పందంలో భాగంగా క్షేత్రస్థాయిలో అధ్యయనం, విధాన పరమైన సూచనలు అందిస్తుంది. ఈ 10 సూత్రాలకు సంబంధించి కొత్త పద్ధతులకు సిఫారసు చేస్తుంది. తదుపరి దశల్లో మిగిలిన అంశాలపై



పనిచేయాలని నిర్ణయించారు. పది సూత్రాల అమలుపై రాష్ట్రస్థాయి కమిటీతో పాటు మిషన్ వర్కింగ్ గ్రూప్‌లను కూడా ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు డీప్ టెక్‌ను ఇంటిగ్రేషన్ చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఏఐ స్కిల్లింగ్, డ్రోన్ మ్యాపింగ్ ఆటోమొబైల్, మెటల్స్, స్టీల్, రేర్ ఎర్త్ మినరల్స్, సెమీ కండక్టర్స్, డిఫెన్స్ లాంటి రంగాల్లో ప్రాజెక్టులు ఏపీకి వచ్చాయని అన్నారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీని కూడా రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్, కేఆర్ఈఏ, ఐఎఫ్ఎమ్ఆర్ ప్రతినిధులు, ప్రణాళికా విభాగం అధికారులు హాజరయ్యారు.

## నేడు పులివెందులకు వైఎస్ జగన్

ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు అక్కడికక్కడే 'ప్రజాదర్బార్' కూడా నిర్వహించనున్నారు.పర్యటనలో భాగంగా రెండో రోజైన జూన్ 24 ఉదయం వేముల మండలం భూమయ్యగారిపల్లిలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని జగన్ సందర్శించనున్నారు. ఆలయంలో జరిగే ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొంటారు. గుడి దర్శనం ముగించుకుని మధ్యాహ్నానికి మళ్లీ పులివెందుల క్యాంప్ ఆఫీస్‌కు రానున్న జగన్.. ఆ రోజు మొత్తం ప్రజలు, పార్టీ శ్రేణులతో ముఖాముఖి మాట్లాడుతారు. ఉమ్మడి కడప జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బాధితుల అర్జీలను స్వీకరిస్తారు. అనంతరం మూడు రోజుల పర్యటన ముగించుకుని జూన్ 25వ తేదీ గురువారం ఉదయం పులివెందుల నుంచి తిరుగుపయనమవుతారు.

## లెబనాన్ నుండి ఇజ్రాయిల్ వైదొలగదు

'హిజ్బుల్లా ఒప్పంద నిబంధనలను ఉల్లంఘించనంత వరకు, లెబనాన్‌లో కాల్పుల విరమణను పాటించాలని ఇజ్రాయిల్ భావిస్తోంది. దక్షిణ లెబనాన్ ప్రస్తుతం ఇజ్రాయిల్ ఆధీనంలో ఉంది. లెబనాన్‌లో మాకు ప్రాదేశిక ఆకాంక్షలు లేవు. కానీ మేము సెక్యూరిటీ జోన్ నుండి వైదొలగి, మా పౌరులను హిజ్బుల్లా దాడులకు, సంభావ్య దండయాత్రకు గురిచేయము' అని న్యూజిలాండ్ విదేశాంగ మంత్రితో చెప్పినట్లు ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి గిడియన్ తన సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## కోచింగ్ సెంటర్‌లో ఘోర అగ్నిప్రమాదం..

కాపాడారు. గాయపడిన అతడిని ఆసుపత్రికి తరలించారు. కొందరు అక్కడి తీగలను పట్టుకొని వేలాడుతూ బయటపడే ప్రయత్నం చేశారు. అగ్ని ప్రమాదం జరిగిన 30 నిమిషాల తర్వాత ఫైర్ ఇంజిన్లు వచ్చాయని స్థానికులు ఆరోపించారు. అందువల్లే, మంటలు మరింత భారీగా వ్యాపించాయని చెబుతున్నారు.

## 'హార్మూజ్' అనిశ్చితితో పెరిగిన చమురు ధరలు

తాత్కాలిక శాంతి ఒప్పంద నిబంధనలను అమెరికా, ఇజ్రాయిల్ ఉల్లంఘించాయని ఆరోపిస్తూ ఇరాన్ హార్మూజ్ జలసంధిలో ఆంక్షలు విధించిన నేపథ్యంలో నౌకా రవాణా గణనీయంగా తగ్గినట్లు మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. ప్రపంచ చమురు సరఫరాలో కీలక పాత్ర పోషించే ఈ జలసంధిలో అంతరాయాలు కొనసాగితే సరఫరా వ్యవస్థపై మరింత ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు కొనసాగుతున్నప్పటికీ, మధ్యప్రాచ్య ప్రాంతంలోని భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు ఇంకా పూర్తిగా తగ్గలేదు. ముఖ్యంగా లెబనాన్ పరిస్థితులు శాంతి ప్రయత్నాలపై ప్రభావం చూపే అవకాశముందని మార్కెట్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాగా, గత వారం అంతర్జాతీయ చమురు ధరలు 8 శాతానికి పైగా క్షీణించాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కువైట్, ఇరాక్ దేశాలు చమురు సరఫరా పెంచుతామని ప్రకటించడం ధరల తగ్గుదలకు దోహదపడింది. అయినప్పటికీ, హార్మూజ్ జలసంధికి సంబంధించిన పరిణామాలతో మార్కెట్ అప్రమత్తంగా ఉంది.

## రాష్ట్రంలో భారీ వర్షం..

ఉత్తరప్రదేశ్ నుంచి రాయలసీమ మీదుగా గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు విస్తరించిన ద్రోణి ప్రభావంతో ఈ వానలు పడే అవకాశం ఉందని పేర్కొంది. అయితే వానలు లేని చోట ఎండల తీవ్రత సైతం అధికంగా ఉండనున్నట్లు పేర్కొంది.



# సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలి

## కలెక్టర్ డీకే బాలాజీ




ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, శిక్షణలో ఉన్న కలెక్టర్ అగర్వాల్, ఇంచార్జి డిఆర్ఓ పోతురాజు, అవనిగడ్డ డి.ఎస్.పి అభిషేక్ లతో కలిసి తొలుత ఉద్యోగుల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం మీకోసం... ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ఉద్యోగులు, ప్రజల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి వారి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించి సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు.ఈ సందర్భంగా మొత్తం 6 ఉద్యోగుల అర్జీలు, 147 ప్రజల అర్జీలు జిల్లా యంత్రాంగం స్వీకరించింది. అందులో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి:మచిలీపట్నం నగరం చిలకలపూడికి చెందిన తోట శ్యామలాదేవి తాను నివసిస్తున్న 7 వ డివిజన్ పుల్ల వారి వీధి నందు సుమారు 8 అడుగులలో ప్రభుత్వ రహదారి, మురుగు కాలువ,విద్యుత్ స్తంభాలు ఉన్నాయన్నారు. వాహనాల రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉందని, మున్సిపాలిటీ రికార్డుల ప్రకారం ప్రజలందరికీ వీలుగా రహదారి సుమారు 20 అడుగులకు పెంచి సమస్య పరిష్కరించాలని కోరుతూ అర్జీ అందజేశారు. గుడివాడ మండలం వలివర్తిపాడు గ్రామ కాపురస్తులు నత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో 1400 మంది ఎస్సీ కుటుంబాలు



ఉన్నాయని, ఒక్క మురికి కాలువ కూడా సరిగా లేదని, మురికి కాలువల్లో పూడికలు తీయించి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీ అందజేశారుజిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం చైర్మన్ సైకం భాస్కరరావు మాట్లాడుతూ దోమల నివారణకు ఆమోదం పొందని చాలా విషతుల్యమైన రసాయన పదార్థాలతో తయారైన వివిధ రకాల ఊది బత్తీలు మార్కెట్లో లభిస్తున్నాయని వాటి పొగ వలన ఆస్తమా వంటి ఊపిరితిత్తులు వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులకు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఫిర్యాదు చేస్తూ వాటి తయారీదారులు, వ్యాపారస్తులు పైన తీవ్రమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేస్తూ అర్జీ అందజేశారు.మచిలీపట్నం మండలం రుద్రవరం గ్రామం నివాసి గుంజ ముత్తమ్మ తనకు మూత్ర పిండాల వ్యాధి వలన నాలుగు నెలల నుండి మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ చేస్తున్నారని, పింఛను కొరకు దరఖాస్తు చేశామని, ఇల్లు గడుపుటకు చాలా కష్టంగా ఉందని తెలియజేస్తూ పింఛను మంజూరు చేయాలని కోరుతూ అర్జీ అందజేశారుబహుజన సమాజ్ పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు గుంటూరు నాగేశ్వరరావు, జిల్లా ఇన్చార్జిలు ఎస్ బాలాజీ, బోసు బాబులు అర్జీ అందజేస్తూ డీఎస్సీ 2025 మెరిట్ జాబితాను క్యాటగిరి వారిగా కట్ ఆఫ్ మార్కులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. ఉయ్యూరు మండలం గండిగుంట గ్రామపంచాయతీలో 2011 సంవత్సరంలో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అదనపు ఎస్పీ స్వయంగా విచారణ జరిపి పంచాయతీలో 17 అనధికార లేఔట్ల యజమానులు 10 శాతం కామన్ సైట్ గండిగుంట గ్రామపంచాయతీకి యువనందున మూడు కోట్ల 18 లక్షల 95600 రూపాయలను అనధికార లేఔట్ల యాజమానులు చెల్లించాలని 2011లో ఉత్తరుడు జారీ చేస్తూ ఆ మొత్తం వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి అప్పటి జిల్లా పంచాయతీ అధికారి వీరభద్రయ్యకు ఆదేశించినప్పటికీ ఇప్పటివరకు వసూలు చేసినందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ ఆర్టిఐ ఆక్టివిటీ సామాజిక కార్యకర్త జంపన శ్రీనివాస్ గౌడ్ మరికొంతమంది ఫిర్యాదు అర్జీ అందజేశారు

యువత మత్తు నుండి బయటపడాలి... కలెక్టర్సమాజము దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమైనదని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నషాముక్త భారత అభియాన్ లో భాగస్వాములు కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాతో పాటు రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చడానికి అందరం కలిసికట్టుగా దృఢ సంకల్పంతో కృషి చేయాల్సి ఉంద న్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అందరిచేత ప్రతిజ్ఞ చేయించి గోడపత్రాన్ని విడుదల చేశారు.

### అమృత కృష్ణ గాజు సీసా నీటిని కొనుగోలు చేయాలి

స్వచ్ఛ ఆంధ్రతో పాటు కాలుష్య నియంత్రణ లో భాగంగా కలెక్టరేట్లో అమృత కృష్ణా పేరుతో గాజు సీసాల మంచినీటి సరఫరా కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. చాలామంది కలెక్టరేట్లోని జిల్లా అధికారులు వారికి కావలసిన మంచినీటిని ఆ కేంద్రం నుండి ఇంకా కొనుగోలు చేయడం లేదని తన దృష్టికి వచ్చిందన్నారు. ఒక పేద మహిళ పమిడిముక్కల నుండి జిల్లా కేంద్రమైన మచిలీపట్నం కలెక్టరేట్లో పీఎం ఈజిపి పథకం కింద బ్యాంకు రుణం తీసుకొని ఆ యూనిట్ను ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఒక్కరూ గాజు సీసా మంచి నీటిని కొనుగోలు చేసి ఆ మహిళను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

### ఆత్మహత్య పరిష్కారం కాదు

జీవితం ఎంతో అమూల్యమైనదని, ఆశయంతో ముందుకు సాగాలని, ఒంటరిగా ఎవరూ లేరని మీతో మేము ఉన్నామని, ఆత్మహత్య పరిష్కారం కాదని తెలియజేస్తూ మహిళా శిశు సంక్షేమ శాఖ రూపొందించిన గోడ పత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. సహాయం కోసం 14416 నిరంతరం పనిచేసే ఉచిత సేవకు ఫోన్ చేయాలన్నారు.

### ప్రభుత్వ సేవలపై ప్రజా సానుకూల దృక్పథం

వివిధ ప్రభుత్వ శాఖలు అందిస్తున్న సేవలపై ప్రజలు సానుకూల దృక్పథంతో ఉండేలా సేవలం దించే ప్రభుత్వ అధికారులందరూ పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. పనితీరు సరిగా లేని అధికారులను వచ్చే వారం నుండి జిల్లా కేంద్రానికి పిలిపించాలన్నారు. డి ఆర్ డి ఎ పి.డి. హరిహరనాథ్ డిపిఓ ధనలక్ష్మి, ఐసిడిఎస్ పిడి ఎం ఎన్ రాణి, జిల్లా వ్యవసాయ అధికారి జ్యోతి మణి, ఆర్డబ్ల్యూఎస్. ఎస్. ఈ. సోమశేఖర్, డి.ఎస్.ఓ మోహన్ బాబు, పౌరసరఫరాల సంస్థ డిఎం శివరాం ప్రసాద్, జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధిపతి వెంకటరావు, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కృష్ణాజిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సుధీర్ గురిజాల



**ఫ్యాకల్టీ శివాజీ ఆధ్వర్యంలో నూతన అసోసియేషన్ ఏర్పాటు**
**మచిలీపట్నం 'సుధా స్టూడియో' అధినేత సుధీర్‌కు బాధ్యతలు**
**హర్షం వ్యక్తం చేసిన తోటి ఫోటోగ్రాఫర్లు**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన 'ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్' కృష్ణాజిల్లా నూతన అధ్య క్షుడిగా మచిలీపట్నం సుధా స్టూడియో అధినేత సుధీర్ గురిజాల ఏకగ్రీ వంగా ఎంపికయ్యారు. ఫోటో ఫ్యాకల్టీ శివాజీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమం కోసం ఈ నూతన అసోసియేషన్‌ను నెలకొల్పడం జరిగింది. ఇందులో భాగంగా కృష్ణాజిల్లాలోని ఫోటో, వీడి యో గ్రాఫర్ల పూర్తి మద్దతుతో సుధీర్ గురిజాలను జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేస్తూ నిర్ణయం తీసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షుడికి తోటి ఫోటోగ్రాఫర్లు, అసోసియేషన్ సభ్యులు ఘనంగా అభినందనలు తెలియజేశారు. కృష్ణాజిల్లా ఫోటోగ్రాఫర్ల అభివృద్ధికి కృషి చేస్తా: సుధీర్ గురిజాలతనపై నమ్మకంతో కృష్ణాజిల్లా అధ్యక్షుడిగా నియమించిన అసోసియేషన్ ముఖ్య నాయకులు శివాజీ గారికి, అలాగే తనకు పూర్తి మద్దతు ప్రకటించిన తోటి ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్స్ అందరికీ సుధీర్ గురిజాల హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలోని ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి, వారి వృత్తిపరమైన అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# పిల్లారిశెట్టిపాలెంలో మైత్రి మెగా రక్తదాన శిబిరం.. యువత నుంచి విశేష స్పందన

**కదలివచ్చిన గ్రామీణ యువత.. 35 మందికి పైగా స్వచ్ఛంద రక్తదానం**
**రక్తదానం - ప్రాణదానం: మచిలీపట్నం GGH బ్లడ్ బ్యాంక్ ఇన్‌ఛార్జ్**




**డా.మధు భావన**
**ఫౌండేషన్ సేవలు అభినందనీయం డా. జయశ్రీ**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
స్థానిక పిల్లారిశెట్టిపాలెం గ్రామంలో మచిలీపట్నం 'మైత్రి ఫౌండేషన్' ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి సర్వత్రా విశేష స్పందన లభించింది. గ్రామానికి చెందిన కాసాని సాయి గణేష్ నేతృత్వంలో దాదాపు 35 మందికి పైగా యువకులు, గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు.మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు కేసాని వేణు కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ శిబిరాన్ని, మచిలీపట్నం సర్వజన ఆసుపత్రి (GGH) బ్లడ్ బ్యాంక్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ మధు భావన మరియు డా. జయశ్రీ జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కత్తిరించి అధికారికంగా ప్రారంభించారు.ఒక యూనిట్ రక్తం.. ముగ్గురు నలుగురికి పునర్జన్మ రక్తదానం అనేది మరొకరికి పునర్జన్మను ఇచ్చే అత్యున్నతమైన దానం.

ముఖ్యంగా తలసీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే చిన్న పిల్లలకు రక్తం ఒక సంజీవని లాంటిది. మనం ఇచ్చే ఒక యూనిట్ రక్తాన్ని వేరు చేసి, ముగ్గురు నుండి నలుగురు రోగుల ప్రాణాలను కాపాడవచ్చు. ప్రతి ఆరోగ్యవంతమైన యువకుడు ఏడాదికి కనీసం మూడు సార్లు రక్తదానం చేయడాన్ని ఒక బాధ్యతగా అలవర్చుకోవాలి డా.మధు భావన, GGH బ్లడ్ బ్యాంక్ ఇన్‌ఛార్జ్ మైత్రి ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకం.

ఈ సందర్భంగా డా. జయశ్రీ మాట్లాడుతూ, మచిలీపట్నం మరియు దాని పరిసర ప్రాంతాలలో మైత్రి ఫౌండేషన్ నిరం తరం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో ఒక మంచి మార్పుకు శ్రీకారం చుట్టిందని కొనియాడారు. నేడు గ్రామీణ ప్రాంత యువతను చైతన్యపరిచి, ఇంత పెద్ద ఎత్తున రక్తదా న శిబిరం ఏర్పాటు చేయడం వారి సేవా నిరతికి నిదర్శనమని, యువత అంతా ఈ స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు.రక్తదాతలకు కృతజ్ఞతలుశిబిరాన్ని విజయవంతం చేసిన రక్తదాతలకు, సహకరించిన వైద్య బృందానికి మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు కేసాని వేణు కుమార్ గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాసాని విష్ణు రావు, మైత్రి ఫౌండేషన్ ఉపాధ్యక్షులు రిలాక్స్ ప్రసాద్, కార్యదర్శి దైవపు రాధాకృష్ణ, బ్లడ్ కమిటీ చైర్మన్ రమాదేవి, మరియు ఫౌండేషన్ సభ్యులు అనిల్, రామకృష్ణ మాస్టారు, మాణిక్యాలరావు, సుధీంద్ర కుమార్, లక్ష్మణరావు, శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొని శిబిరాన్ని విజయవంతంగా పర్యవేక్షించారు.




# పల్స్ పోలియో .. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి -కలెక్టర్ బాలాజీ

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
కృష్ణా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ అధ్యక్షతన పల్స్ పోలియో కార్యక్రమంపై జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నవీన్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. పి. యుగంధర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.కె. ప్రేమ్ చంద్ మరియు వివిధ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 0 నుండి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందించేలా పకడ్బందీ ప్రణాళికతో పనిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలియో రహిత సమాజం సాధించడంలో పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత కీలకమని తెలిపారు. జిల్లాలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, పోలియో బూత్‌ల ఏర్పాటు, వ్యాక్సిన్ నిల్వ మరియు రవాణా, మైక్రో ప్లానింగ్, ఇంటింటి సర్వేలు, వలస కుటుంబాల గుర్తింపు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి అధిక ప్రమాద ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా.పి. యుగంధర్ మాట్లాడుతూ, పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది మరియు ఇతర ఆరోగ్య సిబ్బందితో సమన్వయంగా విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి 0 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారికి పోలియో చుక్కలు అందేలా మైక్రో ప్లానింగ్ రూపొం దించి, బూత్‌ల ఏర్పాటు, వ్యాక్సిన్ సరఫరా, కోల్డ్ చైన్ నిర్వహణ, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. వలస కుటుంబాలు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి అధిక ప్రమాద ప్రాంతాల్లో ప్రత్యేక బృందాల ద్వారా పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమం అనంతరం మిగిలిపోయిన పిల్లలను గుర్తించి ఇంటింటి సందర్శనల ద్వారా వారికి కూడా పోలియో చుక్కలు అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ఆరోగ్య శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కె. ప్రేమ్ చంద్ మాట్లాడుతూ, పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనే సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, వ్యాక్సిన్ కోల్డ్ చైన్ నిర్వహణ, బూత్ వారీగా లక్ష్యాల నిర్ధారణ మరియు కార్యక్రమం అనంతరం మిగిలిన పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయడానికి ప్రత్యేక బృందాలు పనిచేస్తాయని వివరించారు.ఈ కార్యక్రమ విజయవంతానికి విద్యాశాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, మున్సిపల్ శాఖ, రవాణా శాఖ, సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (IMA)తో పాటు అన్ని అనుబంధ శాఖలు సంపూర్ణ సహకారం అందించాలని సమావేశంలో నిర్ణయించారు.జిల్లాలోని ప్రతి తల్లిదండ్రులు తమ 5 సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ప్రజల విశ్వాసమే పనితీరుకు ప్రమాణం..

**- అర్జీపై స్పందన వేగంగా.. పరిష్కారం సంతృప్తికరంగా ఉండాలి**
**- పీజీఆర్ఎస్‌ను పరిశీలించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్**
**- ప్రజా స్నేహ పూర్వకంగా కార్యక్రమం**



**నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన సీఎస్**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ప్రజల విశ్వాసమే అధికారుల పనితీరుకు అసలైన ప్రమాణమని.. ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం, పారదర్శకత, జవాబుదారీతనం.. అన్నింటికీ కంటే ముఖ్యంగా నాణ్యత, సంతృప్తికర పరి ష్కారం ముఖ్యమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జి.సాయిప్రసాద్ అన్నారు. సోమ వారం జిల్లా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరుగుతున్న ప్రజా స్నేహ పూర్వక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని సీఎస్ సాయిప్రసాద్.. సీసీఎల్ఏ జి.జయలక్ష్మితో కలిసి సందర్శించారు. కొంత సమయంపాటు ప్రజల అర్జీల ను పరిశీలించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై లిఖిత పూర్వకంగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ప్రజల నుంచి రెవెన్యూ సేవలతో పాటు వివిధ అంశాలకు సంబంధించి స్వీకరిస్తున్న వినతులు, వాటి ఆన్‌లైన్ నమోదు విధానం, సంబంధిత శాఖలకు పంపిణీ, పరిష్కార చర్యలు, అధికారుల మధ్య సమన్వయం, పర్యవేక్షణ తదితర అంశాలను సీఎస్ పరిశీలించారు. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై నమ్మకం మరింత పెరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమ నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ ప్రక్రియ, వాటి నమోదు తీరుతెన్నులు, పరిష్కారానికి అనుసరిస్తున్న విధానం తదితరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు మరింత చేరువయ్యేలా స్నేహపూర్వక వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వివరించగా సీఎస్ సాయిప్రసాద్ అభినందించారు. మొత్తం 177 అర్జీలు: జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం 177 అర్జీలు వచ్చా యి. రెవెన్యూ 51, పోలీస్ 33, ఎంఏయూడీ 28, పంచాయతీరాజ్ 22, ఏపీఎస్ డబ్ల్యూఆర్ఐఎస్ 6, డిఆర్డిఏ 4, విద్య 4, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 4, ఏపీసిపిడిసిఎల్ 3, గనులు 3, ఏపీఎస్ఆర్టీసీ 2, వైద్య 2 అర్జీలు వచ్చాయి. వ్యవసాయం, బ్యాంకింగ్ సేవలు తదితర విభాగాల నుంచి ఒక్కో అర్జీ వచ్చాయి. వీటిని క్షుణ్ణంగా పరిశీలించి గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా రెడ్‌క్రాస్ సేవలు

**- దాతలతో కలిసి పీ4 కింద తోపుడు బండ్ల పంపిణీ**
**- లబ్ధిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
పేదల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా రెడ్‌క్రాస్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని.. ఇలాంటి మంచి కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్న ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ.. దాతలతో కలిసి సమ కూర్చిన 20 తోపుడుబండ్లను సోమవారం కలెక్ట రేట్ ఆవరణలో కలెక్టర్ లక్ష్మీశ లబ్ధిదా రులకు అందజేశారు. డా. మాధవ్, డా. అపర్ణ, డా. సృజనల కుటుంబం పది బండ్లను సమకూ ర్చగా జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ డా. జి.సమరం మరో పది బండ్లను సమకూర్చారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పేదలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వ ర్యంలో పీ–4 కార్యక్రమం కింద తోపుడు బండ్లను సమకూ ర్చడం ఆనందంగా ఉందని.. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభు త్వం ధ్యేయమని.. ఈ బృహత్తర కార్యక్ర మంలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావడం అభినందనీయమని పేర్కొన్నారు. స్వయం ఉపాధి అనేది పేద కుటుం బాలకు ఆర్థిక భరోసాను అందిస్తుందని పేర్కొ న్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవా కార్యక్రమాల ద్వారా అవసరమైన వారికి నిరంత రం అండగా నిలుస్తోందని కలెక్టర్ ప్రశం సించారు. పీ–4 కార్యక్రమం ద్వారా అందించిన తోపుడు బండ్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాల ఆర్థికాభివృద్ధికి కృషి చేయా లని సూచించారు. స్వయం ఉపాధి ద్వారా ఆత్మ విశ్వాసం పెంపొందించుకుని సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించుకోవాలని ఆయన ఆకాంక్షించారు.




ఇలాంటి కార్య క్రమాలు నిరుపేద కుటుంబాలకు కొత్త ఆశలు, అవకాశాలు కల్పిస్తాయని పేర్కొ న్నారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ వైస్ ఛైర్మ న్ డా. వెలగా జోషి, సెక్రటరీ ఇ.చిట్టిబాబు, సభ్యులు బలరాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి **4**

మంగళవారం 23, జూన్ 2026


## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజా భూమి ప్రతినిధి-తడికలపూడి



తడికలపూడి గ్రామంలోని కేఆర్ఆర్ బ్రైట్‌మైండ్స్ పాఠశాలలో శంకర కంటి ఆసుపత్రి, పెదకాకాని (గుంటూరు) వారి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో అన్ని వయస్సుల వారికి కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్యుల పరిశీలన అనంతరం సుమారు 40 మందికి కంటి శస్త్రచికిత్స అవసరమని గుర్తించారు. వీరిని శంకర కంటి ఆసుపత్రి ప్రత్యేక వాహనంలో ఉచితంగా ఆసుపత్రికి తరలించి, అవసరమైన శస్త్రచికిత్సలు నిర్వహించనున్నారు. శస్త్రచికిత్స అనంతరం మందులు, కళ్లజోడులు కూడా ఉచితంగా అందజేయడంతో పాటు తిరిగి వారి స్వగ్రామాలకు చేర్చనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా కంటి చూపు మందగించిన సుమారు 35 మందికి తక్కువ ధరకు కళ్లజోడులు అందజేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను ఉచితంగా అందుబాటులోకి తీసుకురావడంలో ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను తరచూ నిర్వహిస్తామని కేఆర్ఆర్ విద్యాసంస్థల ప్రతినిధి కొర్రపాటి రామారావు తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ అనూష, డాక్టర్ సృష్టి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో కేఆర్ఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు కొర్రపాటి రామారావు, చైర్మన్ డాక్టర్ కొర్రపాటి సుధాకర్ రావు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.ఎన్. మూర్తి, అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.



## పేద బ్రాహ్మణుడికి ఆర్థిక సహాయం

ప్రజా భూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పట్టణానికి చెందిన పేద బ్రాహ్మణుడు నిమ్మగడ్డ ప్రసాద్ కుమారుని చర్మవ్యాధి వైద్య చికిత్సల కోసం స్థానిక శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దాతలు నుంచి సేకరించిన రూ. 30000 సహాయం అందించారు. ఈ నగదు మొత్తాన్ని సంఘ అధ్యక్షుడు రేపాక ప్రవీణ్ భాను, ప్రధాన కార్యదర్శి సనిశెట్టి లీలా భవన్ నారాయణ, కోశాధికారి బలభద్ర బాలారెడ్డియ్య, కార్యవర్గ సభ్యులు పాల్గొని అందజేశారు. ఈ సందర్భంగా నిమ్మగడ్డ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## పరమేశ్వరునికి విశేష పూజలు

ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



పరాభవ నామ సంవత్సరం ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, నిజ జ్యేష్ఠ మాసం శుక్లపక్ష అష్టమి తిథి సందర్భంగా సోమవారం శోభనాచల గట్టుపై వెలసిన బ్రహ్మసూత్ర సహిత శ్రీ దుర్గా పార్వ తీ సమేత మల్లికార్జున స్వామివారికి, అలాగే బస్టాండ్ సమీపంలోని శ్రీ గంగా అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామివారి సన్నిధిలో మహాన్యాస పూర్వక ఏకవారాభిషేకం నిర్వహించారు. పంచా మృతాలు, ఫలరసామృతాలతో అభిషేకాలు, స్నపన, అలంకరణ, సహస్రనామార్చన తదితర విశేష పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాస మూర్తి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఈ విషయాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి సి. హెచ్. సాయి తెలిపారు.

### బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో
## జనసేన పార్టీలో చేరిన సీపీఎం నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జీలుగుమిల్లి గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ నాయకులు రూపా సత్యనారాయణ మరియు శేఖముడి సాయిలు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, గతంలో జనసేన పార్టీలో చురుకుగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేసిన ఈ ఇద్దరు నాయకులు కొన్ని అనివార్య కారణాల వల్ల సీపీఎంలో చేరారని, తిరిగి జనసేన పార్టీలో చేరడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. వారి రాకతో జీలుగుమిల్లి ప్రాంతంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ సిద్ధాంతాలు, జనసేన అధ్యక్షులు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంపై విశ్వాసంతో తిరిగి జనసేనలో చేరినట్లు నాయకులు తెలిపారు. పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కుంజా రమేష్, బండారు అనిల్, కర్రి మహేష్, కొట్టే శాంతి కుమార్, మందపాటి సూర్యచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కాపు నేతల సమావేశాలు రాజకీయ స్వార్థం కోసమే

-అప్పలనాయుడు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

కాకినాడ జిల్లా రామచంద్రపురంలో వైసీపీ కాపు నేతలు నిర్వహిస్తున్న సమావేశాలు ఆత్మీయ సమావేశాలు కావని, రాజకీయ భవిష్యత్తుపై ఆందోళనతో నిర్వహిస్తున్న సమావేశాలని ఆర్టీసీ జోన్-2 చైర్మన్, ఏలూరు జనసేన ఇన్‌చార్జి రెడ్డి అప్పలనాయుడు విమర్శించారు. సోమవారం ఏలూరులో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కాపు సామాజిక వర్గానికి జరిగిన అన్యాయాలపై మౌనం వహించిన నేతలు ఇప్పుడు కాపు సమాజం పేరుతో రాజకీయాలు చేయడం సరికాదన్నారు. పవన్ కళ్యాణ్‌ను కుల రాజకీయాలతో ముడిపెట్టే ప్రయత్నాలను వైసీపీ నేతలు మానుకోవాలని సూచించిన ఆయన, కాపు సామాజిక వర్గం కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలిచిందన్నారు. కాపు కార్పొరేషన్, విదేశీ విద్య పథకాలు, కళ్యాణ మండపాల నిర్మాణం వంటి అంశాల్లో వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిందని ఆరోపించారు. విజయవాడకు చెందిన గాదె సాయికృష్ణ ఘటనపై ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని, బాధ్యులపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమేనని స్పష్టం చేశారు. కుల రాజకీయాలతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు ఫలించవని, వైసీపీ నేతలు కాపు సమాజానికి క్షమాపణ చెప్పాలని అప్పలనాయుడు డిమాండ్ చేశారు.

## వెటర్నరీ వైద్యుల నిరసన... ఖాళీ పోస్టుల భర్తీకి డిమాండ్





ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

పశువైద్య సేవలను బలోపేతం చేయాలని, ఖాళీగా ఉన్న వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ (వీఎఎస్) పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ జిల్లా వెటర్నరీ వైద్యులు సోమవారం ఏలూరులోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద శాంతియుత నిరసన చేపట్టారు. పశువైద్య సేవలు అత్యవసర సేవల పరిధిలోకి వస్తాయని, వైద్యుల కొరత కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు సకాలంలో చికిత్స అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెటర్నరీ క్లినికల్ సర్వీసులను ఆధునీకరించడంతో పాటు పశుసంపద శాఖకు తగిన నిధులు, సిబ్బందిని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయడం ద్వారా రైతులు, పశుపోషకులకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు వెటర్నరీ వైద్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డా. శివరామకృష్ణ, డా. అజయ్, డా. చిరంజీవి, డా. సుకేష్, డా. మాధవి లత, డా. ప్రణీత పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

-ఏఐఎస్ఎఫ్ డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల విడుదల కోసం నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయ కులు డి. శివకుమార్, సిద్దు మాట్లాడుతూ రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఫీజు బకాయిల కారణంగా సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేసి, కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గోపి, తరుణ్, అశోక్, ప్రశాంత్, ఆదిత్య పాల్గొన్నారు.

## రూపా సత్యనారాయణ, శేఖముడి సాయిలకు సిపిఎం పార్టీకి సంబంధం లేదు

- జనసేన పార్టీ అంతర్గత విభేదాలను సిపిఎం పార్టీ కమ్యూనిస్ట్ ఉద్యమంపై తప్పుడు ప్రచారంను తీవ్రంగా ఖండిస్తున్నాం..
- సీపీఎం పార్టీ జీలుగుమిల్లి మండల కమిటీ

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జీలుగుమిల్లి గ్రామానికి చెందిన రూపా సత్యనారాయణ,శేఖముడి సాయి లకు సిపిఎం పార్టీకి సంబంధం లేదని సీపీఎం పార్టీ జీలుగుమిల్లి మండల కమిటీ ప్రకటించింది. జనసేన పార్టీ అంతర్గత విభేదాలను సిపిఎం పార్టీ, కమ్యూనిస్ట్ ఉద్యమాలను దెబ్బదీసేలా తప్పుడు ప్రచారంను తీవ్రంగా ఖండిస్తున్నామని సోమవారం సిపిఎం పార్టీ మండల కమిటీ పేర్కొన్నారు. ఈ మేరకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం భాస్కర్,నాయకులు సిరిబత్తుల సీతారామయ్య,తెల్లం సంకురుడు,సి హెచ్ కొండలరావు,కారం దుర్గ, గుండి గంగరాజు, తొడం గంగులు,సోయం కన్నమ్మ, కారం బోడమ్మ కమిటీ సభ్యులు పేరుతో పత్రికా ప్రకటన విడుదల చేశారు. జీలుగుమిల్లి గ్రామానికి చెందిన రూపా సత్యనారాయణ, శేఖముడి సాయిలు గతంలో జనసేన పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలు, అసంతృప్తి, వ్యక్తిగత కారణాలతో జనసేన నుంచి బయటకు వచ్చారని గుర్తు చేశారు. ఈరోజు ఇప్పుడు తిరిగి జనసేన పార్టీలో చేరడం వారి వ్యక్తిగత రాజకీయ నిర్ణయంగా మాత్రమే సీపీఎం జీలుగుమిల్లి మండల కమిటీ భావిస్తోందని పేర్కొన్నారు. జనసేనలోకి తిరిగి వెళ్లిన వారు సీపీఎం పార్టీ సిద్ధాంతాలను పూర్తిగా అర్థం చేసుకుని,ప్రజా ఉద్యమాల్లో పనిచేసిన నాయకులు కాదని స్పష్టం చేశారు. వారి వ్యక్తిగత నిర్ణయాన్ని సీపీఎంతో ముడిపెట్టి ప్రచారం చేయడం, సీపీఎంపై తప్పుడు అభిప్రాయాలు కలిగించే విధంగా వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని హెచ్చరించారు .జనసేనలో చేరిన వారి కార్యకలాపాలకు సిపిఎం పార్టీ కి ఎటువంటి సంబంధం లేదని ప్రకటించారు. సీపీఎం పార్టీ అనేది వ్యక్తుల రాకపోకలతో బలహీనపడే పార్టీ కాదని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిద్ధాంతబద్ధమైన రాజకీయ పార్టీఅని గుర్తు చేశారు. మండలంలో సిపిఎం పార్టీ నిరంతరం కార్మికులు, రైతులు, గిరిజనులు, పేద ప్రజల హక్కుల కోసం సీపీఎం పార్టీ తన పోరాటాలను మరింత ఉధృతంగా కొనసాగిస్తుందని గుర్తు చేశారు. అందువల్ల జనసేన నాయకులు వాస్తవాలను వక్రీకరిస్తూ రాజకీయ ప్రచారం చేయడం మానుకోవాలని సూచించారు. సీపీఎం పార్టీ పేరును అనవసరంగా తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించవద్దని సీపీఎం జీలుగుమిల్లి మండల కమిటీ హెచ్చరిస్తోందన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం అర్జీలను త్వరితగతిన పరిష్కారం

### మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజభూమి ప్రతినిధి-కామవరపుకోట



రాష్ట్ర ప్రభూత్వం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి ఈరోజు పోలవరం నియోజకవర్గం లో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును సమీక్షించుటకు కోట రామచంద్రపురం వెళుతూ మార్గమధ్యంలో కామవరపుకోట కొత్తూరు లోని రహదారి బంగ్లా వద్ద కాసేపు ఆగారు. అక్కడికి వచ్చిన ఫిర్యాదుదారులు ఇచ్చిన సమస్యలను అర్జీల రూపంలో తీసుకుని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్జీలలో కామవరపుకోట గ్రామపంచాయతీలో దశాబ్దాలుగా గుర్రాల చెరువును రజకులకు కేటాయించి రుసుము కట్టించుకుంటున్నారని 2019 సం. వరకు మూడు సంవత్సరాలకు మూడున్నర లక్షలు పంచాయతీకి చెల్లించామని తిరిగి అదే అమౌంట్ కు చెరువును రజకులకు కేటాయించాలని మంత్రిని కోరారు. కామవరపుకోట సరిహద్దున వున్న అల్లంచర్ల రాజుపాలెం గ్రామ రెవెన్యూ కి చెందిన ఆర్ఎస్ నెంబర్ 233 లో గతంలో ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందని ఆ పట్టాలలో అటవీ శాఖ అధికారులు ఇటీవల ప్రవేశించి తాము వేసి పెంచుకున్న జీడి మొక్కలను ధ్వంసం చేశారని మంత్రికి వివరించారు. ఎంతోకాలంగా కామవరపుకోటలోనాయకులు కులకులస్థులకు ఎస్టీ సర్టిఫికెట్ల కోసం పోరాడుతున్న నాయకకులస్తులు తమ అర్జీని మంత్రికి ఇచ్చి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని సమస్యలను సానుకూలంగా విన్న మంత్రి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ, మండల టిడిపి అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ, పసుమర్తి పార్థసారధి బాబు, గోరింక దాసు, కరిపోతు అనూష భాగ్యరాజ్, కరిపోతు కృష్ణ, కంటమనేని అంజమ్మూర్తి, తూతా బాలాజీ కుమార్, వేముల హనుమంతు, బేతిన వెంకట్రావు, వజీర్ ఖాన్, పాకలపాటి రవి, బొల్లుబోయిన కళ్యాణం, పొన్నుబోయిన సురేష్, కారే సాల్మన్ రాజు, గోధుమ రాదా కృష్ణ, బి సత్యనారాయణ, యన్ సతయ్యనారాయణ, రాంబాబు, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పాఠశాలకు గాలి పంకాలు బహుకరణ



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ఆంధ్ర ప్రదేశ్ యాదవ సంఘం మరియు ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జి వి ఎస్ వి ఆర్ ఎం మున్సిపల్ మోడల్ ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని పిల్లలకు చదువు కొనేందుకు వీలుగా ఉన్న చోటా సీలింగ్ ఫ్యాన్లు అవసరము అని స్కూల్ హెడ్ మాస్టర్. భవాని ప్రసాద్ రాష్ట్ర అధ్యక్షులు ముద్దాడ గణేష్ భవాని యాదవ్ కి తెలియపరచగా . వెంటనే స్పందించి ఆంధ్ర ప్రదేశ్ యాదవ సంఘం పాలకొల్లు అధ్యక్షులు మడగల అప్పారావు యాదవ్. సబ్బు అంజలి యాదవ్ మరియు ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరుపున రెడ్డి శ్రీను. కిషోర్ .ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం. కార్మిక విభాగ రాష్ట్ర అధ్యక్షులు శిడగం రవి శేఖర్ అందరు కలసి స్కూల్ ప్రాంగణంలోకి కావలసిన సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు ఏ అవసరం వచ్చిన మాకు తెలియపరిస్తే వెంటనే స్కూల్ అవసరాల నిమిత్తం డొనేషన్ చేస్తామని ఈ సందర్భంగా చెప్పారు ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయుని జి నందిని. మమతా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు సత్కారం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఈదర జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ పాఠశాలలో 1980-81 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు బత్తుల సాంబరెడ్డి, దొండపాటి వలీషా, బిక్కం వెంకట నరసింహారావు తదితరులు గత విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో పాటు, ప్రథమ సంవత్సరంలో 470కు గాను 400కు పైగా మార్కులు, పదో తరగతిలో 600కు గాను 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను దుశ్శాలువలు కప్పి మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సందిపాము శారద విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో కృషి చేస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముందుకొచ్చి సత్కార కార్యక్రమాన్ని నిర్వహించిన పూర్వ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి, వారి సేవా భావాన్ని ప్రశంసించారు.

## మున్సిపల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

-ఎమ్మెల్యేకు వినతి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్, రెగ్యులర్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు సోమవారం ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటికి వినతిపత్రం అందజేశారు. కార్పొరేషన్‌లో ఖాళీగా ఉన్న ఫిట్టర్ పోస్టులను అర్హులైన ఐటీఐ ఫిట్టర్లతో భర్తీ చేయాలని, టాప్ ఇన్‌స్పెక్టర్ పోస్టులను కూడా అర్హులకు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినతిపత్రాన్ని కమిషనర్‌కు ఫార్వర్డ్ చేయగా, యూనియన్ నాయకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ. అప్పలరాజుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సీతారాంపురం పాఠశాల సమస్యల పరిష్కారానికి విద్యాశాఖ చర్యలు

### తల్లిదండ్రుల సంతృప్తి

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



సీతారాంపురం ఎంపీయూపీ పాఠశాలపై ఇటీవల వార్తాపత్రికల్లో వచ్చిన కథనాల నేపథ్యంలో జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ), ఉప జిల్లా విద్యాశాఖాధికారి (డీవైఈఓ) ఆదేశాల మేరకు మండల విద్యాశాఖాధికారులు శీలారపు హేబేలు (ఎంఈఓ-1), కొవ్వలి ఆనంద్ కుమార్ (ఎంఈఓ-2) సోమవారం పాఠశాలను సందర్శించి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. పాఠశాలలో మొత్తం 54 మంది విద్యార్థులకు గాను ప్రస్తుతం 50 మంది హాజరవుతున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గ్రామస్తులు గణిత ఉపాధ్యాయుడు లేకపోవడంతో విద్యార్థులు విద్యాపరంగా వెనుకబడుతున్నారని తెలియజేయగా, వెంటనే ఈదర క్లస్టర్ నుంచి ఒక గణిత ఉపాధ్యాయుడిని సీతారాంపురం పాఠశాలకు నియమించారు. అలాగే ప్రధానోపాధ్యాయురాలు సి. హెచ్. కృపావతి అనారోగ్య కారణాల వల్ల హెచ్‌ఎం బాధ్యతల నుంచి తప్పుకోగా, అదే పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయురాలు యు. హేమలతకు ప్రధానోపాధ్యాయ బాధ్యతలు అప్పగించారు. విద్యాశాఖ అధికారులు తీసుకున్న ఈ చర్యలపై తల్లిదండ్రులు, గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేస్తూ తమ పిల్లలను అదే పాఠశాలలో కొనసాగిస్తామని తెలిపారు.

## ఖరీఫ్ సీజన్ కు ఎరువులు, విత్తనాలు కొరత లేకుండా చూడండి

ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం



తెలుగుదేశం పార్టీ నాయకులు జడ్పిటిసి వాళ్ల రంగారెడ్డి ఆధ్వర్యంలో మండలం అగ్రికల్చర్ ఆఫీసర్ ని సోమవారం కలిసి రానున్న ఖరీఫ్ సీజన్ కి సంబంధించి రైతులకు అందవలసిన ఎరువులు, విత్తనాలు కొరత పై వివరాలు అడిగి తెలుసుకొని, ఎరువులు, విత్తనాలు కొరత లేకుండా చూడాలని కోరారు. ఈసందర్భంగా జడ్పిటీసీ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ క్రింద మొదటి విడత 54 లక్షల రూపాయలు మండల రైతులకు కేటాయించినందుకు రైతులు, మండల టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అన్నదాతలకు అండగా మన కూటమి ప్రభుత్వం ఉన్నదని రుజువు చేస్తూ వరి కొనుగోలు పై క్వింటాల్కు 400 రూపాయలు పెంచారని, ముమ్మాటికి మన కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, కార్యదర్శి పాయం రామారావు, ఐటీడీపీ ఆకోజు భాగ్యలక్ష్మి, నరసింహారావు, సవలం రాజేంద్రప్రసాద్, ముత్యాల చంద్రశేఖర్, భాను, రేవు సింహాచలం, కారం జయరాజు, అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర కాల నరేంద్రమోడీ పాలన నిబద్దత, నిస్వార్థం అభివృద్ధి

**ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం**

మండల ప్రధానకేంద్రం నందు బిజెపి మండల పదాధికారుల సమావేశం అధ్యక్షులు, కరక పవన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నకు, బిజెపి రాష్ట్ర నాయకులు, నోముల రామారావు, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యకులు, పాయం వెంకయ్య, పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశం, 12ఏళ్ల నరేంద్ర మోదీ పాలన, మౌలిక రంగాలు, రక్షణ, వ్యవసాయం, పారిశ్రామిక, విద్యా, పేదల సంక్షేమం, అన్ని వర్గాలకుచేసిన అభివృద్ధి, పత్రికారంగం సోషల్ మీడియా ప్రతి గ్రామాలలో కరపత్రం పోస్టల్ రూపంలో విస్తృత ప్రచారం చేపట్టాలని బిజెపి మండల శాఖ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి రాష్ట్ర నాయకులు నోముల రామారావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ 12 ఏళ్ల పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి



బయటపడటం సామాన్యునికి ఉచిత జందన్ బ్యాంక్ ఖాతాలు 58.15 కోట్ల మందికి ఇవ్వడం 44 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ కార్డులు ఇవ్వడం 15.7 కోట్ల మందికి నీటి కులాయి కలెక్షన్లు 12 కోట్ల గృహ మరుగుదొడ్లు 12.46 కోట్ల మందికి ఉచిత ఉజ్వల ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు 4 కోట్ల మందికి శాశ్వత ఇల్లు 2.9 కోట్ల మందికి సౌభాగ్య యోజన విద్యుత్ కరణ 9 కోట్ల మందికి అటల్ పెన్షన్ యోజన పిఎం స్వ ని ది 61 లక్షల మహిళలకు వీధి దుకాణ రుణాలు కరోణ సమయం నుంచి 2027 వరకు 80 కోట్ల మందికి గరీబ్ కళ్యాణ్ ఉచితరేషన్ ఇవ్వడం మహిళలకు 33% రిజర్వేషన్ తలాక్ చట్టం రద్దు రామాలయం నిర్మాణం 370 ఆర్టికల్ రద్దు ప్రతి మారుమూల ప్రాంతాలకు రహదారులు అనుసంధానం రక్షణ రంగంలో 62% ఎగుమతులు స్వదేశీ పరిజ్ఞానంతో రక్షణ రంగా ఎగుమతులు రికార్డ్ స్థాయిలో 2.38424 కోట్లకు చేరడం 2014లో భారత్ తలసరి ఆదాయం 740920 నుంచి 2026 కు 2.05 32 కోట్లకు పెంచడం ప్రతి గ్రామానికి ఎలక్ట్రిసిటీ పునరుద్ధరణ ప్రతి ఇంటికి సోలార్ ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు ఉచిత సోలార్ కనెక్షన్లు స్వదేశీ పరిజ్ఞానంతో చంద్రయాన్ 3 కోవిడ్ వ్యాక్సిన్ తయారీ ఇలా అన్ని రంగాలలో ప్రపంచ దేశాల పోటీని తట్టుకొని భారత్ ఐదవ స్థానంలో ఎదగడం ఇస్రో లాంటి సంస్థలు ప్రపంచంలోనే మొదటి స్థానానికి రావడం 12 ఏళ్ల పాలనలో అవినీతి లేని నిస్వార్థ పాలనందిస్తూ రానున్న కాలంలో భారత్ ను ప్రపంచ విశ్వ గురువుగా తీసుకువెళ్లడంలో నరేంద్ర మోడీ పాలన నిబద్ధతకు తాత్కాణం అని పత్రిక ముఖంగా తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమమునకు వి ఆర్. పురం మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు ఓబిసి జిల్లా కార్యదర్శి రవి బి విఎస్ నారాయణ గేద శ్రీను నోముల సత్యనారాయణ కారం ధారయ ఎడ్ల వెంకన్న తుర్లపాటి కృష్ణార్జునరావ్ మండల పదాధికారులు హాజరయ్యారు

## నాగేంద్రపురం గ్రామంలోని
# త్రాగునీటి ఎద్దడినీ పరిష్కరిస్తాం : బీజేపీ



**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం**

మండలంలోని నాగేంద్ర పురం గ్రామంలో గిరిజనులు ఎదుర్కొంటున్న త్రాగునీటి ఎద్దడి గురించి తెలుసుకునేందుకు నాగేంద్రపురం గ్రామానికి బిజెపి నాయకులు పాయం వెంకయ్య, మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి రత్తయ్య, గిరిజన నాయకులు సొంది నాగేశ్వరావు పర్యటించి ఆ గ్రామస్తులకు భరోసా కల్పిస్తూ త్రాగునీటి ఏద్దడినీ పరిష్కరిస్తామని నాయకులుహామీ ఇచ్చారు. ఆదివారం బిజెపి ప్రతినిధులు నాగేంద్రపురం గ్రామంలో పర్యటించి పెద్దమటపల్లి పంచాయతీ వి ఆర్ పురం ఎంపీపీ కార్యాలయంలో అవినీతి కార్యకలాపాలకు కేంద్ర బిందువులుగా మారాయని గతంలో పంచాయతీ నిధులు దుర్వినియోగం, జల్ జీవన్ స్కీం నిధులు దుర్వినియోగం, పశువుల షెడ్లు నిర్మాణ అవకతవకలు జరుగుతున్నాయని, నాగేంద్ర పురం గ్రామానికి వచ్చిన నిధుల్ని పక్కదారి పట్టించారని నాయకులు ఆరోపించారు. గతంలో పంచాయతీ కార్యాలయం నిర్మాణ పనులు జరగకుండా అడ్డుకున్నారని అట్టి నిధులను వేరే చోటకి మళ్లించాలని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు కేంద్రం నుంచి వస్తున్న నిధులను సక్రమంగా ఖర్చు చేయకుండా ప్రజల్ని మోసం చేస్తున్నారని, ఇకనైనా అటువంటి ప్రయత్నాలు మానుకోవాలని కోరారు. సంబంధిత పనులు పెండింగ్ పై జిల్లా కలెక్టర్కు, ఐటీడీఏ పీవో లకు తెలియజేసే వెంటనే గ్రామస్తులకు మంచినీటి సమస్యను కల్పించేందుకు కృషి చేస్తామని, ఆ గ్రామానికి గతంలో బూరుగు వాడకు రోడ్ల కోసం, తాగునీటి పైపుల కోసం వచ్చే నిధులు ఏమయ్యాయో విచారణ జరిపిస్తామని బిజెపి నాయకులు తెలిపారు.

# సత్తుపల్లి-కొవ్వూరు రైల్వే లైన్‌తో జీలుగుమిల్లికి మహర్దశ

- ఏజెన్సీ అభివృద్ధికి కొత్త ఊపు
- జనసేన అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్

**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

సత్తుపల్లి-కొవ్వూరు రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఏజెన్సీ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం సాకారమయ్యే దిశగా కీలక ముందడుగని జనసేన జిల్లా అధికార ప్రతినిధి,ద్వారక తిరుమల చిన్న వెంకన్న దేవస్థానం ధర్మకర్త మండలి స్పెషల్ ఇన్వైటి, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ అన్నారు. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే రాష్ట్ర సరిహద్దు మండలమైన జీలుగుమిల్లికి ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు అభివృద్ధికి కొత్త మార్గాలు తెరుచుకుంటాయని పేర్కొన్నారు.జీలుగుమిల్లిలో సోమవారం ఆయన మాట్లాడుతూ, సత్తుపల్లి-కొవ్వూరు మధ్య సుమారు 119 కిలోమీటర్ల రైల్వే మార్గం నిర్మాణం పూర్తయితే హైదరాబాద్, విశాఖపట్నం వంటి ప్రధాన నగరాలకు ప్రయాణం మరింత సులభతరం అవుతుందని తెలిపారు. అశ్వరావుపేట, జీలుగుమిల్లి తదితర పరిసర ప్రాంతాలు రవాణా, వాణిజ్య రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించి పట్టణీకరణ దిశగా అడుగులు వేస్తాయని అన్నారు.రైల్వే లైన్ అందుబాటులోకి రావడం వల్ల రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను తక్కువ ఖర్చుతో వేగంగా మార్కెట్లకు తరలించే అవకాశం లభిస్తుందని చెప్పారు. అలాగే విద్యార్థులు,



ఉద్యోగులు, వ్యాపారవేత్తలు సమీప పట్టణాలు, నగరాలకు సులభంగా చేరుకునే సౌకర్యం కలుగుతుందని వివరించారు.ఏజెన్సీ ప్రాంత ఆర్థికాభివృద్ధికి ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుందని, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని రవికుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక రైల్వే మార్గం త్వరితగతిన పూర్తయి ప్రజలకు అందుబాటులోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. దశాబ్దాలుగా ఏజెన్సీ వాసులు ఎదురు చూస్తున్న ఆంధ్రా, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలకు మణిహారం, ఆంధ్రాకు ముఖద్వారం అయిన జీలుగుమిల్లికి రైల్వే స్టేషన్ రావడం, రైల్వే లైనుకు ఆమోదం తెలిపిన ఎన్డీఏ ప్రభుత్వానికి, కృతజ్ఞతలు తెలిపారు.

## కూనవరం-రుద్రమకోట మార్గంలో తిరిగి ప్రారంభమైన రాకపోకలు

**ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం**



స్థానిక మండల కేంద్రం నుండి రుద్రమకోట పడవ రేవు వద్ద గత కొన్ని రోజులుగా అధికారుల ఆంక్షల కారణంగా నిలిచిపోయిన పడవ రాకపోకలు మళ్లీ ప్రారంభమయ్యాయి. దీంతో ఈ మార్గంపై ఆధారపడిన ప్రయాణికులకు పెద్ద ఊరట లభించింది. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని అవసరమైన అనుమతులు, లైసెన్సులు కలిగిన పడవను అందు బాటులోకి తీసుకువచ్చినట్లు ఫెర్రీ నిర్వాహకులు తెలిపారు. దీంతో రెండు ప్రాంతాల మధ్య రాకపోకలు సజావుగా సాగుతున్నాయని పేర్కొన్నారు.ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్య త ఇస్తున్నామని, ప్రతి ఒక్కరికీ లైఫ్ జాకెట్లు అందజేస్తున్నామని నిర్వాహకులు వెల్లడించారు. అలాగే సురక్షిత ప్రయాణం కోసం అవసరమైన అన్ని భద్రతా ప్రమాణాలను పాటిస్తూ పడవ సేవలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పడవలో ప్రయాణించే సమయంలో భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు ప్రయాణికులకు సూచించారు. రాకపోకలు పునఃప్రారం భం కావడంతో కూనవరం-రుద్రమకోట ప్రాంత ప్రజలు, ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## సామాజిక కార్యకర్తకు గౌరవ డాక్టరేట్




**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం కొత్త ఈదర గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గోపెరాజ కోటేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయబడింది. ఇండియన్ యాక్ట్స్ అవేర్‌నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ (ఐఏవిఓ) అనుబంధంగా సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ చేసిన సేవలను గుర్తించి యునైటెడ్ నేషనల్ ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ, సంస్కృత ప్రాచీన యోగ విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఈ గౌరవాన్ని అందించాయి. ఈ సందర్భంగా కొత్త ఈదరలో ఏర్పాటు చేసిన అభినందన సభలో వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు వైస్ చైర్మన్ బొడ్డు పుల్లయ్య దొండపాటి కోటేశ్వరరావు ఉదయలక్ష్మి ఎర్ర నరసింహారావు అత్తి సతీష్ బాబు మరియు గ్రామ పెద్దలు, సామాజిక కార్యకర్తలు ఆయనను ఘనంగా సత్కరించి అభినందించారు. సమాజ హితం కోసం నిరంతరం కృషి చేసే వారికి ఇలాంటి గుర్తింపులు మరింత ప్రేరణనిస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన వ్యక్తి గౌరవ డాక్టరేట్ అందుకోవడం గర్వకారణమని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## గొల్లపల్లి సూర్యారావుకు శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజు పరామర్శ

గొల్లపల్లి ప్రసాద్ మృతికి పలువురి నివాళి.



**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**

పుత్ర వియోగంతో బాధపడుతున్న మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావును, ఆయన కుటుంబ సభ్యులను సోమవారం శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు పరామర్శించారు. రావులపాలెంలోని గొల్లపల్లి నివాసానికి వెళ్లి సూర్యారావు చిన్న కుమారుడు గొల్లపల్లి ప్రసాద్ ఆకస్మిక మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ప్రసాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే గొల్లపల్లిని పరామర్శించిన వారిలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాస్, టీడీపీ నాయకులు ఆకుల రామకృష్ణ, బండారు సంజీవ్, బండారు సందీప్, రామచంద్రాపురం జిల్లా కోర్టు పి.పి కప్పల సునీల్, జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు పినిపే శ్రీకాంత్, సాకా ప్రసన్న కుమార్, కర్రి నాగిరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సూధా గణపతి, రవణం వేణు గోపాల్, కర్రి రాఘవ, కాపు సంఘం అధ్యక్షుడు నందం వీర వెంకట సత్యనారాయణ, మైగాపుల గురవయ్య, రాజోలు నియోజకవర్గ నాయకులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# ఆలమూరులో తారు ప్లాంట్ ఏర్పాటును అడ్డుకోవాలి

## కాలుష్యం, ప్రమాదాలపై రైతుల ఆందోళన

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.**

ఆలమూరు గ్రామ సమీపంలో ప్రతిపాదిత తారు మిక్సర్ ప్లాంట్ ఏర్పాటును వెంటనే నిలిపివేయాలని గ్రామ రైతులు, స్థానికులు సోమవారం డిమాండ్ చేశారు. ఈ మేరకు కొత్తపేట ఆర్డీవో జి.వి.వి. సత్యనారాయణ, ఆలమూరు తహసీల్దార్ కుశరాజు, ఎంపీడీవో రాజులకు, వినతిపత్రాలు అందజేశారు. మసీదు రోడ్డుకు ఆనుకుని, గ్రామానికి అత్యంత సమీపంలో ఉన్న వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి తారు మిక్సర్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలిసిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామానికి అతి దగ్గరలో ఇటువంటి పరిశ్రమ ఏర్పాటు చేయడం వల్ల వాయు కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ప్లాంట్ నుంచి వెలువడే పొగ, ధూళి, రసాయన పదార్థాల కారణంగా ఆస్తమా, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు పెరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అలాగే భారీ వాహనాల రాకపోకలు పెరగడం వల్ల గ్రామ పరిధిలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన ఆలమూరులో ఇటువంటి పరిశ్రమ ఏర్పాటు చేయడం వల్ల పంటలపై, భూసారంపై కూడా ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల చొప్పెల్ల గ్రామంలో కూడా తారు మిక్సర్ ప్లాంట్ ఏర్పాటుపై స్థానికులు అభ్యంతరాలు వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పచ్చని గ్రామాలు, నివాస ప్రాంతాలకు సమీపంగా కాలుష్యకారక పరిశ్రమలు ఏర్పాటు చేయడం



సమంజసం కాదన్నారు. ప్రజారోగ్యం, రైతుల ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రతిపాదిత తారు మిక్సర్ ప్లాంట్ ఏర్పాటును నిలిపివేయాలని వారు కోరారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మహిళలను సమానత్వంతో,
# గౌరవభావంతో చూడటం మన ఇంట్లో నుంచే మొదలుపెట్టాలి

**ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం**

మహిళలను సమానత్వంతో, గౌరవభావంతో చూడటం ఇంట్లో మన నుంచే మొదలుపెట్టాలనీ, మహిళలపై జరుగుతున్న హింస, వేధింపులు, లేదా వివక్షను చూసి చూడనట్లు వదిలేయకుండా వ్యతిరేకించాలనీ ఎస్ఐ సాదిక్ కోరారు. స్తానిక విఆర్ పురం గ్రామంలోనీ సంత పాకాల వద్ద సోమవారం సంత సందర్భంగా మహిళా చట్టాలు మరియు సైబర్



క్రైమ్ రోడ్ సేఫ్టీ మీద స్తానిక ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అంతేకాకుండా హెల్మెట్ వాడకం గురించి గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మీక్షేమం మాబాధ్యత అని అతి వేగంగా వాహనాలు నడపరాదని, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, మైనర్లకు వాహనాలను ఇచ్చి డ్రైవింగ్ చేయించవద్దని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని, హెల్మెట్ లేకుండా టు వీలర్ డ్రైవింగ్ చేయరాదని తదితర అంశాలపై స్తానిక ప్రజలకు అవగాహన కల్పించారు.


# కాపులపై దాడి చేస్తే సహించేది లేదు

- రాష్ట్రవ్యాప్తంగా మూడు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు.
- ఆర్థికంగా ఆదుకునేందుకు క్లౌడ్ ఫైండింగ్
- ఇదే తరహాలో తిరుపతి, విశాఖపట్నంలో సమావేశాలు
- సాయికృష్ణ మృతి కేసు సిబిఐకి అప్పగించాలని డిమాండ్.
- కాపు కార్పోరేషన్ నిధులు విడుదల చేయాలి.
- వైసీపీ రాష్ట్ర స్థాయి కాపు ఆత్మీయ సమావేశంలో పలు తీర్మానాలు.

**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.**

చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలో ఉన్నా కాపులను రౌడీలుగాను ,సంఘ విద్రోహ శక్తులు గాను చిత్రీకరించటం పరి పాటి అయిందని కాపులపై దాడులు చేస్తే సహించేదిలేదని వైసిపి రీజనల్ కోఆర్డినేటర్, శాసన మండల ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు.ఈమేరకు రామచంద్రపురం మండలం వెంకటాయపాలెంలో అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ నందు కాపు సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర స్థాయి నియోజకవర్గ ఇన్చార్జీలు, ఎమ్మెల్సీలు, రీజినల్ కో-ఆర్డినేటర్లుతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ తోట త్రీమూర్తులు ఆధ్వర్యంలో సుమారు 37 మంది కాపు ముఖ్య నేతలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ వచ్చిన రెండేళ్ల కాలంలోకాపులపై జరిగిన దాడులపై చర్చించడమే కాకుండా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను సైతం ఎండగడుతూ పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా బొత్సా సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.గత రెండు సంవత్సరాలుగా కాపు కార్పొరేషన్‌కు నిధులు విడుదల చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. తక్షణమే చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు బాకీలతో సహా నిధులు విడుదల చేయాలి డిమాండ్ చేశారు. ఈఏడాదితో కలిపి కాపు కార్పొరేషన్‌కు మొత్తం 9,000 కోట్ల రూపాయలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత వైఎస్ఆర్ ప్రభుత్వం కాపు





మహిళలకు కాపు నేస్తం కింద సుమారు 2,000 కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం అందించిందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో మహిళలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు.కాపులపై దాడులు జరిగినా, అన్యాయం జరిగినా స్పందించడానికి మూడు ప్రాంతాల్లో ముఖ్య నాయకులతో మూడు టాస్క్ ఫోర్స్‌లు ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. రైతులు, ఆక్వా రైతులపై ప్రభుత్వం తీవ్ర ఒత్తిడి చేస్తోందని, నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపణ చేస్తూ కార్పొరేట్లు, వ్యాపారులకు కొమ్ముకాసే వైఖరిని మార్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కాపులపై ఎక్కడ ఏ అగాయిత్యం జరిగినా అప్పటికప్పుడు క్లౌడ్ ఫండింగ్ ద్వారా బాధితులను ఆదుకోవాలని నిర్ణయించారు రానున్న రోజుల్లో వెంకటాయపాలెంలో జరిగినట్లుగా రాష్ట్రస్థాయి కాపు సమ్మేళన కార్యక్రమాలు తిరుపతి, విశాఖపట్నం ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.ఇటీవల లాకప్ డెత్, ఆత్మహత్యలను సాధారణ సంఘటనలుగా చూడడం లేదని రెడ్బుక్ పేరిట చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న అరాచకాన్ని తీవ్రంగా ఖండించారు.గాదే సాయి కృష్ణ ఘటనపై సిబిఐకి అప్పగించి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాపులను సంఘ విద్రోహ శక్తులు, రౌడీలుగా చిత్రీకరిస్తున్న ప్రభుత్వ ధోరణిని సమావేశంలో తీవ్రంగా ఖండించారు.కాపులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కాపు, తెలగ, బలిజ, ఒంటరి, మున్నూరు కాపు తో పాటు ఇతర సామాజిక వర్గాల్లో బాధితులకు కూడా స్పందించాలని నిర్ణయించారు. ఈ సమ్మేళనంలో కాపు నాయకులు స్పష్టమైన డిమాండ్లు , భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయాలుపై తీర్మానం ద్వారా ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ సమావేశంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు , కురసాల కన్నబాబు, పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్సీ విక్రాంత్,జక్కంపూడి విజయలక్ష్మి,కొట్టు సత్యనారాయణ, వంగా గీత,తోట నరసింహం,దాడిశెట్టి రాజా,జక్కంపూడి రాజా,ఆకుల వీర్రాజు,రౌతు సూర్య ప్రకాష్,జ్యోతుల చంటిబాబు,దావులూరి దొరబాబు,కదిరి బాబూరావు , చలమాలశెట్టి సునీల్, రాష్ట్రస్థాయిలో పలువురు కాపు నేతలు, భారీగా తరలివచ్చి సమావేశంలో పాల్గొన్నారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
మంగళవారం 23 జూన్ 2026

# ఈనెల 28వ తేదీన "పల్స్ పోలియో" కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**- : జాతీయ ఇమ్యూనిజేషన్ పల్స్ పోలియో బూత్ యాక్టివిటీ వాక్సినేషన్ కార్యక్రమం అధికారులు సమన్వయంతో విజయవంతం చేయండి - : 0 -5 ఏళ్ల వయసు ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి..**

**- : జిల్లాలో 2,83,430 మంది చిన్నారులు.. 82 యూనిట్లు.. 1,623 పోలింగ్ బూత్ లలో పల్స్ పోలియో కార్యక్రమం..**

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ఈనెల 28వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. ఈనెల 28వ తేదీన నిర్వహించే జాతీయ ఇమ్యూనిజేషన్ కార్యక్రమంలో భాగంగా పల్స్ పోలియో వాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు పల్స్ పోలియో-2026పై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని అసిస్టెంట్ కలెక్టర్ సుయాస్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా ఈబి దేవితో కలిసి నిర్వహించి జిల్లా కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటెన్సిఫైడ్ పల్స్ పోలియో ఇమ్యూనిజేషన్ కార్యక్రమాన్ని ఈనెల జూన్ 28వ తేదీన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో 2,83,430 మంది చిన్నారులు (0-5 సంవత్సరాల మధ్య) ఉన్నారని, జిల్లాలోని 31 మండలాల పరిధిలో 51 పిహెచ్సిలు, 25 యూపీహెచ్సీలు, 6 పిపియూనిట్లు కలుపుకుని మొత్తం 82 యూనిట్లలో పల్స్ పోలియో కార్యక్రమం





నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 1,289, అర్బన్ ప్రాంతాల్లో 334 కలుపుకొని మొత్తం 1,623 పోలింగ్ బూత్ లలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం 5,247 మంది సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 4,25,136, పట్టణ ప్రాంతాల్లో 2,17,04 గృహాలు కవర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బూత్ యాక్టివిటీని ఈ నెల 28వ తేదీన నిర్వహించడం జరుగుతుందని, ఆరోజు మిగిలి పోయిన వారికి ఇంటింటి గృహ సందర్శన యాక్టివిటీని 29వ తేదీ, 30వ తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు. ట్రాన్సిట్ ప్రాంతాలు, బస్ స్టేషన్ల, రైల్వే స్టేషన్ల నందు 58 బృందాలు, మొబైల్ టీంలు 68 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలలోనూ ఐఇసి కార్యక్రమాలను నిర్వహించాలని, చిన్నారులు ఎవరు కూడా మిగిలిపోకుండా, అందరికీ పోలియో చుక్కలు వేయించేందుకు తల్లులకు, స్థానిక కుటుంబాలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అలాగే జిల్లా విద్యా శాఖ అధికారి అన్ని పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించాలని, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టల్ నందు అవగాహన కల్పించాలని సూచించారు. మెప్మా, డిఆర్డిఎ పథక సంచాలకులు వారి పరిధిలోని మహిళా సంఘాల సభ్యులకు మండల, గ్రామ, జిల్లా సమాఖ్య సమావేశాలలో పూర్తి స్థాయి అవగాహన కల్పించి ప్రతి ఒక్క 0-5 సం.ల పిల్లలు అందరూ పోలియో చుక్కలు వేసుకునేలా చూడాలని ఆదేశించారు. ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు సమన్వయం మరియు పర్యవేక్షణ చేయాలని సూచించారు. మున్సిపల్, సీఈఓ జిల్లా పరిషత్ వారి పరిధిలోని పాఠశాలలోని టార్గెట్ గ్రూప్ పిల్లలను అందరిని కవర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ఫిలాంత్రపిస్ట్ లను కమ్యూనిటీ భాగస్వామ్యం చేసి ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని, ర్యాలీ వంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఏపీఎస్పీడీసిఎల్ వారు వ్యాక్సిన్ కోల్డ్ చైన్ స్టోరేజ్ నకు శుక్రవారం నుండి ఆదివారం వరకు నిరంతరాయ పవర్ సప్లై ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వచ్ఛంద సంస్థలు రోటరీ క్లబ్ తదితర సంస్థలు పల్స్ పోలియోపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని కోరారు. ఆశా కార్యకర్తలు, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, వ్యాక్సిన్ సమగ్రంగా వారి పరిధిలోని పోలింగ్ బూత్ ల మ్యాపింగ్ ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.ప్రసన్న భారతి, జిల్లా పరిషత్ సీఈఓ జయలక్ష్మి, ఆర్ఎంఓ హేమలత, మున్సిపల్ కమిషనర్ జశ్వంత్ రావు, డిటిసి వీర్రాజు, డీపీఓ నాగరాజు నాయుడు, పిడి మెప్మా విశ్వజ్యోతి, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.పి.ఆర్.లో సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని ఎన్.ఎస్.పి. ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు కంప్యూటర్ బేసిక్స్, స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత సర్టిఫికెట్ కోర్సును సోమవారం ప్రారంభించారు. కళాశాల కంప్యూటర్స్ విభాగం, ఆంగ్ల విభాగం, ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణా తరగతుల




ప్రారంభంలో కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ వెంకటేశులు మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఉమ్మడి జిల్లాలోని విద్యార్థినులకు 45 రోజులపాటు కంప్యూటర్ బేసిక్స్, స్పోకెన్ ఇంగ్లీష్ తో పాటు వ్యక్తిత్వ వికాసం, పోటీ పరీక్షల కోసం అనుభవజ్ఞులైన అధ్యాపకులు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. గత సంవత్సరం కూడా ఇదే విధంగా సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభించి విజయవంతంగా ముగించామన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్స్ ని ప్రదానం చేస్తామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యుఏసి కోఆర్డినేటర్ డా. శ్రీలక్ష్మి, జెకెసి కోఆర్డినేటర్ డా.రవి నాయక్, అధ్యాపకులు పార్వతి, రంగనాయకులు, నసీమా బాను, నందిని, అమరేష్, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో అవినీతి

**-ఎన్డీఏ పాలనలో అభివృద్ధే లక్ష్యం**

**-గుడ్డంపల్లి వేణురెడ్డి ఆరోపణలను తీవ్రంగా ఖండించిన టీడీపీ నాయకులు**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో హిందూపురం నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలు రాజ్యమేలాయని, ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణతో పాటు ఆయన పీఏలపై వైసీపీ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, రాజకీయ దురుద్దేశంతో చేసినవేనని మండిపడ్డారు. సోమవారం హిందూపురంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హిందూపురం మాజీ మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, పట్టణ టీడీపీ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, లేపాక్షి టీడీపీ అధ్యక్షులు అభిలాష్, టీడీపీ మైనార్టీ నాయకులు ఆర్ఎంఎస్ షఫీవుల్లా, మాజీ కౌన్సిలర్ సతీష్ కుమార్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఎక్కడ ఉన్నప్పటికీ హిందూపురం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజల సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ప్రభుత్వ పరంగా నియమితులైన పీఏలు, వ్యక్తిగత కార్యదర్శులు నియోజకవర్గ అభివృద్ధి కోసం సమన్వయంతో పనిచేస్తున్నారని, వారిపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదని విమర్శించారు. గత వైసీపీ పాలనలో అక్రమ ఇసుక దందా, పేకాట వంటి అనేక అక్రమాలకు ప్రోత్సాహం లభించిందని ఆరోపించిన ఆయన, అలాంటి పరిస్థితులను మరిచి ఇప్పుడు అభివృద్ధి కార్యక్రమాలను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. హిందూపురంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. మున్సిపాలిటీకి గతంలో భారీ నిధులు తీసుకొచ్చామని వైసీపీ నాయకులు చెబుతున్నారని, అందుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు (జీవోలు) లేదా నిధుల మంజూరు పత్రాలు ఉంటే ప్రజల ముందు ఉంచాలని సవాల్ విసిరారు. గత టీడీపీ ప్రభుత్వంలో రూ.66 కోట్ల నిధులు మంజూరయ్యాయని, అనంతరం వాటి అమలుకు ఆటంకాలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక చొరవతో అదనంగా మరో రూ.36 కోట్ల నిధులు మంజూరు చేయించడంతో మొత్తం రూ.92 కోట్ల వ్యయంతో హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు తదితర మౌలిక సదుపాయాల పనులు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందని, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలను కూడా ప్రజల ముందుకు తీసుకువస్తామని టీడీపీ నాయకులు హెచ్చరించారు.

# సిమెంట్ రోడ్డు పరిశీలన -పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపూర్ రూరల్ మండలం మలుగూరు గ్రామపంచాయతీ పరిధిలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్డును హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసరావు, బాలాజీ సోమవారం పరిశీలించారు. రహదారి నాణ్యత, ప్రజలకు అందుతున్న సౌకర్యాలపై స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యాసంస్థ అభివృద్ధికి సంబంధించిన అవసరాలను పరిశీలించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.16.75 లక్షల నిధులతో పనులు చేపట్టేలా కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ రాము, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.



# ఏఎంసీల్లో డిజిటల్ ట్రాన్స్‌పోర్ట్ పర్మిట్‌కు గ్రీన్ సిగ్నల్

**-జులై 1 నుంచి ఈ-పర్మిట్ అమలు -అక్రమాలకు చెక్ పడుతుందా...**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

వ్యవసాయ ఉత్పత్తుల రవాణాలో పారదర్శకత పెంచడంతో పాటు సెస్ ఎగవేత, నకిలీ పర్మిట్లు, మాన్యువల్ విధానంలో చోటుచేసుకునే అక్రమాలకు అడ్డుకట్ట వేసే లక్ష్యంతో రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డిజిటల్ ట్రాన్స్‌పోర్ట్ పర్మిట్ విధానాన్ని అమల్లోకి తీసుకురానుంది. జులై 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ-పర్మిట్ వ్యవస్థ అమలులోకి రానుండగా, వ్యవసాయ మార్కెట్ కమిటీల (ఏఎంసీలు) పరిధిలో సరుకు రవాణా పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోకి మారనుంది. ఇప్పటి వరకు మాన్యువల్ పర్మిట్ల ద్వారా పాత తేదీలతో అనుమతులు జారీ చేయడం, చెక్‌పోస్టుల వద్ద అక్రమాలకు అవకాశం కలగడం, సెస్ వసూళ్లలో పారదర్శకత లేకపోవడం వంటి విమర్శలు వినిపించాయి. కొన్ని చోట్ల రాజకీయ పలుకుబడి, పర్యవేక్షణ లోపాలతో బకాయిలు పేరుకుపోయినా వసూళ్లపై ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోలేదనే అభిప్రాయాలు ఉన్నాయి. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ డిజిటల్ విధానానికి శ్రీకారం చుట్టింది.

**ఉమ్మడి జిల్లాలో భారీ వ్యాపారం**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 16 వ్యవసాయ మార్కెట్ కమిటీలు, 18 చెక్‌పోస్టులు పనిచేస్తున్నాయి. పత్తి,



వేరుశనగ, ఆముదం, వాము, మిర్చి, కందులు, సెనగలు, కుసుమ, పెసలు, మినుములు తదితర పంటల కొనుగోలు, విక్రయాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం గత ఏడాది సుమారు రూ.5 వేల కోట్లకు పైగా వ్యవసాయ వ్యాపారం జరగగా, సెస్ రూపంలో రూ.50 కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. కొనుగోలు చేసిన వ్యవసాయ ఉత్పత్తులను తరలించే సమయంలో సరుకు విలువపై నిర్ణీత సెస్ చెల్లించి ట్రాన్స్‌పోర్ట్ పర్మిట్ పొందాల్సి ఉంటుంది. అయితే చెక్‌పోస్టుల వద్ద సమర్థవంతమైన నిఘా లేకపోవడంతో కొన్ని సందర్భాల్లో సెస్ ఎగవేతకు అవకాశం కలిగిందనే ఆరోపణలు ఉన్నాయి.

**ఇక అంతా ఆన్‌లైన్‌లోనే**

కొత్త విధానం ప్రకారం ప్రతి వ్యాపారి ప్రత్యేక లాగిన్, పాస్‌వర్డ్‌తో ట్రాన్స్‌పోర్ట్ పర్మిట్ పోర్టల్‌లో నమోదు చేసుకుని ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలి. కొనుగోలు చేసిన పంట వివరాలు నమోదు చేసి ఈ-పర్మిట్ పొందే అవకాశం ఉంటుంది. ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా సెస్ చెల్లింపులకు 15 రోజుల గడువు కల్పించనున్నారు. చెక్‌పోస్టుల తనిఖీల్లో ట్రేడ్ లైసెన్స్ లేకుండా సరుకు తరలిస్తే ప్రత్యేక విధానంలో సెస్ వసూలు చేయనున్నారు. ఒక వ్యాపారికి పరిమిత సంఖ్యలో అవకాశాలు ఇచ్చి, అనంతరం కూడా నిబంధనలు ఉల్లంఘిస్తే సరుకు విలువపై భారీ జరిమానాలు విధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**టీడీపీ హయాంలో ప్రతిపాదన.. ఇప్పుడు అమలు**

2014--19 మధ్య టీడీపీ ప్రభుత్వ కాలంలోనే డిజిటల్ ట్రాన్స్‌పోర్ట్ పర్మిట్ విధానాన్ని అమలు చేయాలనే ప్రయత్నాలు జరిగినప్పటికీ, ఆ తర్వాత అది ముందుకు సాగలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఈ విధానాన్ని మళ్లీ తెరపైకి తీసుకువచ్చి జులై 1 నుంచి అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ-ట్రాన్స్‌పోర్ట్ విధానంపై సందేహాలు ఈ-పర్మిట్ విధానం ద్వారా సెస్ వసూళ్లు పెరిగి ప్రభుత్వ ఖజానాకు అధిక ఆదాయం సమకూరుతుందని అధికారులు భావిస్తున్నారు. అయితే వ్యవస్థ అమలులో సమర్థవంతమైన పర్యవేక్షణ లేకపోతే కొత్త రూపంలో అక్రమాలకు అవకాశం ఉండొచ్చనే అభిప్రాయాలను కొందరు విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇప్పటికే ఈ-నామ్ తదితర వ్యవస్థల అమలుపై విమర్శలు ఉన్న నేపథ్యంలో డిజిటల్ విధానం ఎంత మేర ఫలితాన్నిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

**నిఘా ఉంటేనే ఫలితం**

నిపుణుల అభిప్రాయం ప్రకారం ఈ-పర్మిట్ విధానం విజయవంతం కావాలంటే ప్రతి జిల్లాలో ప్రత్యేక నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలి. చెక్‌పోస్టుల వద్ద నిరంతర పర్యవేక్షణ, సెస్ ఎగవేతపై కఠిన చర్యలు, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు సమర్థంగా అమలు చేస్తే ప్రభుత్వ ఆదాయం పెరగడంతో పాటు వ్యవసాయ మార్కెట్ వ్యవస్థలో పారదర్శకత కూడా మెరుగుపడే అవకాశం ఉంది.

# జిల్లా పోలీస్ పి జి ఆర్ ఎస్ కు126 పిటిషన్లు... చట్ట పరిధిలో పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశాలు

**అనంతపురం పోలీస్ పి జి ఆర్ ఎస్ లో విరివిగా సాంకేతికత వినియోగం... ప్రజావాణి' ద్వారా 10 అర్జీల తయారీ**

**-అర్జీదారులకు ఇస్కాన్ సహకారంతో ఉచిత భోజన సదుపాయం**

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ శాఖ సాంకేతికతను విరివిగా వినియోగిస్తోంది. ప్రజా సమస్యల పరిష్కార వేదికైన 'పోలీస్ లో బాధితులకు మరింత సులభంగా, పారదర్శకంగా సేవలు అందించేందుకు వీలుగా సరికొత్త 'ప్రజా వాణి' విధానాన్ని అమలు పరిచారు. ఈక్రమంలో స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఇవాళ జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి మొత్తం 126 పిటిషన్లను ఎస్పీ స్వీకరించి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు తక్షణ పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి' ద్వారా 10 పిటిషన్లు సిద్ధం కార్యక్రమ ప్రత్యేకత ఏంటంటే తమ సమస్యలను





లిఖితపూర్వకంగా రాయలేని అర్జీదారుల కోసం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన 'ప్రజావాణి' అద్భుతమైన ఫలితాలను ఇచ్చింది. ఈ సరికొత్త వ్యవస్థ ద్వారా కేవలం మాటల రూపంలో సేకరించిన వివరాలతో 10 పిటిషన్లను చట్టబద్ధమైన ఫార్మాట్‌లో సిద్ధం చేశారు. ఇలా డిజిటల్‌గా త్వరితగతిన తయారైన 10 అర్జీలను బాధితులు నేరుగా ఎస్పీకి సమర్పించగా, ఆయన వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించి తక్షణ పరిష్కారానికి మార్గం సుగమం చేశారు. ?సులభంగా అర్జీల కు వచ్చిన బాధితులు చదువుకోని వారైనా లేదా తమ సమస్యను లిఖితపూర్వకంగా రాయలేకపోయినా.. ' ప్రజావాణి' వ్యవస్థ వారి మాటలను స్వీకరించి, అత్యంత ఖచ్చితమైన చట్టపరమైన అర్జీగా రూపొందించింది. జిల్లా ఎస్పీ సందేశం ప్రజలకు పోలీస్ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా చేరువ చేయడమే మా లక్ష్యం. 126 పిటిషన్లను స్వీకరించి బాధితులతో నేరుగా మాట్లాడటం జరిగింది. ముఖ్యంగా మనం ప్రవేశపెట్టిన ప్రజా వాణి' ద్వారా పిటీషన్స్ రైటర్ల ప్రమేయం లేకుండా 10 పిటిషన్లు అత్యంత సులభంగా తయారై మా వద్దకు రావడం సంతోషకరం. ఈ సాంకేతికత భవిష్యత్తులో బాధితులకు మరిన్ని వేగవంతమైన సేవలు అందించేందుకు ఎంతగానో దోహదపడుతుంది." పాల్గొన్న అధికారులు ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.నాగభూషణం (పరిపాలన), ఎస్. మహబూబ్ బాషా, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# హిందూపురంలో పీఏల పాలన -దోచుకోవడం... దాచుకోవడమే అజెండా

**-అభివృద్ధి ముసుగులో అవినీతి, కమిషన్ల రాజ్యం -విలేకరుల సమావేశంలో వైసీపీ నేత గుడ్డంపల్లి వేణురెడ్డి**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురంలో ప్రజల కోసం పాలన జరగడం లేదని, పీఏల కనుసన్నల్లో వ్యవస్థ నడుస్తోందని అభివృద్ధి పేరుతో కమిషన్లు, సెటిల్ మెంట్లు, అక్రమాలకు ప్రోత్సాహం లభిస్తోందని హిందూపురం నియోజకవర్గ వైసీపీ నేత గుడ్డంపల్లి వేణురెడ్డి ఆరోపించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యలు గాలికొదిలేసి ప్రచారానికే పెద్దపీట వేస్తున్నారు అంటూ ధ్వజమెత్తారు. ఎన్డీఏ కూటమి రెండేళ్ల పాలనలో హిందూపురానికి ఒరిగిందేమీ లేదని, అవినీతి ఆరోపణలు, నాణ్యతలేని అభివృద్ధి పనులు, కమిషన్ల రాజకీయాలే ఎక్కువగా కనిపిస్తున్నాయని ఆరోపించారు. రూ.92 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని, కమిషన్ల కోసం కాంట్రాక్టులు కట్టబెడుతున్నారని వేణురెడ్డి విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను పరిష్కరించకుండా విజయోత్సవాలు జరుపుకోవడం విడ్డూరమని, ఇవి ప్రజా సంక్షేమ విజయాలా..లేక అవినీతి విజయోత్సవాలా.." అని ప్రశ్నించారు. ఇటీవల అధికార పార్టీకి చెందిన కొందరు దొంగ నోట్ల వ్యవహారంలో పట్టుబడ్డారని, అయితే వారిని రక్షించేందుకు అసలు నోట్ల స్థానంలో చిన్నారులు ఆడుకునే టాయ్ నోట్లను చూపించి కేసును నీరు గార్చారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో బాలకృష్ణ పీఏలు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. చిలమత్తూరు మండలంలో వైఎస్సార్సీపీ నాయకులపై దాడులు జరిగిన సందర్భాల్లో దాడి



చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసు యంత్రాంగం, బాధితులపైనే కేసులు నమోదు చేసి వారిని భయభ్రాంతులకు గురిచేస్తోందని వేణురెడ్డి విమర్శించారు. పోలీసుల తీరుపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అమవుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న విజయోత్సవాలపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. ఇవి ప్రజా సంక్షేమ విజయోత్సవాలా.. లేక సెటిల్ మెంట్లు, దందాలు, అవినీతి విజయాల సంబరాలా.. అని నిలదీశారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కంటే రాజకీయ ప్రచారానికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు. ప్రతి విషయంలోనూ ఎమ్మెల్యే పిఏలు దోచుకోవడం దాచుకోవడమే అజెండాగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నందమూరి బాలకృష్ణ కళ్ళు తెరిచి ప్రజాపాలనపై దృష్టి సారించాలన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురం నియోజకవర్గం ప్రజలకు ఎంతో రుణపడి ఉన్నారని, అది తీర్చుకోలేనిదని వేణు రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన పట్ల ప్రజలందరూ విసిగి వేసారిగిపోయారని, వచ్చే ఎన్నికల్లో తప్పకుండా వైకాపాను ఆదరిస్తారని ఆయన పేర్కొన్నారు.

ప్రజాభూమి



# రాజంపేటలో కూటమి ప్రభుత్వ విజయోత్సవ సభ..

### -అభివృద్ధి, సంక్షేమ పథకాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం

### -వైసీపీ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టి ప్రజల్లోకి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను తీసుకెళ్లాలి: కూటమి నేతలు





ప్రజాభూమి, రాజంపేట: కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజంపేట పట్టణంలోని ఏబీ చంద్రారెడ్డి గార్డెన్స్‌లో సోమవారం "విజయోత్సవ సభ"ను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు, జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అతికారి క్రిష్ణ, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీశైలం ఆలయ చైర్మన్ నాగోతు రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, పాలనలో తీసుకొస్తున్న మార్పులను నాయకులు కార్యకర్తలకు వివరించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచిం చారు. సభలో పాల్గొన్న కూటమి నాయకులు మాట్లాడుతూ వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు, తప్పుడు ప్రచారాలను కార్యకర్తలు సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వైసీపీ చేస్తున్న రాజకీయ కుట్రలకు లోనుకాకుండా, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామస్థాయిలో బలంగా పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయడం కార్యకర్తల బాధ్యత అని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సమరానికి ఇప్పటి నుంచే సమాయత్తమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు కోరారు. ఈ సంద ర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్య మంత్రి నారా చం ద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని కొనియా డుతూ, రాష్ట్ర ప్రగతి కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు ప్రజల మద్దతు ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ విజయోత్సవ సభలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సభలో కూటమి ఐక్య త, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు దిశానిర్దేశం చేశారు.

# నాయన పల్లె, అకెంగుండ్ల రెవెన్యూ గ్రామాలలో భూకబ్జాదారుల వద్ద ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి - వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



ప్రజాభూమి పోరుమామిళ్ల : కాశినాయన మండల పరిధిలోని నాయన అక్కింగుండ్ల రెవెన్యూ గ్రామాలలో ప్రభుత్వ భూములు వందల ఎకరాలు భూకబ్జా దారులు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారు. ఆ భూములను వెంటనే ప్రభుత్వ రెవెన్యూ ఉన్నత అధికారులు వెంటనే స్వాధీనం చేసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి అన్వేష్ జిల్లా ఉపాధ్యక్షులు జి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వరికుంట్ల గ్రామం భూమిలేని నిరుపేదలు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యద ర్శి వి అన్వేష్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ కాశి నాయన మండలం, నాయన పల్లె రెవెన్యూ గ్రామం సర్వేనెంబర్ 217 230 231 232 233 లో దాదాపు 1000 ఎకరాలు ప్రభుత్వ భూమిని గత వైసిపి పార్టీ అధికారంలో ఉన్న ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి సమీప బంధువులు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారు. వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అకెంగుండ్ల రెవెన్యూ గ్రామంలో హైదరాబాద్ కు చెందిన శ్రీనివాసులరెడ్డి 200 ఎకరాలు ప్రభుత్వ భూమి తప్పుడు పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేసుకుని అనుభవిస్తున్నాడు. ఆ భూమిని సమగ్రమైన విచారణ జరిపించి భూమి స్వాధీనం చేసుకోవాలని కోరారు. గత పది సంవత్సరాల నుంచి కాశినాయన మండలం నాయన పల్లె అక్కింగుండ్ల సావిశెట్టి పల్లె రెవెన్యూ గ్రామాలలో భూ కబ్జాదారులు విచ్చలవిడిగా ప్రభుత్వ భూములను వందల ఎకరాలు ఆక్రమించుకుంటున్నారని వ్యవసాయ కార్మిక సంఘం రెవెన్యూ అధికారుల కు స్థానిక ప్రజలతో వినతిపత్రాలు ధర్నాలు నిరాహా దీక్షలు నిరసన కార్యక్రమాలు చేపట్టిన రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించకుండా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా దున్న పోతు మీద వర్షం కురిసినట్లు వ్యవహరించారు అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డేవిడ్ కాశినాయన మండల అధ్యక్షులు వరికుంట్ల బాబు నరసయ్య సాయి పీరా వలి రాజు రామకృష్ణ మహాలక్ష్మి గురమ్మ చిన్న లక్ష్మమ్మ సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాల యజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను పాటించాలి



ప్రజాభూమి,పులివెందుల

ప్రైవేటు పాఠశాల యజమానులు ప్రభుత్వ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఎంఈఓ 1 చంద్రశేఖర రావు ఎంఈఓ 2 రామానాయుడులు అన్నారు. పులివెందుల పట్టణంలోని ప్రైవేట్ పాఠశాల యజమానులు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, పుస్తకాల పేరుతో విద్యార్థుల తల్లి దండ్రుల వద్ద నుంచి భారీగా వసూలు చేస్తున్నారని ఫిర్యాదు రావడంతో సోమవారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో వారు ప్రైవేటు పాఠశా ల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల యజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వ అనుమతులు లేని పాఠశాలలకు నోటీసులు అందజేస్తామని హెచ్చరించారు. అనుమతి లేని పాఠశాల యజమాన్యాలు త్వరలో అనుమతులు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ ఓబుల్ రెడ్డి శ్రీరామిరెడ్డి మరణం తీరని లోటు

### శ్రీరామిరెడ్డి పార్థివదేహం వద్ద నివాళు లర్పించిన ఎంపీ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

వేముల మండలం భూమయ్యగారి పల్లె గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ ఓబుల్ రెడ్డి శ్రీరామీ రెడ్డి అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసు కున్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి భూమయ్య గారి పల్లె గ్రామానికి చేరుకుని ఆయన పార్థివదేహానికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ శ్రీరామి రెడ్డి లేని లోటు పార్టీకి తీరని లోటు అన్నారు. పార్టీ కోసం ఆయన అహర్నిశలు కష్టపడే వాడు అన్నారు. ఈ కార్యక్రమంలో సాంబశివారెడ్డి, బయపరెడ్డి, తదితర వైకాపా నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కూటమి నాయకులు అక్రమంగా ఇసుక దోపిడీ

### హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

### ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం

### ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

కూటమి నాయకులు అక్రమంగా ఇసుక దోపిడీ చేస్తున్నారని, కూటమి ప్రభుత్వంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు కుప్పకూలుతున్నారని , నిరుద్యోగ భృతి కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టడంలో విఫలమైందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నదాత ఆర్తనాదాలు ఎక్కువయ్యా యని, కూటమి ప్రభుత్వం రైతన్నను పట్టించుకో వడంలేదని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు నత్తనడకన నడుస్తున్నాయన్నారు.కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి రెండు సంవత్సరాలు దాటిన కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైం దన్నారు. అంతకు ముందుగా పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

## కడప జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపికలు 24న



ప్రజాభూమి, వేంపల్లె

కడప జిల్లా కౌన్సిల్ ఫర్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో షటిల్ బ్యాడ్మింటన్ జిల్లా జట్ల ఎంపికలు ఈనెల 24వ తేదీ బుధవారం పులివెందుల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి తేజ, సంఘ సభ్యులు అనిల్ తెలిపారు. అండర్-14, అండర్-19, సీనియర్ విభాగాల్లో బాలురు, బాలికలు, పురుషులు, మహిళలకు ఎంపికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికలు ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈనెల 23వ తేదీ ఉదయం 7 గంటల నుంచి 24వ తేదీ ఉదయం 7 గంటలలోపు రూ.100 రుసుము చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు వయస్సు ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, సొంత రాకెట్ తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 27, 28 తేదీలలో పులివెందుల వైయస్సార్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ స్టేడియంలో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఫర్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని రాష్ట్ర కార్యదర్శి మనోహర్ రెడ్డి తెలిపారు. మరిన్ని వివరాలకు 9398014919, 9440470064, 7981774234 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఎంపీడీఓ పై లోకాయుక్త కు ఫిర్యాదు చేసిన ఎంపీపీ

### - అసత్య ఆరోపణలు తగవు: ఎంపిడిఓ

ప్రజాభూమి, సిద్దవటం:

సిద్దవటం ఎంపీడీఓ ఫణి రాజకుమారిపై లోకాయుక్త కు ఫిర్యాదు చేసినట్లు ఎంపీపీ జ్యోతి వెంకటమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల ప్రజా పరిషత్ సమావేశాలను నిర్వహించకపోవడం మరియు అడ్డుకోవడం ద్వారా స్థానిక స్వపరిపాలనకు, ప్రజా నిధులకు మరియు అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నామన్నారు. అధికార దుర్వినియోగం, అవినీతి ఉద్దేశాలు, సమగ్రత లోపించడం, మరియు సకాలంలో స్పందించకపోవడం వంటి అంశాలపై ఫిర్యాదు చేసినట్లు ప్రకటనలో తెలిపారు. ఈ విషయమై ఎంపీడీఓ ఫణి రాజకుమారి ని వివరణ కోరగా తాను మండల పరిషత్ సమావేశాలను అడ్డుకోలేదని సక్రమంగా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తాను ఎక్కడా అధికార దుర్వినియోగానికి పాల్పడలేదని తెలిపారు.

## విద్యార్థులకు అండగా నిలిచిన ఆర్కే వ్యాలీ డైరెక్టర్ విజయ ప్రకాష్

### - ప్రమాదంలో గాయపడిన విద్యార్థుల అడ్మిషన్ ప్రక్రియ పూర్తి



ప్రజాభూమి, వేంపల్లె

సోమవారం ఒంగోలు క్యాంపస్ యూజీ-2026 అడ్మిషన్స్ కౌన్సెలింగ్‌కు హాజరయ్యేందుకు వెళ్తున్న ఇద్దరు విద్యార్థులు ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో సత్యవీడుకు చెందిన తుపాకుల మనీ అనే విద్యార్థినికి కాలికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే తల్లిదండ్రులు వైద్యం చేయించి ఆటోలో ఆర్కే వ్యాలీ క్యాంపస్‌కు తీసుకువచ్చారు. అలాగే నాయుడుపేటకు చెందిన తేజస్విని అనే విద్యార్థిని తీవ్రంగా గాయపడటంతో తిరుపతి రిమ్స్‌కు తరలించారు. ఆమె తల్లిదండ్రులు అడ్మిషన్ ప్రక్రియ కోసం ఆర్కే వ్యాలీ క్యాంపస్‌ను సందర్శించారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్కే వ్యాలీ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్ వెంటనే స్పందించారు. ప్రమాదానికి గురైన విద్యార్థుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఆటోలోనే వారి అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయించి అలాట్‌మెంట్ ఆర్డర్లను అందజేశారు. అలాగే ప్రమాదంపై విచారం వ్యక్తం చేస్తూ, పేద విద్యార్థులకు ఒంగోలు క్యాంపస్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. డైరెక్టర్ మరియు కళాశాల అధికారులు చూపించిన మానవత్వం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. తమ పిల్లలు బాగా చదివి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, కళాశాలకు మంచి పేరు తీసుకువస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కే వ్యాలీ, ఒంగోలు క్యాంపస్‌ల పరిపాలన అధికారులు డా. రవికుమార్, చంద్రశేఖర్, డీన్ ఆఫ్ అకాడమిక్స్ రమేష్ కైలాస్, రూపస్ కుమార్, అసోసియేట్ డీన్స్ డాక్టర్ తిలక్, రాఘవరెడ్డి, అధ్యాపకులు కోనప్ప, శరవణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జంగాలపల్లెలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టిన పంచాయతీ సిబ్బంది



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని జంగాలపల్లె ఎస్సీ కాలనీలో సోమవారం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. అపరిశుభ్ర ప్రాంతాలను తొలగించి, మంచినీటి ట్యాంక్‌ను శుభ్రపరిచారు. పంచాయతీ సెక్రటరీ పుల్లయ్య మాట్లాడుతూ ప్రజలు మురుగు కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా సహకరించాలని కోరారు. ప్రతి శుక్రవారం 'ఫ్రైడే--డ్రై డే' పాటిస్తూ ఇళ్లలో నిల్వ నీటిని తొలగించి కొత్త నీటిని నింపుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చున్నారు. కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ వెంకటసుబ్బయ్య, ఆరోగ్య కార్యకర్త శారద, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు

### - అభివృద్ధిపై ప్రగతి నివేదిక సిద్ధం చేస్తున్నాం

### -: మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య



ప్రజాభూమి, ఒంటిమిట్ట: రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు, భూ కబ్జాలు, ప్రకృతి వనరుల దోపిడీకి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిదర్శనమని మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిపై పది ప్రధాన రంగాల్లో ప్రగతి నివేదిక రూపొందించేందుకు ముఖ్యమంత్రి కమిటీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు అందుతున్నాయని తెలిపారు. పెట్టుబడుల విషయంలో గత పాలనలో ఏర్పడిన పరిస్థితుల వల్ల పారిశ్రామికవేత్తలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయారని విమర్శించారు. రాజంపేట నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నాయకుల నిర్లక్ష్యం, అక్రమాల వల్ల అన్నమయ్య ప్రాజెక్టు నష్టపోయిందని ఆరోపించారు. భూ కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి పేదలకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని అమరావతి, పోలవరం, పరిశ్రమలు, విద్యాసంస్థల అభివృద్ధి నిలిచిపోయాయని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వాటిని వేగవంతం చేస్తోందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఆరు ప్రధాన హామీలను ప్రభుత్వం నెరవేర్చిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు రావడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనా దక్షతకు నిదర్శనమని వెంకట నరసయ్య అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు, ఆందోళనలు చేయడం మానుకుని తమ ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ ప్రకటన చేయాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య, పామూరు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సమన్వయకర్త అతికారి క్రిష్ణను కలిసిన తహసీల్దార్ విజయ్ కుమార్

### -మర్యాదపూర్వక భేటీ.. మండల అభివృద్ధి అంశాలపై చర్చ



ప్రజాభూమి, సిద్దవటం: సిద్దవటం మండల తహసీల్దార్ విజయ్ కుమార్ సోమవారం రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి క్రిష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. సిద్దవటంలోని అతికారి క్రిష్ణ నివాసంలో జరిగిన ఈ భేటీలో పరస్పర అభివాదాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో పరిపాలనకు సంబంధించిన అంశాలు, ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఇరువురు చర్చించినట్లు సమాచారం. తహసీల్దార్ విజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం వివిధ వర్గాల ప్రముఖులను కలుస్తూ సహకారం కోరుతున్నారు. ఈ భేటీ సందర్భంగా మండల అభివృద్ధికి అధికారుల సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేటి నుంచి మూడు రోజులపాటు పులివెందుల పర్యటన

### ప్రజా దర్బార్ నిర్వహించనున్న వైయస్ జగన్



ప్రజాభూమి,పులివెందుల

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేటి నుంచి మూడు రోజులపాటు పులివెందుల నియోజకవర్గంలో పర్యటించనున్నారు. 23వ తేదీ బెంగళూరు నుంచి హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 3.30 నిమిషాలకు పులివెందుల చేరుకుంటారు. అనంతరం భాకరాపురంలోని వైయస్ జగన్ క్యాంప్ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో సమావేశంలో పాల్గొని అనంతరం ప్రజా దర్బార్ నిర్వహిస్తారు. 24వ తేదీ వేముల మండలం భూమయ్య గారి పల్లెలోని నూతనంగా నిర్మించిన లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 11 గంటలకు పులివెందుల క్యాంపు కార్యాలయానికి చేరుకొని రాత్రి వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. 25వ తేదీ ఉదయం పులివెందుల నుంచి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా బెంగళూరుకు తిరుగు ప్రయాణం అవుతారని పార్టీ వర్గాలు తెలిపాయి.

## పంట కలువ అక్రమాలపై స్పందించిన నీటి సంఘం అధ్యక్షుడు వీర చెన్నరాయుడు



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీ సర్వేనెంబర్ 993 లో పంట కలువ పనులను జరగకుండా కొందరు అడ్డుకోవటంతో సోమవారం నీటి సంఘం అధ్యక్షుడు వీర చెన్న రాయుడు సంఘటన స్థలానికి చేరుకొని పంట కాలువను అడ్డుకున్న వారితో మాట్లాడి పనులను ప్రారంభించి దాదాపు 80 శాతం పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్కూల్ వెనక బాగానే కాలువ పూడికలు తీయక అక్కడ మురికి నీరుతో దుర్వాసన వలన విద్యార్థులు ఇబ్బందులు పాలవుతున్నారన్నారు. ఈ కాలువ పూర్తి అయితే పోరుమామిళ్ల చెరువు నుండి రంగసముద్రం చెరువుకి నేరుగా నీరు అంది ఈ ప్రాంత ప్రజలకు రైతులకు లాభం చేకూర్తుందన్నారు. భూగర్భ జలాలు పెరిగి అన్ని వర్గాల ప్రజలకు సహకాలంలో నీరు అందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకుడు సుబ్బారావు, రెవిన్ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, నీటిపారుదల అధికారులు, స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లను మెడికల్ ఉద్యోగులుగా పరిగణించాలి




ప్రజా భూమి ప్రతినిధి రైల్వే కోడూరు

రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) సమావేశం రత్నమ్మ అధ్యక్షతన రైల్వేకోడూరులో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు రాధాకృష్ణ, కార్యదర్శి గంగాధరం పాల్గొన్నారు. సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు గత పదేళ్లుగా వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, సంక్షేమ ప్రయోజనాల కోసం పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన హామీలను జీవోల రూపంలో వెంటనే విడుదల చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## 'బాలామృతం ప్లస్' పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

తిరుపతి జిల్లాలోని చిన్నారులలో పోషకాహార లోపాన్ని నివారించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు పడింది. జిల్లా కలెక్టరేట్‌లో 'బాలామృతం ప్లస్' పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఐఏఎస్ లాంఛనంగా ప్రారంభించారు. టాటా వారి సహకారంతో పనిచేస్తున్న విజయవాహిని ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా తీవ్రమైన పోషకాహార లోపం మరియు మితమైన పోషకాహార లోపంతో బాధపడుతున్న 2,248 మంది చిన్నారులను మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు గుర్తించారు. వీరికి ఈ బాలామృతం ప్లస్‌ను ప్రత్యేకంగా పంపిణీ చేయనున్నారు.

కార్యక్రమ ముఖ్య ఉద్దేశాలు మరియు వివరాలు: పోషకాహార పంపిణీ: పోషకాహార లోపాన్ని సమూలంగా తగ్గించే లక్ష్యంతో ప్రతి చిన్నారికి నెలకు 3 కిలోల చొప్పున ఈ ఆహారాన్ని అందించనున్నారు. జిల్లాకు చేరిన నిల్వలు: పంపిణీ నిమిత్తం జిల్లాకు మొత్తం 7,081 కిలోల బాలామృతం ప్లస్ సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోవిందరావు ఐఏఎస్, జిల్లా మహిళా, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి ( డి, డబ్ల్యు, సి, డబ్ల్యు ఇ ఈవో) శ్రీమతి వసంతబాయి, నోడల్ ఆఫీసర్ శ్రీమతి వాసంతి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీమతి అమరావతి మరియు విజయవాహిని ఫౌండేషన్ ప్రతినిధులు, తదితర అధికారులు పాల్గొన్నారు. చిన్నారుల ఆరోగ్య వికాసానికి ఈ బాలామృతం ప్లస్ ఎంతగానో దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రయివేటు విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కోరిన ఏపీడబ్ల్యూజేఎఫ్

### సానుకూలంగా స్పందించి ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

తిరుపతి జిల్లాలోని ప్రయివేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కల్పించాలని ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్), ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ (ఏపీబీజేఏ) సోమవారం జిల్లా కలెక్టర్ ను కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. దీనికి వెంటనే సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ జిల్లా విద్యాశాఖ అధికారికి ఫోన్ లో మాట్లాడి, ఈ మేరకు ఆదేశాలు పంపాలని తెలిపారు. వెంటనే ఆదేశాలు విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. కలెక్టర్ ను కలసిన వారిలో ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు గాజుల చెంగలరాయలు (గాంధీ – మనం), ఇంకా పానేటి చెంగలరాయలు (ఆంధ్ర మనం), తిరుపతి ఫెడరేషన్ నాయకులు బాల సుబ్రహ్మణ్యం (ప్రజాశక్తి), శ్రీనివాస్ (ఆంధ్ర మనం), కృష్ణ మూర్తి (ఆంధ్ర మనం), సుధీర్ (ప్రజాశక్తి) ఏపీబీజేఏ అధ్యక్షుడు దాచేపల్లి కిరణ్, సీనియర్ జర్నలిస్ట్ మోహన్ రావు ఉన్నారు.

## శాఖమూరి కిరణ్ చేతుల మీదుగా పదో తరగతి విద్యార్థులకు డైరీలు పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

మండలంలోని తొట్టంబేడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు ఉదయం పదోవ తరగతి విద్యార్థులను సమావేశ పరిచి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాఖమూరి కిరణ్ డైరీల యొక్క ప్రాధాన్యతను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు జీవితంలో 10వ తరగతి అనేది ఒక మైలురాయి అని అక్కడ విజయం సాధించిన వారు ఎంతో ఉన్నత స్థితికి ఎదగగలరని తెలియజేశారు. శాఖమూరి కిరణ్ చేతుల మీదుగా పదో తరగతి విద్యార్థులకు డైరీలు, ఇతర విద్యాసామగ్రిని వితరణగా అందించడం జరిగింది. విశ్రాంత ఉపాధ్యాయుడైన అక్కుర్తి ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ మీకు ఇవ్వబడిన డైరీలలోని మొదటి పేజీలలో ఇవ్వబడిన సూచనలను ప్రతిరోజు చదువుకొని పాటించిన యెడల ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అంతే కాకుండా పదవ తరగతి ఉత్తీర్ణత గురించి వివరిస్తూ ఈ తరగతిలో అత్యున్నత మార్కులు పొందిన వారికి నేరుగా పోస్ట్ ఆఫీస్ నందు ఉద్యోగాలు కూడా వెంటనే లభిస్తాయని అన్నారు. అలాగే మరెన్నో ప్రాధాన్యతలు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోహన్ బాబు, ఉపాధ్యాయులు కుమార్, జయకుమార్, మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇసుక మాఫియా పై క్రిమినల్ కేసులు పెట్టాలి : ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి కి సిపిఐ పార్టీ వినతి

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు




శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలో పట్టపోగలే యదేచ్చగా, అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఈరోజు స్థానిక ఆర్డిఓ కి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య మాట్లాడుతూ స్వర్ణ ముఖి నదిలో ఇసుక ఎత్తివేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయే పరిస్థితి ఉందన్నారు ఇంత ఇసుక దోపిడీ జరుగుతున్నప్పటికీ రెవెన్యూ అధికారులు గానీ, పోలీస్ అధికారులు గానీ ఇసకాసురుల పై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నామంటున్న కూటమి ప్రభుత్వం లో ఉంటున్న నాయకులకు ఈ ఇసుక దోపిడి కనిపించడం లేదా అని ప్రశ్నించారు ఇప్పటికైనా ఆర్డీవో స్పందించి ఈ ఇసుక మాఫియాను అరికట్టి వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మునిచెందు, హరికృష్ణ లు పాల్గొన్నారు.

# మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి యోగా ఎంతో అవసరం -సిఆర్ఎస్ సిడబ్ల్యూఎం ఆనంద్





ప్రజా భూమి ప్రతినిధి –రేణిగుంట

యోగ అనేది శ్వాస నియంత్రణ, ధ్యానం, ఆసనాల కలయిక. ఇది శారీరక దృఢత్వాన్ని, మానసిక ప్రశాంతతను, ఆధ్యాత్మిక ఎదుగుదలను పెంపొందించడంలో ఎంతో తోడ్పడుతుందని క్యారేజ్ రిపేర్ షావ్(సిఆర్ఎస్) సిడబ్ల్యూఎం బి.ఆనంద్ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, సిడబ్ల్యూఎం ఆనంద్ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే ఇన్స్టిట్యూట్ లో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు వేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిడబ్ల్యూఎం బి.ఆనంద్ మాట్లాడుతూ మన భారత ప్రాచీన సాంప్రదాయంలో యోగా ఒక భాగం. ఇది శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందన్నారు. శ్వాసపై నియంత్రణ ధ్యానం వివిధ ఆసనాలు మొదలైనవి ఇందులో ఉండే ప్రధాన అభ్యాసాలుగా పేర్కొన్నారు. ఒకప్పుడు సిద్ధులు, సన్యాసులు, యోగులు మాత్రమే ఆచరించే ఈ యోగ ప్రస్తుతం మన దైనందిన జీవితంలో ఒక భాగంగా మారిందన్నారు. రోజూ యోగా చేయడం వల్ల కండరాల బలం, శరీర సమతుల్యత మెరుగవుతాయన్నారు. ఇది రక్త ప్రసరణను మెరుగుపరచడమే కాక, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని సూచించారు. యోగ ఆసనాలు, ప్రాణాయామం ద్వారా నాడీ వ్యవస్థ శాంతించి, మానసిక ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి సమస్యలు తగ్గుతాయని చెప్పారు. ధ్యానం మనస్సును కేంద్రీకరించడానికి, జ్ఞాపకశక్తిని పెంచడానికి సహాయపడుతుందని అదేవిధంగా అంతర్గత అవయవాలను ఉత్తేజపరిచి, జీర్ణక్రియను మెరుగుపరుస్తూ రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుందని తెలియజేశారు. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల రక్తపోటు, కొలెస్ట్రాల్ అదుపులో ఉంటాయని, ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, కరోనరీ ఆర్టరీ డిసీజ్‌కు ప్రధాన కారణమైన ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూపిఓ శ్రీనివాస నాయక్, సీనియర్ డిఎంఓ డాక్టర్ కుమార్, డీఎంఓ డాక్టర్ వెంకట పవన్, సీఎంటి ఎస్.కే కాజా, డబ్ల్యూఎం భానుప్రకాష్, ఎడబ్ల్యుఎం నవీన్ కుమార్, యోగా మాస్టర్ మురళీ మోహన్, సిఆర్ఎస్ మజ్దూర్ యూనియన్ సెక్రటరీ కాళహస్తి బాబు , ఓబిసి, సెక్రటరీ రమణ, చైర్మన్ మునేయ్య ఎస్సీ,ఎస్టీ నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల భద్రతే లక్ష్యం.. శక్తి బృందాల విస్తృత అవగాహన కార్యక్రమాలు

### -శక్తి యాప్, సైబర్ నేరాలు, మహిళల రక్షణపై విద్యార్థినులకు చైతన్యం





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

మహిళలు, బాలికల భద్రత, సాధికారత లక్ష్యంగా తిరుపతి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శక్తి బృందాలు జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ అదనపు ఎస్పీ శ్రీలత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా తిరుపతి నగరంలోని శ్రీ పద్మావతి జూనియర్ కళాశాల పరిసర ప్రాంతాల్లో శక్తి బృందాలు తల్లిదండ్రులు, బాలికలను కలిసి శక్తి యాప్ వినియోగం, మహిళలపై నేరాల నివారణ, మహిళల అక్రమ రవాణా, గృహ హింస, మహిళలకు సంబంధించిన చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించాయి. వివిధ కేస్ స్టడీల ద్వారా మహిళలు ఎదుర్కొనే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలను వివరించారు. విద్యార్థినులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరమని సూచించిన అధికారులు, గుర్తు తెలియని లింకులు, వీడియో కాల్స్, ఓటీపీ మోసాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాలు, ఆన్‌లైన్ గేమ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై వివరించారు. అలాగే సెల్‌ఫోన్లు, సామాజిక మాధ్యమాల అధిక వినియోగం వల్ల కలిగే సమస్యలు, వ్యక్తిగత ఫోటోలు, వివరాలు సోషల్ మీడియాలో పంచుకోవడం వల్ల ఎదురయ్యే ప్రమాదాలపై హెచ్చరించారు. అదేవిధంగా ఎస్పీడబ్ల్యు డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో శక్తి యాప్, లోన్ యాప్ మోసాలు, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలు, మహిళలపై నేరాలు, సామాజిక మాధ్యమాల దుష్ప్రభావాలు, మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాలపై విద్యార్థినులకు చైతన్యం కల్పించారు. విద్య ప్రాముఖ్యత, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, మంచి అలవాట్లు, సత్సంగత్యం, గొలుసు దొంగతనాల నివారణ, బాల్య వివాహాల నిర్మూలన వంటి అంశాలపై కూడా సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని, మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న సేవలను వినియోగించాలని కోరారు.

అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు
పోలీసు అత్యవసర సేవలు -- 112
మహిళల సహాయ కేంద్రం -- 181
సైబర్ నేరాల ఫిర్యాదులు -- 1930
చిన్నారుల సహాయ కేంద్రం -- 1098
మహిళల భద్రత కోసం -- శక్తి యాప్ మహిళలు, బాలికలు అప్రమత్తంగా ఉంటూ సాంకేతిక పరిజ్ఞానాన్ని సురక్షితంగా వినియోగించుకోవాలని శక్తి బృందాలు సూచించాయి.

# రాచకండ్రిగ అభివృద్ధికి తుడా సహకారం మరువలేనిది సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

### -రాచకండ్రిగ డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం

గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. వరదయ్యపాలెం మండలంలోని రాచకండ్రిగ గ్రామంలో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకొని, నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాచకండ్రిగ గ్రామ ప్రజల ఎన్నో సంవత్సరాల కల అయిన సమగ్ర డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం ప్రస్తుతం సాకారమవుతోందని తెలిపారు. ఈ అభివృద్ధి పనులకు అప్పటి తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా) కమిషనర్ మౌర్య ఐఏఎస్ అందించిన సహకారం ఎంతో కీలకమైందని గుర్తు చేశారు. అలాగే ప్రస్తుత తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి కూడా ప్రత్యేక చొరవ తీసుకొని నిధుల సమీకరణ, పనుల అమలులో సహకరించారని పేర్కొన్నారు. "రాచకండ్రిగ గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరి సేవలు మరువలేనివి. గ్రామ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గ్రామంలో డ్రైనేజీ నిర్మాణం పూర్తయితే వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే సమస్యలు తగ్గడంతో పాటు, పారిశుద్ధ్య పరిస్థితులు గణనీయంగా మెరుగుపడతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీవీఎంసీ సభ్యుడు గుత్తి త్యాగరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్.ఆర్. పేట పోలీసులకు అధునాతన డ్రోన్ ను వితరణ చేసిన "గ్రావిటా జనరల్ మేనేజర్"



ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు

చిత్తూరు జిల్లా సాయుధ దళం కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి,చేతుల మీదుగా "గ్రావిటా (బ్యాటరీ రీసైక్లింగ్ కంపెనీ)" యొక్క అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మురళీ చిత్తూరు ఎస్ డి పి ఓ జె.వెంకటనారాయణ సమక్షంలో ఎన్.ఆర్. పేట ఎస్.ఐ. కి డ్రోన్ ను అందజేశారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి, మాట్లాడుతూ చిత్తూరు పోలీసు శాఖ చేపడుతున్న స్మార్ట్ పోలిసింగ్ కార్యక్రమాలకు గ్రావిటా (బ్యాటరీ రీసైక్లింగ్ కంపెనీ) భాగస్వాములవడం ఆనందకరమని తెలిపారు. ప్రజా భద్రతే లక్ష్యంగా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్న ఈ సమయంలో డ్రోన్ వితరణ పోలీసుల పనితీరుకు మరింత బలం చేకూరుస్తుందని, పోలీసు శాఖకు సహకరించిన మురళీకి మరియు జనరల్ మేనేజర్ టాటా శర్మ కి ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చిత్తూరు పోలీసులు ఈ డ్రోన్‌ను ముఖ్యంగా నిర్మానుష్య ప్రాంతాలు, పాడుబడిన భవనాలు, బహిరంగ ప్రదేశాలు వంటి నేరాలకు అవకాశమున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగిస్తాన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గంజాయి వినియోగం, పేకాట, చైన్ స్నాచింగ్, దొంగతనాలు, ఈవ్ టీజింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, వాటిని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటూ, నేర నియంత్రణలో భాగంగా క్రైమ్ ప్రోన్ ఏరియాలపై 24 గంటల పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఈస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామచంద్ర మరియు గ్రావిటా సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ 28, 29 తేదీల్లో ఏఐటీయూసీ 13వ మహాసభలు

### మహాసభలను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపు



ప్రజా భూమి ప్రతినిధి రైల్వేకోడూరు

28, 29 తేదీల్లో కోడూరులో జరగనున్న ఏఐటీయూసీ 13వ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని మంగంపేటలో ఏఐటీయూసీ త్రివేణి కార్మిక సంఘం అధ్యక్షుడు కె. నాగరాజు, కార్యదర్శి కె. వెంకటరమణ ఆధ్వర్యంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి మాధరాజు గంగాధర్ మాట్లాడుతూ కార్మికులను కట్టుబానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్‌ను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలని, విశాఖ ఉక్కుతో సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని కోరారు. కనీస వేతనాన్ని నెలకు రూ.30 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని, కార్మికుల హక్కులను పరిరక్షించే విధానాలను తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం, వీఓఏ, ఆర్పీ తదితర స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ముఠా కార్మికులు, ఆటో డ్రైవర్లు, భవన నిర్మాణ కార్మికులు, తోపుడు బళ్ల కార్మికులు, గిగ్ వర్కర్స్ వంటి అసంఘటిత రంగ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, బీమా తదితర సామాజిక భద్రతా సౌకర్యాలతో కూడిన సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని కోరారు. రానున్న మహాసభల్లో కార్మికుల సమస్యలు, హక్కుల పరిరక్షణ, సంక్షేమ అంశాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా "పబ్లిక్ గ్రీవిన్స్ రిడ్రెస్సల్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కారం)" కార్యక్రమం...

### ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి.

### 42 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి తుషార్ డూడి,



ప్రజా భూమి ప్రతినిధి ,చిత్తూరు

ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్.పి తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశించారు. "ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలి".జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ శ్రీమతి ఎస్.షాను మరియు చిత్తూరు జె.వెంకటనారాయణ ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. "ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం" అని ఎస్.పి గారు అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు."పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది," అని ఎస్.పి గారు మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 42 ఫిర్యాదులు అందాయి, వాటి వివరాలు...చీటింగ్ -- 3, కుటుంబ తగాదాలు – 8, వేధింపులు -- 4, ఇంటి తగాదాలు -- 1, భర్త వేదింపులు -- 1, భూ తగాదాలు -- 11, డబ్బు తగాదాలు -- 2, చిన్న గొడవలు -- 3, పోలీసు సేవలు -- 2, ఆస్తి తగాదాలు -- 5, దారి సమస్యలు – 2.

## డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి: కెవిపిఎస్ డిమాండ్



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు

సత్యవేడు మండల పరిధిలో తరతరాలుగా డప్పు కళపైనే ఆధారపడి జీవిస్తున్న డప్పు కళాకారులను ప్రభుత్వం తక్షణమే గుర్తించి, వారికి అధికారిక గుర్తింపు కార్డులు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం , కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నాడు సత్యవేడు డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర్లుకు కలిసి వినతిపత్రాన్ని సమర్పించి, మండలంలోని అర్హులైన 150 మంది డప్పు కళాకారుల అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్, కెవిపిఎస్ సత్యవేడు మండల గౌరవ అధ్యక్షులు మెలుగు రమేష్ మాట్లాడుతూ.. సమాజంలో ఎంతో ప్రాధాన్యత ఉన్న డప్పు కళను నమ్ముకున్న కళాకారులు నేడు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సత్యవేడు మండలంలోని అర్హులైన డప్పు కళాకారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పెన్షన్లు అందాలంటే తక్షణమే గుర్తింపు కార్డులు మంజూరు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాబట్టి అర్హులైన ప్రతి కళాకారునికి గుర్తింపు కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు మురళి, వ్యవసాయ కార్మిక సంఘ మండల అధ్యక్షులు కిష్టయ్య మరియు సత్యవేడు మండలానికి చెందిన శిరణంబూదురూ, మదనంజేరి, ఆంభాకం, ఆరూరు, రాజగోపాలపురం, వెంకటాపురం, కాపుకండిగ, చెరివి, చంగంబాకం, ఇరుగుళం, కొల్లడం గ్రామాలకు చెందినటువంటి డప్పు కళాకారుల సంఘ నాయకులు, ఆయా గ్రామాల డప్పు కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని వినతిపత్రం సమర్పించారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు

మంగళవారం 23 జూన్ 2026

# నువ్వు పేర్ని నాని కాదు, పేను నాని

## -శ్రీకాళహస్తి జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం.

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్
నిన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పేర్ని నాని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై, అలాగే గతంలో శ్రీకాళహస్తిలో నాపై జరిగిన దాడి ఘటనను ప్రస్తావిస్తూ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఈరోజు శ్రీకాళహస్తి జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకుడు కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ, వైఎస్సార్‌సీపీ పాలనలో శ్రీకాళహస్తిలో జరిగిన అక్రమాలు, అరాచకాలు, అవినీతి మరియు ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించినందుకే తనపై దాడులు జరిగాయని తెలిపారు. ఆ సమయంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తనకు అండగా నిలబడి తిరుపతికి వచ్చి జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేసి న్యాయం చేయాలని కోరారని గుర్తుచేశారు. అయితే పవన్ కళ్యాణ్ అండగా నిలబడింది ఒక్క కొట్టే సాయి ప్రసాద్‌కే కాదని, వైసీపీ అరాచకాలను ఎదుర్కొంటున్న ప్రతి జనసైనికుడికి, ప్రతి బాధితుడికి, ప్రతి సామాన్య పౌరుడికి అండగా నిలిచారని స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో విజయవాడలో జరిగిన ఒక సంఘటనను శ్రీకాళహస్తిలో తనపై జరిగిన దాడి ఘటనతో పోలుస్తూ పేర్ని నాని



వ్యాఖ్యానించడం ఆయన రాజకీయ దివాలా కోరుతనానికి, అవగాహన రాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం గురించి మాట్లాడే ముందు వైసీపీ పాలనలో జరిగిన ఘటనలను ఒక్కసారి గుర్తు చేసుకోవాలని పేర్ని నానికి సూచించారు. కరోనా సమయంలో కనీస రక్షణ కోసం మాస్కులు కావాలని అడిగిన ఒక వైద్యుడిని వేధింపులకు గురిచేసి మానసిక క్షోభకు గురయ్యే పరిస్థితి తీసుకొచ్చి,తన మరణానికి కారణం అప్పటి మీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. తన అక్కను వైసీపీకి చెందిన వ్యక్తులు వేధిస్తున్నారని ప్రశ్నించినందుకు అమర్నాథ్ గౌడ్ అనే యువకుడిని అత్యంత దారుణంగా హత్య చేసినప్పుడు మీకు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా అని నిలదీశారు. అలాగే వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు తన కారు డ్రైవర్‌ను హత్య చేసి అదే కారులో మృతదేహాన్ని ఇంటి వద్ద వదిలేసిన ఘటన జరిగినప్పుడు మీరు ఎక్కడ ఉన్నారు పేర్ని నాని? అప్పుడు ఎందుకు మాట్లాడలేకపోయారు? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, నైతిక విలువలు గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు తాము చేసిన తప్పులను అంగీకరించి ప్రజలకు క్షమాపణలు చెప్పి మార్పు దిశగా అడుగులు వేస్తే ప్రజలు క్షమిస్తారని, లేకపోతే ప్రస్తుతం వచ్చిన 11 సీట్లను కూడా భవిష్యత్తులో కోల్పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. నేడు కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన శాఖల్లో చేస్తున్న అభివృద్ధిని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం వంటి కార్యక్రమాలు ప్రజలకు చేరుతున్నాయని పేర్కొన్నారు. మనుషుల సంక్షేమంతో పాటు ప్రకృతి పరిరక్షణపై కూడా పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, రాష్ట్రవ్యాప్తంగా 2.5 కోట్ల మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఆయన దూరదృష్టికి నిదర్శనమని తెలిపారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు కుల రాజకీయాలు, విద్వేష రాజకీయాలు, శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. లేనిపక్షంలో జనసైనికులు ప్రజాస్వామ్యబద్ధంగా తగిన సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్,జయప్రకాష్, మహేష్, గరికిపాటి చంద్ర ,ఈర్ల చిరంజీవి,పర్వతాల హరికృష్ణ,ఢిల్లీ బాబు,హుస్సేన్, గణేష్,చంద్ర శేఖర్, రఘు,చిరంజీవి,భరత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ ఐటిఐ, వెంకటగిరి, తిరుపతి జిల్లా నందు జరిగే జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ చేంజ్ మరియు సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో 25-04-2026 తేదీన అనగా గురువారం నాడు ఉదయం 8 గంటల నుంచి గవర్నమెంట్ ఐటిఐ, వెంకటగిరి, తిరుపతి జిల్లా నందు జరగబోయే జాబ్ మేళా కొరకు సోమవారం ముఖ్య అతిథులుగా లిడా.ఎస్.వెంకటేశ్వర్, ఐఏఎస్ కలెక్టర్, తిరుపతి జిల్లా మరియు ఆర్ గోవిందరావు ,జాయింట్ కలెక్టర్, తిరుపతి జిల్లా వారి చేతుల మీదుగా జాబ్ మేళా పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగినది. ఇందులో భాగంగా



డా.ఎస్.వెంకటేశ్వర్,,కలెక్టర్, తిరుపతి జిల్లా వారు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువతి యువకుల కోసం,శ్రీ సిటీ, మేనకూరు సెజ్ , ఈఎంసి క్లస్టర్, తిరుపతి, మరియు చెన్నైలోని 10 బహుళ జాతీయ కంపెనీలలో 520 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును. కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా ఏదైనా డిగ్రీలో లేదా పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు క్రింద తెలుపబడిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను మరిన్ని వివరాలకు క్రింద తెలుపబడిన మొబైల్ నెంబర్లను సంప్రదించగలరు. రిజిస్ట్రేషన్ కోసం చివరి తేదీ 24-6-2026. మరియు స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా కలదు. ఇతర వివరములు కొరకు సంప్రదించండి 7036615354 , 9988853335.(కాల్ సెంటర్). ఈ కార్యక్రమంలో టి ఎన్ శోభన్ బాబు పిడి డిఆర్డిఏ, చంద్ర శేఖర రావు ,జి ఎం, డిఐసి, శ్రీ ఆర్ లోకనాథం ,జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, ఏ గణేష్ ప్లేస్మెంట్ ఆఫీసర్, నైపుణ్యాభివృద్ధి సంస్థ,తిరుపతి జిల్లా ఏపీ ఎస్ ఎస్ డి సి తదితరులు పాల్గొన్నారు.

## యానాది సంఘ రాష్ట్ర అధ్యక్షుడు చందమామల కోటయ్యపై హిట్ అండ్ రన్ ఘటన -- దోషులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి: సిపిఐ, ఏఐఎస్ఎఫ్

ప్రజాభూమి ప్రతినిధి:
శ్రీకాళహస్తి టౌన్



ఏపీ యానాది సంఘ రాష్ట్ర అధ్యక్షుడు చందమామల కోటయ్య రోడ్డు మార్గంలో వెళ్తుండగా గుర్తుతెలియని కారు ఢీకొట్టి పరారైన ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ఈ ప్రమాదంలో గాయపడిన కోటయ్య ని వెంటనే స్థానికులు శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ మరియు ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆసుపత్రికి చేరుకుని కోటయ్య ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలోని అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరా డుతున్న ఒక ప్రజా నాయకుడిపై జరిగిన ఈ హిట్ అండ్ రన్ ఘటన అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆగి సహాయం చేయాల్సిన బాధ్యతను విస్మరించి, కారు డ్రైవర్ పరారవడం అమానుషమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై పోలీసులు వెంటనే సమగ్ర దర్యాప్తు చేపట్టి, సీసీటీవీ ఫుటేజ్ మరియు ఇతర ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రోడ్డు భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా ప్రభుత్వం మరియు పోలీసు శాఖ స్పందించాలని కోరారు. ప్రజల కోసం పనిచేస్తున్న నాయకుల భద్రతకు భంగం కలిగించే ఇటువంటి సంఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. "గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి పరారైన ఘటనపై వెంటనే కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేయాలి -- బాధితుడికి న్యాయం చేయాలి" అని సిపిఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.

## శ్రీ వాయు లింగేశ్వర స్వామి వారి సేవలో గోవా మాజీ క్యాబినెట్ మంత్రి బిజెపి సీనియర్ నాయకులు దిగంబర్ కామత్ కుటుంబం

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి
దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వాయలింగేశ్వర స్వామి వారి సేవలో
గోవా రాష్ట్ర ప్రభుత్వ మాజీ క్యాబినెట్ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకులు దిగంబర్ కామత్ కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానాన్ని





సందర్శించి, శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి బి.కె. వెంకటేశులు , ప్రోటోకాల్ ఏఈఓ లోకేష్ బాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి , ఏపీఆర్ఓ రవి , బీజేపీ నాయకులు. ఆలయ అధికారులు అర్చకులు. చందు రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# మా భూములకు పరిహారం ఇప్పించండి ప్లీజ్

## సీపీఐ ఆధ్వర్యంలో ఆర్డీఓకి బాధితుడు సురేష్ వేడుకోలు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
కోట మండలం కొత్తపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలోని పది ఎకరాల భూములను ఏపీఐఐసీకి ప్రభుత్వం తీసుకుందని, పరిహారం మాత్రం అందలేదని బాధితుడు సురేష్ సోమవారం సీపీఐ, ఏఐటీయూసీ నాయకులతో కలిసి ప్రజా విజ్ఞప్తుల దినోత్సవంలో గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీఓ అరుణకుమారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట మండలం కొత్తపాలెం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 427/ఏ2, 429/బీ లో 10.18 ఎకరాల భూమిని 1962లో ముత్తుకూరు మండలానికి చెందిన పశుమర్తి శంకరయ్య నుండి తన తండ్రి సర్వేపల్లి నారాయణ రావు కొనుగోలు చేశారు. ఆ భూములు రెండు విభాగాలుగా చేసి పాసు పుస్తకాలు తీసుకున్నారని, అప్పటినుండి సవక చెట్లు పెంచుతున్నామన్నారు. అయితే 2012 లో ప్రభుత్వం ఆ భూములను సదరు భూ యజమానులకు ఎటువంటి సమాచారం, నోటీసులు జారీ చేయకుండానే ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కు అప్పగించిందన్నారు. ప్రస్తుతం ఆ భూములు కృష్ణపట్నం పోర్ట్ పరిధిలో ఉన్నాయన్నారు. రెవెన్యూ రికార్డులు పరిశీలించి పరిహారం ఇప్పించాలని కోరారు. ఆర్డీఓ అరుణకుమారి స్పందిస్తూ కోట తహసీల్దార్ తో చర్చించి న్యాయం జరిగేలా కృషిచేస్తామన్నారు. ఆర్డీఓ కి వినతిపత్రం సమర్పించినవారిలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కొమ్మి నారాయణ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా, బాధితుడు సురేష్ తదితరులు ఉన్నారు.




# ఎంపీ గురుమూర్తి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

## అన్నదానం, చీరల పంపిణీతో సేవా కార్యక్రమాలు

ప్రజా భూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి జన్మదిన వేడుకలను బి.ఎన్. కండ్రిగ మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు కె. మణి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గురుమూర్తి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ప్రజాసేవే పరమావధిగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని





భోజనం చేశారు. అలాగే మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి వారి పట్ల సామాజిక బాధ్యతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు వేలూరు రాకేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఉగ్గుముడి గురునాధం, జిల్లా క్రియాశీలక కార్యదర్శి జొన్నల గోపాల్ రెడ్డి, ఆర్టీఐ విభాగం రవి రెడ్డి, వైస్ ఎంపీపీ బాబు రెడ్డి, మాజీ సర్పంచ్ గురవయ్య, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ పాల్, సిద్ధేశ్వర్, ఆనంద్, కారని వెంకటేష్, కత్తి శివ, పరథమయ్య, చంద్ర, చిరంజీవి, కారని సురేష్, పెంచలయ్య, ప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు, యువకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సార్ కార్యక్రమంలో జనసేన చురుకైన పాత్ర - ధన వాగవేడు జనసైనికుల కృషిని అభినందించిన నాయకులు నరేంద్ర దండి



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్
శ్రీ కాళహస్తి మండలం, వాగవేడు పంచాయతీ పరిధిలోని వాగవేడు గ్రామంలో, దండి నరేంద్ర సూచనల మేరకు సార్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) కార్యక్రమంలో భాగంగా ఓటరు సర్వే విజయవంతంగా నిర్వహించబడింది.సచివాలయ సిబ్బంది బి ఎల్ ఓ తో సమన్వయం చేసుకుంటూ, ప్రజాస్వామ్య పరిరక్షణ మరియు ఓటరు జాబితా ఖచ్చితత్వం కోసం జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో విశేష కృషి చేసిన ధన కి, అలాగే జనసేన నాయకులు వెంకటరమణ, సుధీర్, మణి, శివ, మహేష్. తదితరులు పాల్గొన్నారు

# ఆరు నెలలుగా వేతనాలు లేవు.. రుయా నర్సింగ్ ఆర్డర్లీలకు న్యాయం చేయాలి

## 12 మంది కార్మికుల బకాయిల చెల్లింపునకు కలెక్టర్‌కు సీఐటీయూ వినతి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
తిరుపతి ప్రభుత్వ రుయా ఆసుపత్రిలో ఆప్కాన్ ద్వారా అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న 12 మంది నర్సింగ్ ఆర్డర్లీలకు ఆరు నెలలుగా బకాయి ఉన్న వేతనాలను వెంటనే చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ నాయకులు సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు, రుయా ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. వేణుగోపాల్, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ. నరసింహులు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ కార్యాలయం జారీ చేసిన నియామక ఉత్తర్వుల ఆధారంగా 12 మంది కార్మికులు గత ఆరు నెలలుగా రుయా ఆసుపత్రిలో విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క నెల వేతనం కూడా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విధులు చేయించుకుంటూ ఆప్కాస్ పరిధిలోకి పూర్తిస్థాయిలో తీసుకోకపోవడం వల్ల వేతనాలు నిలిచిపోయాయని, దీంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇంటి అద్దెలు, పిల్లల చదువులు, కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు.రాష్ట్ర ఆరోగ్య శాఖ వెంటనే జోక్యం చేసుకుని పెండింగ్ వేతనాలను విడుదల చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది.వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, ఆప్కాస్ ఉద్యోగులకు సంబంధించిన సమస్య కొన్ని జిల్లాల్లో ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీ, సురేష్, సుధీర్, శ్రీకాంత్ రెడ్డి, ప్రసన్న, స్టెల్లా తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థకు 33 వినతులు డిప్యూటీ కమిషనర్ అమరయ్య




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 33 వినతులు వచ్చాయని కమిషనర్ అమరయ్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 23మంది వినతులు సమర్పించగా, 10 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. సంజీవయ్య నగర్ లో తన స్థలంలో అక్రమ నిర్మాణం చేస్తున్నారు పరిశీలించాలని, చంద్రశేఖర్ కాలనిలో సెల్ టవర్ ఏర్పాటు చేయకుండా చూడాలని, మునిసిపల్ కూరగాయల మార్కెట్ వద్ద అనదికారిక వసూళ్లు అరికట్టాలని, భవానీ నగర్ నందు దుర్వాసన వస్తున్న డ్రైనేజి కాలువ శుభ్రం చేయాలని, బైరాగి పట్టేడ ఆర్చి వద్ద పౌల్ట్రీ వలన ఇబ్బందులు ఉన్నాయి పరిశీలించాలని, భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కరించాలని, సప్తగిరి నగర్, సుందరయ్య నగర్ నందు వాటర్ ప్లాంట్లు ఎక్కువగా ఉండడం వలన ఇబ్బందిగా ఉందని, లక్ష్మీపురం స్మశాన వాటిక లో సెక్యూరిటీ గార్డ్ నియమించాలని, ఈట్ స్ట్రీట్ నందు మరుగుదొడ్లకు మోటారు ఏర్పాటు చేయాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, ఎస్. వి నగర్ నందు డెంటల్ హాస్పిటల్ రోడ్డును ఆక్రమించి నిర్మిస్తున్నారు పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, తదితరులు ఉన్నారు.

## భాస్కర్ రెడ్డి మరణం వైయస్సార్సీపి పార్టీకి తీరని లోటు



ప్రజాభూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ మండలంలోని వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి అనారోగ్యంతో మరణించారనే వార్త పార్టీ శ్రేణులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన మృతి పట్ల సత్యవేడు నియోజకవర్గ ఇంచార్జ్ నూకతోటి రాజేష్, మండల అధ్యక్షుడు కె. మణి నాయుడు, నాయకులు దయాకర్ రెడ్డి, వేలూరు రాకేష్, ఉగ్గుముడి గురునాధం, జొన్నల గోపాల్ రెడ్డి, సాయి నాయుడు, రవి రెడ్డి, బాబు రెడ్డి, అజయ్ రెడ్డి, ప్రసాద్ తదితరులు ఘనంగా సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా నూకతోటి



రాజేష్ మాట్లాడుతూ, భాస్కర్ రెడ్డి పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసిన నాయకుడని, ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండేవారని పేర్కొన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని అన్నారు.మండల అధ్యక్షుడు కె. మణి నాయుడు మాట్లాడుతూ, భాస్కర్ రెడ్డి ప్రజాసేవనే ధ్యేయంగా జీవించిన వ్యక్తి అని, పార్టీ బలోపేతానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన మృతి పార్టీకి మాత్రమే కాకుండా మొత్తం ప్రాంతానికే తీరని లోటని తెలిపారు.నాయకులు మాట్లాడుతూ, భాస్కర్ రెడ్డి ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని, ఆయన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి నివాళులర్పించిఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

మంగళవారం 23 జూన్ 2026

## అన్నదాత సుఖీభవ పథకంపై రైతులకు అవగాహన

ప్రజా భూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ




అన్నదాత సుఖీభవ పథకం కింద సూళ్లూరుపేట రైతు ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడు తుమ్మల కన్నయ్య నాయుడు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులకు పథకం ముఖ్య ఉద్దేశ్యం, అర్హత ప్రమాణాలు, పథకం ద్వారా లభించే ప్రయోజనాల గురించి సమగ్రంగా వివరించారు. అదేవిధంగా రైతులకు అందుబాటులో ఉన్న వివిధ రకాల ప్రభుత్వ సబ్సిడీలు, వాటిని పొందే విధానం, అవసరమైన ధ్రువపత్రాల గురించి అధికారులు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా వ్యవసాయ ఖర్చులను తగ్గించుకుని, అధిక ఆదాయం పొందే అవకాశాలపై రైతులకు సూచనలు చేశారు. సమావేశంలో పాల్గొన్న రైతులు తమ సందేహాలను అడగగా, వాటికి సంబంధిత అధికారులు తగిన సమాధానాలు ఇచ్చారు. రైతులు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన పెంపొందించుకొని వాటి ప్రయోజనాలను పొందాలని సూచించారు. ఈ సందర్భంగా తుమ్మల కన్నయ్య నాయుడు మాట్లాడుతూ రైతుల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మానవతతో స్పందించిన కలెక్టర్. వికలాంగులకు రూ.2 లక్షల తక్షణ సాయం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీ,జీ,ఆర్,ఎస్)లో వినతిని ఆలకించిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మానవతా దృక్పథంతో స్పందించి నిరుపేద కుటుంబానికి చెందిన నలుగురు వికలాంగులకు రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. కరకంబాడి పంచాయితీ, పరిధిలోని బీసీ కాలనీకి, చెందిన గంప కుటుంబసభ్యుల ,దయనీయ పరిస్థితిని తెలుసుకున్న కలెక్టర్ వెంటనే చెక్కు అందజేశారు. అలాగే బాధితులకు పెన్షన్, సదరం ధ్రువపత్రాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ స్పందనపై వికలాంగుల కుటుంబ సభ్యులు, స్థానికులు, జిల్లాకలెక్టర్ వెంకటేశ్వర్,కు, కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడీ చిన్నారులకు విద్యా సామాగ్రి పంపిణీ - సామూహిక అక్షరాభ్యాసంతో అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు



వాకాడు మండలంలోని కొండాపురం వడ్డిపాలెం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం చిన్నారుల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు అవసరమైన పలకలు, బలపాలు తదితర విద్యా సామాగ్రిని ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రుల సమక్షంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు చదువుకు బలమైన పునాది వేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం గ్రామస్తులు, చిన్నారులు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వేసవి కాలంలో వచ్చే అమ్మవారు, చికెన్ ఫాక్స్ వంటి అంటువ్యాధుల నివారణ కోసం హోమియో మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంవి రావు ఫౌండేషన్ కార్యదర్శి ఎం. విజయలక్ష్మి, అంగన్వాడీ సూపర్వైజర్ బుజ్జమ్మ, అంగన్వాడీ సహాయకురాలు సాయమ్మ, 108 సిబ్బంది రాజేష్, మణయ్య,కొండాపురం సబ్ సెంటర్ సిబ్బంది రవికుమార్, హరికుమారి, గ్రామస్తులు మరియు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## గిరిజనులకు అండగా నిలిచిన అధికారులు

### 24 గంటల్లోనే డొమిసైల్ సర్టిఫికెట్ల మంజూరు!

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు

సత్యవేడు మండలం, చెరివి స్వర్ణ గ్రామంలోని ఎస్టీ (గిరిజన) సామాజిక వర్గానికి చెందిన పలువురు నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా స్థానిక మండల అధికారులు ప్రత్యేక చొరవ చూపారు. గ్రామంలోని చాలా మంది ఎస్టీ ప్రజలకు ఆధార్ కార్డులు లేకపోవడంతో, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'తల్లికి వందనం' వంటి పలు సంక్షేమ పథకాలు వారికి అందడం లేదు. ఈ విషయాన్ని గమనించిన ఎంపీడీవో గారి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయి అధికారులు రంగంలోకి దిగారు. చెరివి స్వర్ణ గ్రామానికి చెందిన శైలేంద్ర, పంచాయతీ అభివృద్ధి అధికారి గోపి, సంక్షేమ మరియు విద్యా సహాయకులు విజయ్, మరియు డిజిటల్ అసిస్టెంట్ కలిసి తక్షణమే స్పందించారు. ఆధార్ కార్డుల నమోదు కోసం వీరందరికీ డొమిసైల్ (నివాస) సర్టిఫికెట్లు అత్యవసరమని గుర్తించిన అధికారులు, ఈ విషయాన్ని ఎమ్మార్వో (తహశీల్దార్) గారి దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న ఎమ్మార్వో గారు మానవతా దృక్పథంతో స్పందిస్తూ.. వెంటనే చెరివి వీఆర్వో గారిని ఆదేశించారు. కేవలం 24 గంటల వ్యవధిలోనే 17 మంది ఎస్టీ లబ్ధిదారులకు డొమిసైల్ సర్టిఫికెట్లను మంజూరు చేయించారు. అధికారుల ఈ మెరుపు వేగం పట్ల గిరిజన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో సత్యవేడు డిప్యూటీ ఎంపీడీవో బి. ముని రవికుమార్, మహిళా సంరక్షణ కార్యదర్శి శ్యామల, మరియు స్థానిక నాయకులు బాల శంకర్ తదితరులు పాల్గొని, గిరిజనులకు సర్టిఫికెట్లు అందేలా పర్యవేక్షించారు. ప్రభుత్వ అధికారులు ఇంత వేగంగా స్పందించి తమ సమస్యను తీర్చడం పట్ల స్థానికులు ధన్యవాదాలు తెలుపుతున్నారు.



## ప్రజల ఆశయాలే మన లక్ష్యం... చంద్రగిరి అభివృద్ధే మన ధ్యేయం... ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ విజయాలను ప్రజలకు తెలియజేద్దాం: ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్





చంద్రగిరి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే పులివర్తి నాని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ, "ప్రజలు మనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మనందరి బాధ్యత. గత రెండేళ్లలో చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టాం. రహదారులు, తాగునీటి సౌకర్యాలు, విద్య, వైద్యం, రైతు సంక్షేమం, మహిళా సాధికారత వంటి ప్రతి రంగంలో ప్రభుత్వం విశేష కృషి చేసింది అని పేర్కొన్నారు. "ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించడం ప్రతి నాయకుడు, కార్యకర్త కర్తవ్యం. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను కలుసుకుని ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల ప్రయోజనాలను తెలియజేయాలి



అని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను ప్రజల ముందుంచి వాస్తవాలను వివరించాలి" ఎమ్మెల్యే సూచించారు. చంద్రగిరి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధి ,సంక్షేమం ప్రథమ లక్ష్యం అని నాయకులకు కార్యకర్తలకు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణను వేగవంతంగా నిర్వహించండి

### - తహశీల్దార్ మధుసూదన్ రావు - పీ జి ఆర్ ఎస్ లో సమస్యలపై 8 వినతులు

### స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్వే పరిశీలన.

ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం

ఓటర్ల జాబితా సవరణలో భాగంగా( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 ) కార్యక్రమాన్ని బూత్ లెవెల్ ఆఫీసర్లు వేగవంతంగా నిర్వహించాలని తహశీల్దార్ యు మధుసూదన్ రావు అన్నారు. సోమవారం మండలంలోని సురావారిపల్లెలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఎల్ వో లు సర్ సర్వేపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 2002 ఓటర్ల జాబితాను 2025 ఓటర్ల జాబితాతో అనుసంధానం చేసి ఇంటింటి సర్వే నిర్వహించి మరణించిన, నకిలీ ఓట్లు, డూప్లికేట్ ఓట్లను





తొలగించాలన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్.. 2026) నిర్వహణలో బూత్ లెవెల్ ఆఫీసర్లు ఎన్నికల సంఘం ఇచ్చిన నియమ నిబంధనలు పాటిస్తూ పారదర్శక ఓటర్ల జాబితా తయారు చేయాలన్నారు. 18 సంవత్సరాల వయసు నిండిన కొత్తవారికి ఓటు హక్కు కల్పించడంలో ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 8 సమస్యలపై ప్రజలు వినతులు సమర్పించారని ఆయన తెలిపారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కారానికి చర్యలు రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పులిరాం సింగ్, ఎంఈఓ లు వి మార్కండేయ నాయుడు, జయవేలు, డిప్యూటీ ఎంపీడీవో తేజోవతి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వి గిరి, ఎత్తి రాజులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు మనీల, రేవతి, ఏపీవో సుజాత, ఏటీఎం గురుమూర్తి వీఆర్వోలు పాల్గొన్నారు

## మూడు టన్నుల పుష్పాలతో శ్రీ గోవిందరాజ స్వామివారికి పుష్పయాగ మహోత్సవం

### కన్నులపండువగా వైభవంగా నిర్వహణ

### - భక్తి పారవశ్యంలో తేలిన ఆలయ ప్రాంగణం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామివారి ఆలయంలో సోమవారం నిర్వహించిన పుష్పయాగ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. సుగంధ భరిత పుష్పాలతో అలంకరించిన ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక సౌరభాలను వెదజల్లగా, భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామివారి ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీరు, పసుపు, చందనంతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు సమర్పించారు. అనంతరం మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 4 గంటల వరకు వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం ఘనంగా నిర్వహించారు. గత బ్రహ్మోత్సవాలు, నిత్యకైంకర్యాల్లో తెలిసీ తెలియక జరిగిన లోపాలకు ప్రాయశ్చిత్తంగా ఈ పుష్పయాగాన్ని నిర్వహించడం ఆలయ సంప్రదాయం. ఈ సందర్భంగా తులసి, చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, రోజా, కలువలు తదితర 12 రకాల పుష్పాలు, తులసి, మరువం, దమనము, బిల్వం, పన్నీరాకు తదితర 6 రకాల పవిత్ర పత్రాలతో కలిపి మొత్తం మూడు టన్నుల పుష్పాలను స్వామి, అమ్మవార్లకు సమర్పించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన దాతలు ఈ పుష్పాలను విరాళంగా అందించారు. సాయంత్రం స్వామివారు, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడవీధుల్లో ఊరేగి భక్తులకు దివ్యమంగళ దర్శనం ప్రసాదించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో వి.ఆర్. శాంతి, ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ ఎస్. శ్రీనివాసులు, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ ఇన్స్పెక్టర్ రంజిత్, ఆలయ అర్చకులు, అధికారులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సహజసిద్ధమైన నాయకుడు "మన తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిక




తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ ఘనంగా జన్మదిన వేడుకలు కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న నిజమైన ప్రజా నాయకుడు. సేవా నిరతి: ఆయనలో ఉన్న సేవా నిరతి, నిరంతరం ప్రజల కోసం తపించే గుణం నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఎంతో సాధారణ కుటుంబం నుండి వచ్చి, తన కష్టాన్ని మరియు నిబద్ధతను నమ్ముకుని ఈరోజు ఈ స్థాయికి ఎదగడం ప్రతి ఒక్కరికీ ఒక గొప్ప ప్రేరణ."ఆరోగ్య రంగంలో సేవ: "రాజకీయాల్లోకి రాకముందు ఒక వైద్యుడిగా (ఫిజియోథెరపిస్ట్‌గా) ఎంతోమందికి శారీరక ఉపశమనం కలిగించిన ఆయన, ఇప్పుడు ఎంపీగా నియోజకవర్గ ప్రజల కష్టాలను తీరుస్తున్నారు."జగనన్న నమ్మకస్థుడు "వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి పాదయాత్రలో నీడలా నడిచి, ఆయన నమ్మకాన్ని గెలుచుకున్న గొప్ప వ్యక్తిత్వం కలిగి వ్యక్తి జన్మదిన కార్యక్రమంలోసత్యవేడు ఇంచార్జ్ నూకతోటి రాజేష్, మండల అధ్యక్షుడు కె. మణి నాయుడు, నాయకులు దయాకర్ రెడ్డి, వేలూరు రాకేష్, సీనియర్ నాయకులు ఉగ్గుముడి గురునాథం, జొన్నల గోపాల్ రెడ్డి, సాయి నాయుడు, రవి రెడ్డి, బాబు రెడ్డి, అజయ్ రెడ్డి, ప్రసాద్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విశ్వ మానవ అధికార పరిషత్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ - మహిళా విభాగం అధ్యక్షురాలు వి మానసవీణ

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా కరకంబాడి జం జం రెస్టారెంట్ లో నేషనల్ కన్స్యూమర్ రైట్స్ అండ్ యాంటీ క్రైమ్ బ్యూరో మరియు వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిర్వహించిన అవగాహన సదస్సు సమావేశంలో పాల్గొని హక్కులపై అవగాహన కల్పించిన ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మస్తాన్ సాహెబ్ మరియు ఈ యొక్క సమావేశానికి హాజరైన సంస్థ సభ్యులు ఆంధ్ర రాష్ట్ర మైనారిటీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ జుల్ఫికర్. ఆంధ్ర రాష్ట్ర కార్యదర్శి షేక్ షహన్నా. ఆంధ్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు. ఆంధ్ర రాష్ట్ర యాంటీ కరప్షన్ సెల్ ఉపాధ్యక్షుడు నజీర్ ఖాన్. తిరుపతి జిల్లా అధ్యక్షుడు షేక్ మహమ్మద్ అబ్దుల్ కలాం. తిరుపతి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వి మానసవీణ. శ్రీకాళహస్తి సిటీ అధ్యక్షుడు శివ విష్ణు కుమార్ గార్లు పాల్గొని ఈ యొక్క ప్రోగ్రామ్ ని విజయవంతం చేయడం జరిగినది. మానసవీణ మాట్లాడుతూ ప్రతి మానవుడు వారి యొక్క హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ వారి వారి యొక్క హక్కులను కాపాడుకునే విధంగా సమాజంలో ఎదగాలని ఇతర హక్కులను కాలరాసే వారిపై గళం ఎత్తడానికి పోరాడడానికి వారు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు.

## కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత.. కాంగ్రెస్ నేతల అరెస్ట్!

### భూ వివాదం నేపథ్యంలో ఆందోళన.. పోలీసులతో వాగ్వాదం, తోపులాట



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

తిరుపతి కలెక్టరేట్ వద్ద సోమవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అవిలాల రెవెన్యూ సర్వే నెంబర్ 476/1 భూ వివాదానికి సంబంధించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసేందుకు వచ్చిన బాధితుడు, రిటైర్డ్ ఆర్టీవో ద్వారకనాథరెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కలెక్టరేట్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఐరాల లోకేష్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ శ్రేణులు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద తోపులాట జరిగింది. కొంతసేపు కలెక్టరేట్ పరిసరాలు ఉద్రిక్త వాతావరణాన్ని తలపించాయి. శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీసులు కాంగ్రెస్ నేత ఐరాల లోకేష్ రెడ్డి, బాధితుడు ద్వారకనాథరెడ్డి సహా పలువురిని అదుపులోకి తీసుకుని పోలీసు వాహనంలో స్టేషన్‌కు తరలించారు. ఘటన నేపథ్యంలో కలెక్టరేట్ వద్ద భారీ సంఖ్యలో పోలీసు బలగాలు మోహరించగా, పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. భూ వివాదంపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## కుప్పం బాదూరులో స్కూల్ రీడినెస్ మేళా

### తల్లిదండ్రులు బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం-



తల్లిదండ్రులు తమ కుటుంబంలోని బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు అంగన్వాడి కేంద్రాలకు పంపాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి కోరారు. మండలంలోని రాయలచెరువు సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ రేవతి ఆధ్వర్యంలో కుప్పం బాదూరు అంగన్వాడీ కేంద్రంలో స్కూల్ రెడీనెస్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగనవాడి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు పిల్లలు అన్ని విధాల తీర్చిదిద్దాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులు ఆనందంతో ఆత్మవిశ్వాసంతో ఇష్టపడి పాఠశాల తరగతి గదిలోకి అడుగుపెట్టేటట్లు చైతన్యం చేయటమే స్కూల్ రెడీనెస్ నెల ఆవశ్యకతని ఆమె పేర్కొన్నారు. చిన్న పిల్లలకు పాటల పాటల ద్వారా విద్యా బోధన చేయటం అవసరమని తెలిపారు. పిల్లలకు నీతి కథలు సమయస్ఫూర్తితో వినిపించాలన్నారు. స్కూల్ రెడినెస్ మేళా ద్వారా పిల్లల శారీరక, మానసిక, భాష, సామాజిక, భావోద్వేగాలను పెంపొందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఆధునిక విద్యా విధానంతో పిల్లల్లో సృజనాత్మకత చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ సురేష్ కృష్ణ, పి లతా ఏ. మాధవి ఎం. సుమతి, డి.సుజాత మాలతి, శాంతి. తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి వన్నెతెచ్చిన మంత్రి నారాలోకేష్ -: కొత్తపల్లి స్వామిరంగారెడ్డి.



ప్రజాభూమి పోరుమామిళ్ల :

మంగళగిరి నియోజకవర్గం నిడమర్రు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలసపాడు మండలం టీడీపీ నాయకులు కొత్తపల్లి స్వామిరంగారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అయన మీడియతో మాట్లాడుతు విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ విద్యారంగానికి వన్నె తెచ్చారని కొనియాడారు. నిడమర్రు పాఠశాలను రోల్ మోడల్ గా తీసుకొని నారాలోకేష్ విద్యమంత్రిగా పాఠశాలలపై అధ్యయనం చేసి సమూల మార్పులు చేస్తూ అభివృద్ధిఫలాలు పేద విద్యార్థులకు అందేలా చేస్తున్నారని అయన వివరించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంను ఏపీ ప్రజలు హర్షిస్తున్నారన్నారు.

## గూగూడు కుల్లాయి స్వామి దర్శనానికి వెళ్లి వస్తూ ప్రమాదం వ్యక్తి మృతి



ప్రజాభూమి, పుట్లూరు. పుట్లూరు మండలంలోని అరకటి వేముల గ్రామం నందు ట్రాక్టర్ బైకునుఢీకొనడంతో జాఫర్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం జరిగినది. వివరాల్లోకి వెళితే తాడపత్రి పట్టణానికి చెందిన



జాఫర్ తన స్నేహితులైన జితేందర్ రెడ్డి, భరత్ రాజులతో కలిసి సోమవారం నార్పల మండలంలోని గూగూడు కుల్లాయి స్వామిని దర్శించుటకు బైక్ పై వెళ్లి తిరిగి వస్తుండగా పుట్లూరు మండలంలోని అరగటివేముల గ్రామం సమీపమున ట్రాక్టరు బైక్ను ఢీకొట్టడంతో బైకును నడుపుతున్న జాఫర్ (వయసు 20 సంవత్సరాలు) తండ్రి సి మహమ్మద్ రఫీ, అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. బైకు వెనకవైపునున్న ఇద్దరి వ్యక్తులకు గాయాలు కావడంతో వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై సురేంద్రబాబు తెలిపారు. దీనిపై విచారణ జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.

ప్రజాభూమి

జనరల్ 11

మంగళవారం 23 జూన్ 2026

# రైతుల ఖాతాల్లో రూ.3,125 కోట్లు పడితే ఓర్వలేక సాక్షి పత్రిక విషం చిమ్ముతోంది.. ఇది అన్నదాత ఆత్మఘోష కాదు, జగన్ రెడ్డి ఆత్మఘోషే

- ఎన్నికల ముందు మాట ఇచ్చి, అధికారంలోకి రాగానే చంద్రబాబు గారి రుణమాఫీ జీఓను అటకెక్కించి రైతులను ముంచిన ద్రోహి జగన్ రెడ్డి.
- జగన్ రెడ్డి ఐదేళ్లలో కనీసం ఒక్క ఏడాది కూడా రైతులకు డ్రిప్ పరికరాలు ఇవ్వలేదు.. కానీ చంద్రబాబు గారు గతంలోనే 14 లక్షల మందికి డ్రిప్ ఇచ్చారు.
- 'జీఓ 365' తెచ్చి రాష్ట్రంలో 220 సాగునీటి ప్రాజెక్టులను రద్దు చేసి, కుప్పానికి కూడా నీళ్లివ్వకుండా వంచించిన ఘనుడు జగన్ రెడ్డి - టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్

ప్రజాభూమి ప్రతినిధి, మంగలగిరి: రైతులకు నేరుగా లబ్ధి చేకూరుస్తూ "అన్నదాత సుఖీభవ"ను విజయవంతంగా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వంపై, ఓర్వలేక జగన్ రెడ్డి తన విషపత్రిక ద్వారా దుష్ప్రచారం చేయిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలో సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గడిచిన రెండు రోజుల్లో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.5,000, 'పీఎం కిసాన్' కింద కేంద్ర ప్రభుత్వం రూ.2,000 కలిపి మొత్తం రూ.7,000 చొప్పున పల్నాడు జిల్లా చిలకలూరిపేట వేదికగా రాష్ట్రంలోని 46.85 లక్షల మంది రైతు కుటుంబాల ఖాతాల్లో రూ.3,125 కోట్లను కూటమి ప్రభుత్వం నేరుగా జమ చేసింది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2,342.92 కోట్లు కాగా, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.782.55 కోట్లు. లబ్ధిదారుల్లో 45,69,817 మంది భూయజమానులైన రైతులు, 1,16,021 మంది అటవీ భూములు సాగు చేస్తున్న రైతులు ఉన్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని వక్రీకరిస్తూ, 'అన్నదాత ఆత్మఘోష' అంటూ సాక్షి పత్రికలో తప్పుడు కథనాలు ప్రచురించడం దుర్మార్గం. అసలు ఇది అన్నదాత ఆత్మఘోష కాదు, ప్రజలు అధికారాన్ని దూరం చేశారనే జగన్ రెడ్డి ఆత్మఘోష మాత్రమేనని స్పష్టమవుతోందన్నారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు గారిని మొట్టమొదటి సారిగా పాలకుడిగా చూడడం లేదు. అలాగే గడిచిన ఐదేళ్లలో జగన్ రెడ్డి దుష్పాలనను కూడా చూశారు. 2014-19 మధ్య కాలంలో 2024లో నాల్గవ విడత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి, ఇటీవల 2026 జూన్ నాటికి విజయవంతంగా రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న చంద్రబాబు నాయుడు గారు వ్యవసాయ రంగాన్ని, రైతుల ఆదాయ వనరులను కాపాడేందుకు తీసుకున్న చర్యలు మన కళ్లముందే ఉన్నాయి.

2014-19 మధ్య చంద్రబాబు స్వర్ణయుగ పాలన

2014-19 మధ్య కాలంలో చంద్రబాబు నాయుడు గారు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, రైతన్నకు మెరుగైన ఆదాయ వనరుగా తీర్చిదిద్దారు. నాడు సుమారు 46 లక్షల మంది రైతులకు రూ.50 వేల లోపు ఉన్న రుణాలను ఒకే దఫాలో రద్దు చేశారు. రైతులకు ఇచ్చిన లక్షన్నర రుణమాఫీ వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ, 2019 ఎన్నికల కంటే ముందే నాలుగు విడతలుగా నిధులు జమ చేసి జీవో విడుదల చేశారు. కానీ నాటి ప్రతిపక్ష నేత జగన్ రెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి, ఆ తర్వాత 2019లో ఆయన అధికారంలోకి వచ్చాక ఆ జీవోను పూర్తిగా అటకెక్కించి రైతులకు వెన్నుపోటు పొడిచారు. నాడు చంద్రబాబు గారి ప్రభుత్వం అగ్రికల్చర్ మెకనైజేషన్ (వ్యవసాయ యాంత్రీకరణ) కు అత్యంత ప్రాధాన్యతనిస్తూ 'రైతు రథం' పేరుతో సుమారు 26,000 ట్రాక్టర్లను సబ్సిడీపై అందించింది. రోలర్లు, స్ప్రేయర్లు, తైవాన్ పంపులు వంటి యాంత్రీకరణ పరికరాలను పెద్ద ఎత్తున పంపిణీ చేసింది. వర్షాల నుండి ధాన్యాన్ని కాపాడుకోవడానికి, ఆరబెట్టుకోవడానికి టార్పాలిన్లు, గోనె సంచులు, పట్టాలను సైతం నాడు రైతులకు అందించారు. ఇరిగేషన్ రంగంలో రైతులకు సాగునీరు అందించేందుకు 'నీరు-చెట్టు' కింద రూ.68 కోట్లు ఖర్చు చేశారు. రాయలసీమలోని కరవు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, అక్కడి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టారు. అంతేకాకుండా, 90 శాతం సబ్సిడీతో 14 లక్షల మంది రైతులకు డ్రిప్ పరికరాలను అందించిన ఘనత చంద్రబాబు గారి ప్రభుత్వానిదే.

జగన్ రెడ్డి ఐదేళ్ల దగా -- కూటమి ప్రభుత్వ రెండేళ్ల ప్రగతి

జగన్ రెడ్డి ఏదో మంచి చేస్తాడనుకుని 2019లో ఆయన సొంత మీడియా, సోషల్ మీడియా చేసిన అర్భాటపు ప్రచారాల వల్ల ప్రజలు ఆయనకు అధికారం ఇచ్చారు. కానీ ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి రైతులకు చేసింది శూన్యం. రైతులను అప్పుల ఊబిలోకి నెట్టి వంచించారు. ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులపై కనీసం రూ.30,000 కోట్లు కూడా ఖర్చు చేయలేని చేతగాని స్థితి జగన్ రెడ్డి ప్రభుత్వానిది. ఇరిగేషన్ రంగానికి చంద్రబాబు గారు గతంలోనే రూ.12,500 కోట్లు ఖర్చు పెడితే, జగన్ రెడ్డి కేవలం రూ.2,000 కోట్లతో సరిపెట్టారు. కనీసం ఏ ఒక్క ఏడాది కూడా రైతులకు డ్రిప్ పరికరాలు ఇవ్వని ఏకైక పాలకుడు జగన్ రెడ్డి. 2019 ఎన్నికల కంటే ముందే చంద్రబాబు గారు 'అన్నదాత సుఖీభవ' పేరుతో రూ.15,000 రైతుల ఖాతాల్లో జమ చేస్తే, తాను అధికారంలోకి వస్తే రూ.12,500 ఇస్తానని చెప్పి జగన్ మాట తప్పారు, మడమ తిప్పారు. కేంద్రం ఇచ్చే రూ.6,000లను కూడా తన ఖాతాలో వేసుకుని, తన బొమ్మతో ప్రచారం చేసుకున్న పబ్లిసిటీ పిచ్చి జగన్ రెడ్డిది. ఐదేళ్ల కాలంలో ధాన్యం కొనుగోళ్లను కేవలం 46 లక్షల క్వింటాళ్లకే పరిమితం చేసి రైతులకు తీవ్ర అన్యాయం చేశారు. దానికి భిన్నంగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలోనే ఏకంగా రూ.24,000 కోట్లు సాగునీటి ప్రాజెక్టుల కోసం ఖర్చు చేసి, అన్నదాతకు సాగునీరు అందించేందుకు యుద్ధప్రతిపాదికన ముందుకు సాగుతోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 2019-20 నుంచి 2023-24 వరకు ధాన్యం కొనుగోళ్లు, రైతులకు చెల్లింపులు క్రమంగా తగ్గుతూ వచ్చాయి. ముఖ్యమంగా 2023-24 నాటికి ధాన్యం సేకరణ 42.61 లక్షల మెట్రిక్ టన్నులకు పడిపోగా, రైతులకు చెల్లింపులు కేవలం రూ.9,312 కోట్లకే పరిమితమయ్యాయి. జగన్ పాలన ముగిసేనాటికి 84,724 మంది రైతులకు రూ.1,674.47 కోట్ల ధాన్యం బకాయిలు చెల్లించకుండా వదిలేశారు.



రైతులు ధాన్యం అమ్మితే డబ్బుల కోసం 3 నుండి 6 నెలలు ఎదురుచూడాల్సిన పరిస్థితి తెచ్చారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ఆ రూ.1,674 కోట్ల పాత బకాయిలను రైతుల ఖాతాల్లో జమ చేసింది.

ధాన్యం సేకరణలో కూటమి ప్రభుత్వ సరికొత్త రికార్డులు

కూటమి ప్రభుత్వం 2024-25 రబీలో 19.84 లక్షల టన్నుల ధాన్యం సేకరించి భారీ పురోగతి సాధించింది. ఒకే ఆర్థిక సంవత్సరంలో 55.79 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.12,857.59 కోట్లను 7.68 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేసి రికార్డు సృష్టించింది. ఇక 2025-26 ఖరీఫ్‌లో రికార్డు స్థాయిలో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, రూ.11,300 కోట్లను కేవలం 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయడం దేశ చరిత్రలోనే అరుదైన ఘట్టం. అందులోనూ రూ.7,300 కోట్లను కేవలం 8 గంటల్లోనే జమ చేసి రైతు అనుకూల పాలన అంటే ఏమిటో నిరూపించింది. మొత్తం మీద 2025-26 నాటికి 71.02 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, 10 లక్షలకు పైగా రైతులకు రూ.16,853 కోట్ల భారీ చెల్లింపులు చేసి రైతన్నకు అండగా నిలిచింది. నేడు కూటమి ప్రభుత్వం రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తూ నిజమైన భరోసా కల్పిస్తోంది.

బడ్జెట్ అంకెల్లో మోసాలు - - మార్కెట్ నిధుల కేటాయింపు

బడ్జెట్ అంకెల్లో మోసం చేయడం జగన్ రెడ్డికే చెల్లింది. 2019-24 మధ్య ధరల స్థిరీకరణ నిధికి ఏకంగా రూ.7,500 కోట్లు కేటాయించామని గొప్పలు చెప్పుకున్న గత ప్రభుత్వం, ఐదేళ్లలో ఖర్చు చేసింది కేవలం రూ.880 కోట్లు మాత్రమే. మిగిలిన నిధులు ఎటు పోయాయో సమాధానం చెప్పాలి. మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ కింద రూ.3,000 కోట్లు ఇస్తానన్న జగన్ రెడ్డి ఆ హామీని పూర్తిగా విస్మరించారు. కానీ కూటమి ప్రభుత్వం మాత్రం 2024-25 బడ్జెట్ లో రూ.300 కోట్లు ప్రతిపాదించినప్పటికీ, అవసరాన్ని బట్టి ఆ ఖర్చును పెంచి రూ.588 కోట్లకు పైగా రైతులకు నేరుగా మద్దతు ఇచ్చింది. ఇందులో మామిడి రైతులకు రూ.190 కోట్లు, ఉల్లి రైతులకు రూ.128.33 కోట్లు, పొగాకు రైతులకు రూ.240 కోట్లు, కోకో రైతులకు రూ.12 కోట్లు చెల్లించింది. రాయలసీమలో నష్టపోయిన ఉల్లి రైతులకు ప్రభుత్వం తరపున హెక్టారుకు రూ.50,000 చొప్పున సాయం అందించింది. మొత్తంగా రూ.12వేల కోట్లు విడుదల చేసి రైతుకు అండగా నిలిచింది.

రాయలసీమకు పాత వైభవం -- గ్లోబల్ హార్టికల్చర్ హబ్ గా మార్పు

గతంలో వైఎస్ రాజశేఖర రెడ్డి 2004లో చంద్రబాబు గారు 'వ్యవసాయం దండగ' అన్నారని వక్రీకరించి మాట్లాడారు. చంద్రబాబు గారు ఏ సందర్భంలో, ఎవరితో మాట్లాడారో తెలుసుకోకుండా, తాము అధికారంలోకి వస్తే వ్యవసాయాన్ని పండుగ చేస్తామని 2019 ముందే జగన్ రెడ్డి అపనిందలు వేశారు. ఇప్పటికీ దానికి సంబంధించిన సాక్ష్యాలు చూపించలేకపోయారు. జగన్ రెడ్డి తన ఐదేళ్ల ఘోర పాలనలో వెబ్‌ల్యాండ్ అక్రమాలు, జీఓ 365 తెచ్చి 220 సాగునీటి ప్రాజెక్టుల పనుల రద్దు, కౌలు రైతుల శాపనార్థాలతో వ్యవసాయ రంగాన్ని కుదేలు చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, హంద్రీనీవా, పోలవరం ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. చివరికి తన సొంత నియోజకవర్గమైన కుప్పానికి కూడా నీళ్లు ఇవ్వకుండా రైతాంగాన్ని వంచించారు. గతంలో అనేకమంది రాయలసీమ ప్రాంతం నుంచి ముఖ్యమంత్రులు అయినా, వెనుకబడిన సీమ కోసం రూ.లక్ష కోట్లు కేటాయించే సాహసం ఎవరూ చేయలేదు. గతంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే రాయలసీమను దేశంలోనే అగ్రగామిగా నిలిపారు. 2017-18లోనే ఉద్యాన రంగంలో 17.16 శాతం రికార్డు వృద్ధి సాధించి, రాష్ట్రాన్ని దేశానికే 'ఫ్రూట్ బాస్కెట్'గా మార్చారు. గతంలో రూ.3,870 కోట్లతో హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేసి, రికార్డు స్థాయిలో కేవలం 190 రోజుల్లోనే 40 టీఎంసీల కృష్ణా జలాలను తరలించి సీమ కరవును తరిమికొట్టారు. గాలేరు-నగరి ద్వారా కృష్ణా జలాలను కడపకు తీసుకెళ్లే పనులు వేగవంతం చేశారు. వెలిగొండ ప్రాజెక్టుతో పాటు సీమ ప్రాజెక్టులన్నీ పూర్తయితే ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో సైతం ఉద్యాన పంటల విస్తీర్ణం మరింత పెరుగుతుంది. నాడు కరవు వస్తే టమాటా, ఉల్లి, మామిడి, చీని రైతులకు సబ్సిడీల ద్వారా ప్రత్యేక నిధులు ఇచ్చి ఆదుకున్నారు. కియా వంటి అంతర్జాతీయ పరిశ్రమను తెచ్చి యువతకు ఉద్యోగాలిచ్చారు. గతంలో తెచ్చిన రూ.25 లక్షల కోట్ల పెట్టుబడుల్లో దాదాపు రూ.4.5 లక్షల కోట్లు సీమకే కేటాయించారు. నేడు కూటమి ప్రభుత్వంలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించి రైతును ప్రపంచస్థాయికి తీసుకువెళ్తున్నారు. రాయలసీమ ఇంటిగ్రేటెడ్ అభివృద్ధికి రూ.లక్ష కోట్లు, సాగునీటి ప్రాజెక్టులకు రూ.10,014 కోట్లు కేటాయించడం రాష్ట్ర బడ్జెట్ చరిత్రలోనే ఒక రికార్డు. ప్రపంచవ్యాప్తంగా ఉద్యాన పంటలకు హబ్‌గా రాయలసీమను రూ.లక్ష కోట్లతో ముందుకు తీసుకువెళ్తున్నారు. ప్రతి రైతును రాజును చేయడమే లక్ష్యంగా, రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.

# రెండేళ్లలో రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు

### స్త్రీ శక్తి నుంచి ఈ-బస్సుల వరకు. నూతన దిశ

### సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రజా రవాణాలో సంక్షేమం, సాంకేతికత, పారదర్శకతకు పెద్దపీట

### వరుస అవార్డులతో రాష్ట్రానికి గౌరవం లభిస్తుంది...మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత రెండేళ్ల కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా శాఖ ఎన్నో సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలు, సాంకేతిక అభివృద్ధి చర్యలు చేపట్టి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించామని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. అమరావతి సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్ల కోసం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటివరకు 73.62 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. అలాగే దివ్యాంగ శక్తి పథకం ద్వారా 38.22 లక్షల మంది దివ్యాంగులు ఉచిత ప్రయాణ సదుపాయం పొందారని చెప్పారు. ఈ రెండు పథకాల అమలుతో బస్సుల ఆక్యుపెన్సీ రేషియో 69 శాతం నుంచి 92 శాతానికి పెరిగిందన్నారు.- ప్రయాణికుల సౌకర్యార్థం రాష్ట్రవ్యాప్తంగా 91 బస్ స్టేషన్లలో 98 వాటర్ ప్లాంట్లు, 152 బస్ స్టేషన్లలో టాయిలెట్ ఆధునీకరణ, 621 ఫ్యాన్లు, 1,191 కుర్చీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహాకుంభమేళా, సరస్వతి పుష్కరాలు, అరుణాచలం, కార్తీక మాసం, శబరిమల ప్రత్యేక సేవల ద్వారా రూ.35 కోట్లకు పైగా అదనపు



ఆదాయం సమకూరిందన్నారు. సేవల్లో సమయపాలన గణనీయంగా మెరుగై బయలుదేరే సమయపాలన 90% నుంచి 96%కు, గమ్యస్థానానికి చేరే సమయపాలన 79% నుంచి 88%కు పెరిగిందని తెలిపారు. ప్రమాదాల రేటు కూడా తగ్గుముఖం పట్టిందన్నారు.- వాణిజ్య విభాగంలో నాన్-ఫేర్ బాక్స్ ఆదాయం రూ.404.22 కోట్లకు, లాజిస్టిక్స్ ఆదాయం రూ.227 కోట్లకు పెరిగిందని వెల్లడించారు. అలాగే జూన్ 2024 నుంచి మార్చి 2026 వరకు రూ.1,240 కోట్ల రుణాలు, వడ్డీలు చెల్లించి ఆర్థిక క్రమశిక్షణను కొనసాగించామని పేర్కొన్నారు.- మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో 1,489 కొత్త బస్సులు ప్రవేశపెట్టగా, 750 ఈ-బస్సులు, తిరుపతికి అదనంగా 300 ఈ-బస్సులు మంజూరయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో 8,321 ఈ-బస్సులను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని గ్రీన్ మొబిలిటీ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఐటీ రంగంలో సమగ్ర మొబైల్ యాప్, మన మిత్ర వాట్సాప్ సేవలు, గూగుల్ మ్యాప్స్ అనుసంధానం, ఆధారిత డిజిటల్ చెల్లింపులు, రియల్‌టైమ్ మానిటరింగ్ వంటి ఆధునిక సేవలను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు.పూర్తిస్థాయిలో అమలు చేసి 85 సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకువచ్చామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో ఏర్పాటు చేసి వాహనాల ఫిట్‌నెస్ తనిఖీలను పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే 12 ప్రాంతాల్లో డ్రైవింగ్ లైసెన్స్ పరీక్షలను ఆధునికీకరించామని చెప్పారు. ఆటో, టాక్సీ, మాక్సీ క్యాబ్ డ్రైవర్లకు అమలు చేస్తున్న ఆటో డ్రైవర్ సేవా పథకం ద్వారా 2025-26లో 2.9 లక్షల మందికి రూ.436 కోట్ల ఆర్థిక సహాయం అందించామని వెల్లడించారు. కొత్త ఎలక్ట్రిక్ వాహనాలకు 5 సంవత్సరాల పన్ను మినహాయింపు, గ్రీన్ టాక్స్ తగ్గింపు వంటి నిర్ణయాలు వాహనదారులకు పెద్ద ఊరటనిచ్చాయని అన్నారు. రవాణా శాఖ ఆదాయం 2025-26లో రూ.5,050.35 కోట్లకు చేరగా, వాహన విక్రయాలు 9.81 లక్షలకు పెరిగి గణనీయమైన వృద్ధి నమోదు చేశాయని తెలిపారు. త్వరలో ఋణ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అన్ని వాణిజ్య వాహనాల ట్రాకింగ్‌ను 24 గంటల పాటు పర్యవేక్షించే విధానం అమలులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని మంత్రి తెలిపారు. నైట్ అవుట్ అలవెన్స్, జీవితకాల జూనియర్ వైద్య సేవలు, 1,780 కారుణ్య నియామకాలు, ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, పదోన్నతులు, గ్రాట్యుటీ చెల్లింపులు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినట్లు పేర్కొన్నారు. రవాణా శాఖలు సాధించిన డిజిటల్ సంస్కరణలు, ఇంధన సామర్థ్యం, లాజిస్టిక్స్ సేవలు, ఉద్యోగుల సంక్షేమం, డిజిటల్ చెల్లింపులు, వాహన ట్రాకింగ్ వ్యవస్థలకుగాను జాతీయ స్థాయిలో ఎక్సలెన్స్ అవార్డులు, స్కోచ్ అవార్డుల పలు ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలకు మరింత నాణ్యమైన, సురక్షితమైన, పర్యావరణ హితమైన, సాంకేతికంగా ఆధునిక రవాణా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, రాబోయే రోజుల్లో రవాణా శాఖలను దేశంలోనే ఆదర్శవంతమైన సంస్థలుగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మంత్రి వెంట ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ , ఆర్టీసీ కమిషనర్, ఆర్టీసీ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## ఆర్కే వ్యాలీలో ఆర్జీయూకేటీ ఒంగోలు క్యాంపస్ యూజీ-2026 ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రారంభం

### - విద్యార్థుల భవిష్యత్‌కు బాధ్యత మాదే

### - డైరెక్టర్ జి. విజయ్ ప్రకాష్



ప్రజాభూమి, వేంపల్లె ఆర్జీయూకేటీ ఒంగోలు క్యాంపస్ యూజీ-2026 ప్రవేశాల కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని సోమవారం ఆర్కే వ్యాలీ క్యాంపస్ కేంద్ర గ్రంథాలయంలో డైరెక్టర్ ప్రొ. జి. విజయ్ ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఒంగోలు క్యాంపస్‌లో సీట్లు



సాధించిన విద్యార్థులను అభినందించారు. డైరెక్టర్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ ఒంగోలు క్యాంపస్‌కు చెందిన విద్యార్థులకు పీయూసీ-1, పీయూసీ-2 తరగతులను ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లో నిర్వహిస్తామని తెలిపారు. ప్రవేశం పొందిన విద్యార్థుల బాధ్యత వారు ఇక్కడ చదువుతున్నంతకాలం తమదేనని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. ప్రముఖ సంస్థల్లో విద్యనభ్యసించి, సుదీర్ఘ అనుభవం కలిగిన అర్హత గల అధ్యాపకుల ద్వారా విద్యాబోధన అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఇక్కడి అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలను చేరుకుని అధ్యాపకులకు, కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ఒంగోలు క్యాంపస్‌లో సీటు పొందిన మొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రవేశాల కౌన్సెలింగ్‌కు హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు 500 మంది విద్యార్థులను కౌన్సెలింగ్‌కు పిలవగా, 406 మంది హాజరై ప్రవేశాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఆర్కే వ్యాలీ, ఒంగోలు క్యాంపస్‌ల పరిపాలనాధికారులు డాక్టర్ పి. రవి కుమార్, ఎస్. చంద్రశేఖర్, విద్యా విభాగ డీన్లు డి. రమేష్ కైలాష్, ఎం. రూపస్ కుమార్, విద్యార్థి సంక్షేమ విభాగ డీన్ డాక్టర్ జి. వెంకటేష్, సహాయ డీన్లు రాఘవ రెడ్డి, నవీన్, ఉదయశ్రీ, హుస్సేన్, తిలక్, భద్రతా అధికారి శరవణ కుమార్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు బి. లింగమూర్తి, జ్ఞానవెంకట్, ఐటీ ఇన్‌ఫ్రా కోఆర్డినేటర్ సంతోష్, పి ఆర్ ఓ డాక్టర్ తిరుపతి రెడ్డి, సంక్షేమ అధికారులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఐ నాగరాజును అరెస్టు చేయకపోవడం దారుణం

### - పోలీస్ కమిషనర్‌ను సస్పెండ్ చేస్తేనే విచారణ ముందుకు
### - లోపభూయిష్టంగా సీఐ నాగరాజుపై ఎఫ్ఐఆర్
### - సాయికృష్ణను మార్కాపురం నుంచి తెచ్చింది టాస్క్ ఫోర్స్
### - ఎవరి టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆ పని చేశారు?
### - ఎన్‌బీడబ్ల్యూ ఉంటే కోర్టులో ఎందుకు హాజరుపర్చలేదు?
### : అంబటి రాంబాబు

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి: విజయవాడ పోలీసుల చేతిలో చనిపోయిన గాదె సాయికృష్ణ కేసులో వాస్తవాలు బయటికి రావాలంటే పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబును సస్పెండ్ చేయాలని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని వైయస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చ్యేశారు. అసలు సాయికృష్ణను తీసుకురావాలని టాస్క్ ఫోర్స్ పోలీసులను మార్కాపురం పంపింది ఎవరో తేల్చాలని ఆయన కోరారు. ఈ కేసులో నాగరాజుతో పాటు చాలా మంది పెద్దల పాత్ర ఉందని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన అంబటి రాంబాబు అన్నారు. ప్రెస్ మీట్లో అంబటి రాంబాబు ఇంకేమన్నారంటే..: విజయవాడలో గాదె సాయికృష్ణ లాకప్ డెత్, అలాగే పోలీసుల వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకున్న క్రాంతికుమార్ ఘటనలు కలకలం రేపుతున్నాయి. రక్షించాల్సిన పోలీసు స్టేషన్‌లోనే నేరస్తులుగా ముద్ర వేసి భక్షించే కార్యక్రమం చేయడం చాలా దురదృష్టకరం. చిత్రమేమిటంటే.. కొట్టారు, చంపేశారు. ఇక్కడ ఉద్దేశం ఏంటనేది దర్యాప్తులో తేలాలి. సాక్ష్యాధారాలు లేకుండా డెడ్ బాడీని బూడిద చేశారనే ఆరోపణ. ఇలా బహుశా దేశ చరిత్రలోనే ఎక్కడా జరిగి ఉండదనేది నా అభిప్రాయం. మన రాష్ట్రంలో చట్టబద్ధమైన పాలన జరుగుతుందా లేక భీతావహ పాలన జరుగుతుందా అనే అనుమానం కలుగుతోంది. రాష్ట్ర రాజధాని విజయవాడలో నడిబొడ్డున ఇంత దారుణమైన ఘటన జరిగితే 45 రోజుల వరకూ ఎవరూ మాట్లాడింది లేదు. సాయికృష్ణను మార్కాపురం నుంచి తీసుకొచ్చాక మే 23న చనిపోతే, 24న దహనం చేశారనే సమాచారం ఉంది. ఇందులో వాస్తవం ఏమిటన్నది చెప్పాల్సింది పోలీసులే. కానీ, కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకూ అందరూ నోటికి ప్లాస్టర్ వేసుకున్నారు. కృష్ణలంక సీఐ నాగరాజుపై కేసు నమోదు చేశారు. కానీ, ఆ ఎఫ్ఐఆర్ చూస్తే ఆయనకు సహాయం చేసేందుకే లోపభూయిష్టంగా తయారు చేసినట్లు కనిపిస్తోంది. సాయికృష్ణను మార్కాపురం వెళ్లి తీసుకొచ్చింది టాస్క్ ఫోర్స్ పోలీసులు. అక్కడ నాగరాజు పాత్ర లేదు. టాస్క్‌ఫోర్స్ నేరుగా కమిషనర్ ఆధ్వర్యంలో ఉంటుంది. కమిషనర్ ఆదేశాలు లేకుండా టాస్క్ ఫోర్స్ ఒక్క అడుగు కూడా ముందుకు వేయదు. కమిషనర్ ఆదేశాలు లేకుండా, సాయికృష్ణను టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీసుకొస్తే వాళ్లు క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడినట్లే. అంటే కమిషనర్ ప్రమేయంతోనే సాయికృష్ణను తీసుకొచ్చారు. కొత్తగా ఏదైనా నేరారోపణ అతనిపై ఉందా లేక నాన్ బెయిలబుల్ వారెంట్ ఉందా? అతనిపై కేవలం 2 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. కాబట్టి నాన్ బెయిలబుల్ వారెంట్ ఇచ్చారంటున్నారు. అప్పుడు సాయికృష్ణను తీసుకొచ్చిన 24 గంటల్లో కోర్టులో హాజరుపర్చాలి. అసలు అరెస్టు మెమో ఏమైనా ఉందా? కుటుంబానికి సమాచారం ఇచ్చారా? వైద్య పరీక్షలు చేయించారా? కోర్టు ముందు హాజరు పర్చారా?. అంటే ఏమీ లేదు. అసలు సాయికృష్ణను టాస్క్‌ఫోర్స్ పోలీసులు మార్కాపురం నుంచి ఎందుకు తీసుకొచ్చారు? కృష్ణలంక పోలీసులకు ఎందుకు అప్పగించారు? ఆ తర్వాత ఏం జరిగింది? వీటన్నింటికీ విజయవాడ సిటీ కమిషనర్ (సీపీ) బదులివ్వాలి. కానీ, ఆయన నోరు విప్పకుండా ఇష్టారాజ్యంగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.మాకున్న సమాచారం మేరకు సాయికృష్ణ ఘటనకు బాధ్యత వహించాల్సింది విజయవాడ పోలీసు కమిషనరే. నాగరాజుపై ఆరోపణలు ఆ తర్వాత. నాగరాజు ఒక్కడే కాదు, అనేక మంది ఈ కేసులో జోక్యం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో నాగరాజును తప్పించే ప్రయత్నం జరుగుతోంది. నాగరాజుపై కానీ, కమిషనర్ పైనా మాకు ఎలాంటి కోపం లేదు. ఓ వ్యక్తిని చంపి మొత్తం వ్యవస్థను నాశనం చేస్తున్నారు. ఇందులో వాస్తవాలు నిగ్గు తేలకపోతే వ్యవస్థలు ప్రమాదంలో పడతాయి. విజయవాడ పోలీసు స్టేషన్లో చట్టాలు అమలు కాకుండా వ్యక్తుల్ని భక్షించే కార్యక్రమం జరుగుతోంది. కాబట్టి మార్కాపురం నుంచి సాయికృష్ణను తెచ్చిన టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఎవరో బయటపెట్టాలి. కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేయాలి. ఆయన ప్రోద్బలంతోనే టాస్క్ ఫోర్స్ మార్కాపురం వెళ్లి తెచ్చింది కాబట్టి, ఆయన్ను సస్పెండ్ చేసి విచారిస్తే తప్ప వాస్తవాలు బయటికి రావు.

మరోవైపు పవన్ కళ్యాణ్ ఎందుకు ఈ కేసుల మీద ద్వంద వైఖరి ప్రదర్శిస్తున్నారు?. ఓవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు సాయికృష్ణ కుటుంబాన్ని పిలిపించుకుని న్యాయం చేస్తామని హామీ ఇస్తారు. మరోవైపు పవన్‌కళ్యాణ్ మాత్రం, సాయికృష్ణ క్రిమినల్ అని, అతను చనిపోతే స్పందించాలా? అని అంటున్నారు. అంటే, సీఎం, డిప్యూటీ సీఎం మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ ఏర్పడిందా? లేక ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నాయా? ఏదేమైనా పవన్‌కళ్యాణ్ వైఖరి చాలా దురదృష్టకరమని అంబటి రాంబాబు అన్నారు.

# ప్రజాభూమి

జనరల్

మంగళవారం, జూన్ 23, 2026 12





ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన మంత్రి కొల్లు రవీంద్ర

# ప్రజలకు చేరువగా పాలన..

## సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రజల నుంచి అందిన వినతులను సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.సోమవారం మధ్యాహ్నం మంత్రి మచిలీపట్నం నగరంలోని బృందావన్ థియేటర్ పక్కన ఉన్న తన క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక – ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీదారులు చెప్పిన సమస్యలను ఓపికగా ఆలకించిన మంత్రి వాటి పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి వారం గ్రీవెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ, సంక్షేమం, పింఛన్లు, గృహ స్థలాలు, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార చర్యలు చేపడుతున్నామని చెప్పారు.మచిలీపట్నం నియోజకవర్గంలో ఈ రోజు నిర్వహించిన ప్రజా దర్బార్‌లో 36 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. అందిన ప్రతి అర్జీని సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారానికి చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. గత వారం అందిన 24 అర్జీలలో స్థానిక పరిధిలో ఉన్న ఎక్కువ శాతం సమస్యలను పరిష్కరించామని చెప్పారు.ఇప్పటి వరకు మచిలీపట్నం నియోజకవర్గంలో మొత్తం 423 అర్జీలు అందగా, వాటిలో 329 సమస్యలను పరిష్కరించినట్లు మంత్రి వెల్లడించారు. గృహ స్థలాలు, పింఛన్లు వంటి అంశాలకు సంబంధించిన కొన్ని అర్జీలు విధివిధానాల ప్రకారం భవిష్యత్తులో పరిష్కరించబడతాయని తెలిపారు.ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయి పార్టీ కార్యాలయంలో కూడా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సంబంధిత శాఖల ద్వారా పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. పింఛన్ల పంపిణీ, రేషన్ సేవలు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాల అమలుతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్జీలలో కొన్ని: మచిలీపట్నం 17వ వార్డు, చెమ్మనగిరిపేట నివాసి, టి. సుధాకర్, ఆస్తి పన్నుకు సంబంధించి వినతిపత్రం సమ ర్పించారు. తన ఇంటిలో మూడు గదులు నివాస అవసరాలకు, ఒక గది మాత్రమే దుకా ణంగా వినియోగిస్తున్నప్పటికీ, మున్సిపల్ ఆస్తి పన్ను రికార్డుల్లో మూడు గదులు దుకాణా లుగా, ఒక గది నివాసంగా నమోదు చేయబడినట్లు పేర్కొన్నారు. దీనివల్ల అధిక ఆస్తి పన్ను విధించబడుతోందని తెలిపారు. అందు వల్ల సంబంధిత అధికారులు స్థల పరిశీలన నిర్వ హించి, వాస్తవ పరిస్థితులను నిర్ధారించి, అవసరమైతే ఆస్తి పన్ను రికార్డులను సవరించి తగిన చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిని కోరారు.* 6వ డివిజన్ పరిధిలోని ఎస్జీవో కాలనీలో పలు చోట్ల వీధి విద్యుత్ దీపాలు సరిగా పనిచేయడం లేదని, వర్షాకాలంలో తగిన వెలుతురు లేకపో వడం వల్ల స్థానిక ప్రజలు రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుపుతూ, పనిచేయని విద్యుత్ దీపాలను మరమ్మతులు చేయించి, అవసరమైన చోట్ల నిర్వహణ చర్యలు చేపట్టాలని కోరుతూ ఆరవ డివిజన్ పార్టీ ఇంచార్జ్ ఐ దిలీప్ కుమార్ అర్జీ సమర్పించారు.కార్యక్రమంలో మచిలీపట్నం నియోజకవర్గ ప్రత్యేక అధికారి మార్కెటింగ్ ఏడి నిత్యానంద్, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), రాష్ట్ర మైనారిటీ డైరెక్టర్ హసీం బేగ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు సుబ్రహ్మణ్యం, పిప్పళ్ల వెంకట కాంతారావు, అక్కుమహంతి రాజా, మధు, తలారి సోమశేఖర్, కే సుశీల తదితర నాయకులు పాల్గొన్నారు.



## స్కోచ్ అవార్డుతో ఇగ్నైట్‌కు కొత్త వెలుగు

**- టీమ్ ఎన్‌టీఆర్ జిల్లా కృషివల్లే జాతీయస్థాయి గుర్తింపు**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

టీమ్ ఎన్‌టీఆర్ జిల్లా కృషివల్లే ఇగ్నైట్ సెల్‌కు స్కోచ్ అవార్డుతో జాతీయస్థాయి గుర్తింపు లభించిందని.. ఇదే స్ఫూర్తితో వినూత్న కార్యాచరణతో స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.తాజాగా న్యూఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ తరఫున జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు పాల్గొని అవార్డును స్వీకరించారు. ఈ అవార్డును సోమవారం కలెక్టర్ లక్ష్మీశకు అందజేసిన సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ, జిల్లాస్థాయి అధికారులు కలెక్టర్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర @ 2047 దార్శనిక ప్రణాళికకు అనుగుణంగా దశల వారీగా లక్ష్యాలను చేరుకునేందుకు జిల్లాస్థాయిలో ఇగ్నైట్ (Information for Growth through Nurturing Income generating Innovation, Technology and Encouraging Entrepreneurs) సెల్ పేరుతో వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించామని.. కలెక్టరేట్, ఆకాంక్షిత బ్లాకులు పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయాల ప్రాంగణాల్లో రోజుకో డిపార్టుమెంట్ ఇగ్నైట్ సెల్‌ను ఏర్పాటు చేసి.. ఆయా శాఖల పరిధిలోని పథకాలు, కార్యక్రమాలపై ప్రజలు, సందర్శకులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సందేహాలను నివృత్తి చేయడంతో పాటు ఆర్థికంగా, సాంకేతికంగా, మార్కెటింగ్ పరంగా అవసరమైన సహాయసహకారాలు అందిస్తున్నామని.. అభివృద్ధి, సంక్షేమాన్ని చివరిమైలు వరకు చేరవచేసేందుకు, వినూత్న ఆలోచనలను ప్రోత్సహించేందుకు ఇగ్నైట్ సెల్ ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నారంటూ అభినందనలు తెలిపారు. వినూత్న కార్యాచరణకు లభించే ఇలాంటి అవార్డులు కొత్త శక్తిని ఇస్తూ మరింత ఉత్సాహంగా పనిచేసేందుకు ప్రోత్సహిస్తాయని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విశ్వ మానవ అధికార పరిషత్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మహిళా విభాగం అధ్యక్షురాలు వి మానసవీణ



ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా కరకంబాడి జం జం రెస్టారెంట్ లో నేషనల్ కన్స్యూమర్ రైట్స్ అండ్ యాంటీ క్రైమ్ బ్యూరో మరియు వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిర్వహించిన అవగాహన సదస్సు సమావేశంలో పాల్గొని హక్కులపై అవగాహన కల్పించిన ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మస్తాన్ సాహెబ్ మరియు ఈ యొక్క సమావేశానికి హాజరైన సంస్థ సభ్యులు ఆంధ్ర రాష్ట్ర మైనారిటీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ జుల్ఫికర్. ఆంధ్ర రాష్ట్ర కార్యదర్శి షేక్ షహన్షా. ఆంధ్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు. ఆంధ్ర రాష్ట్ర యాంటీ కరప్షన్ సెల్ ఉపాధ్యక్షుడు నజీర్ ఖాన్. తిరుపతి జిల్లా అధ్యక్షుడు షేక్ మహమ్మద్ అబ్దుల్ కలాం. తిరుపతి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వి మానసవీణ. శ్రీకాళహస్తి సిటీ అధ్యక్షుడు శివ విష్ణు కుమార్ గార్లు పాల్గొని ఈ యొక్క ప్రోగ్రామ్ ని విజయవంతం చేయడం జరిగినది మానసవీణ మాట్లాడుతూ ప్రతి మానవుడు వారి యొక్క హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ వారి వారి యొక్క హక్కులను కాపాడుకునే విధంగా సమాజంలో ఎదగాలని ఇతర హక్కులను కాలరాసే వారిపై గళం ఎత్తడానికి పోరాడడానికి వారు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు.

## నిర్ణీత ధరకే ఎరువులు అమ్మాలి

ప్రజాభూమి ప్రతినిధి, శ్రీకాళహస్తి టౌన్

నిర్ణీత ధరకే ఎరువులను అమ్మాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అంగేరి పుల్లయ్య డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం బసవయ్యపాలెం చెక్ పోస్టు వద్ద ఉన్న ఓ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. ఎరువులు, పురుగుమందుల ధరల పట్టిక లేకపోవడంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా నాగరాజు అనే రైతు వద్ద 5 డీఏపీ బ్యాగులకు రూ.3500 అదనంగా వసూలు చేయడంపై డీలరును గట్టిగా నిలదీశారు. సదరు డీలరు నుంచి అదనంగా తీసుకున్న సొమ్మును రైతుకు తిరిగి ఇప్పించారు. అదేవిధంగా ఆ దుకాణంలో అధిక ధరలకు ఎరువులు కొన్న ప్రతి రైతుకు అదనపు సొమ్మును తిరిగి ఇచ్చేస్తామని డీలర్ హామీ ఇచ్చారు. అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ దేశానికి అన్నం పెడుతున్న రైతులను అధిక ధరల మాటున ధగా చేయడం తగదన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడటం వల్లే డీలర్లు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రతి డీలర్ షాపు వద్ద ధరల పట్టిక ఉండాల్సిందేనని డిమాండ్ . లేకుంటే రైతుల పక్షాన ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. రైతు సంఘం నాయకులు పెనగడం గురవయ్య, చుట్టు గురవయ్య తదితరులు పాల్గొన్నారు.





## సైకిల్ పై కలెక్టర్.. అధికారులు ప్రజలకు ఆదర్శం

**పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపు పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (నీకోసం) కార్యక్రమానికి కలెక్టర్ వారి బంగ్లా నుండి కలెక్టరేట్ వరకు సైకిల్ పై వచ్చిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

మచిలీపట్నం,ప్రజాభూమి ప్రతినిధి



## తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ -ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి ప్రతినిధి చంద్రగిరి

చంద్రగిరి మండలం రాయలపురం గ్రామానికి చెందిన మన కార్యకర్త ఎం. చంద్ర ప్రమాదంలో అకాల మరణం తర్వాత వారి కుటుంబాన్ని ఆదుకుంది .పార్టీ కష్ట కాలంలో ఆయన చేసిన సేవలను పార్టీ ఎన్నటికీ మరువదు... ఆయన మరణం తర్వాత వారి సతీమణి ఎం. రాణి కి కార్యకర్తల సంక్షేమ విభాగం నుండి ఐదు లక్షల రూపాయల చెక్కును పంపిన నారా చంద్రబాబునాయుడు , నారా లోకేష్ . తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకి ప్రమాద బీమా సొమ్ము వారి కుటుంబానికి ఆసరాగా నిలుస్తుందని ఆశిస్తున్న ... పార్టీ ఎల్లవేళలా మన పార్టీ, నాయకులు కూడా అందుబాటులో ఉంటారుఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## యూరియా సరఫరాకు పటిష్ట కార్యాచరణ

**- క్షేత్రస్థాయిలో ప్రణాళికల అమలు పక్కాగా ఉండాలి- ఏ ఒక్క రైతుకూ ఇబ్బంది ఎదురుకాకూడదు- ఎరువుల వినియోగం, ఏపీ ఎయిమ్స్ యాప్‌పై అవగాహన కల్పించండి**

**- ఏ సమస్య ఉన్నా కాల్ టు కలెక్టర్ 91549 70454 - ఖరీఫ్ ఎరువుల సరఫరాపై సమీక్షా సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా సహా అన్ని రకాల ఎరువుల సరఫరాకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని, ఏ ఒక్క రైతుకు ఇబ్బంది ఎదురుకాకూడదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు. కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన సోమవారం కలెక్టరేట్‌లో ఖరీఫ్ యూరియా, ఇతర ఎరువుల సరఫరాపై జరిగిన సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ, వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, రెవె న్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ యూరియా, ఇతర ఎరువుల శాస్త్రీయ సమతుల్య వినియోగంతో పాటు ఏపీ ఎయిమ్స్ యాప్, పంట వైవిధ్యం, నానో ఎరువులు, డ్రోన్ స్ప్రేయింగ్ తదితరాలపై ఇంటింటి సందర్శనల ద్వారా అవగా హన కల్పిం చాలన్నారు. ప్రతి పీఏసీఎస్ వద్ద తాగునీరు, టెంట్, కుర్చీలు వంటి ప్రాథమిక అవస రాలు క ల్పించాలని సూచించారు. ఎరువుల సరఫరా, పంపిణీ లేదా ఇతర వ్యవసాయ సంబంధిత సమస్యలు ఎదురైన సందర్భంలో రైతులు కాల్ టు కలెక్టర్ నంబర్ 91549 70454కు సంప్రదించి తమ సమస్యలను తెలియజేయవచ్చన్నారు. ఈ నంబరును అన్ని ఎరువుల దుకాణాల వద్ద తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. ప్రభుత్వం రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా అన్ని చర్యలు చేపడుతోందని, ఖరీఫ్ సాగు విజయవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. గ్రామాల వారీగా, పంటలు వారీగా డిమాండ్, అందుబాటులో ఉన్న పీఏసీఎస్‌లు, వాటి మధ్య దూరం, గతంలో ఎదురైన సమస్యలు వీటన్నింటినీ విశ్లేషించుకొని సూక్ష్మ ప్రణాళికల ద్వారా సీజన్ మొత్తానికి సిద్ధంగా ఉండాలన్నారు. అవసరం మేరకు రైతు సేవా కేంద్రాల వద్ద కూడా ఎరువులను అందుబాటులో ఉంచాలని, సబ్ డిపోల ఏర్పాటుపైనా కసరత్తు చేయాలని ఆదేశించారు. ఎరువులు పక్కదారి అనే మాట రాకూడదని.. చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, ప్రత్యేక బృందాలు నిరంతర పర్యవేక్షణ చేయాలని.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సీజన్‌ను విజయవంతంగా పూర్తిచేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, సహకార అధికారి అజిత కుమారి, మార్క్‌ఫెడ్ డీఎం కె.నాగమల్లిక, వ్యవసాయ శాఖ ఏడీలు తదితరులు నేరుగా హాజరుకాగా ఆర్‌డీవోలు, మండల వ్యవసాయ అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

## ఇది వైయస్ఆర్‌సీపీపై జరిగిన దాడిగానే భావిస్తున్నాం: ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:

డీఎస్సీ-2025లో జరిగిన అక్రమాలు, అవినీతిని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి బయటపెట్టినందుకే ఆయనకు చెందిన విద్యాసంస్థలపై ప్రభుత్వం తనిఖీల పేరుతో కక్షసాధింపు చర్యలకు దిగింది. రాష్ట్రంలో వందలాది జూనియర్ కాలేజీలు ఉన్నప్పటికీ, కేవలం చంద్రశేఖర్‌రెడ్డికి సంబంధించిన కాలేజీలనే టార్గెట్ చేయడం వెనుక రాజకీయ ఉద్దేశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అందుకే వైయస్ఆర్‌సీపీకి చెందిన 18 మంది ఎమ్మెల్సీలు వైయస్ జగన్ ఆదేశాలతో నెల్లూరుకు వచ్చి సంఘీభావం ప్రకటించాం. ఇది ఒక్క చంద్రశేఖర్‌రెడ్డిపై జరిగిన దాడి కాదు.. వైయస్ఆర్‌సీపీపై జరిగిన దాడిగానే భావిస్తు న్నాం. వైయస్ఆర్‌సీపీ పాలనలో ఏనాడూ విద్యా సంస్థలపై కక్షసాధింపు చర్యలు జరగలేదు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కొత్త సంప్రదాయానికి తెరలేపింది. విద్యాసంస్థలపై దాడులు, కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తే మేం వెనక్కి తగ్గం. చంద్రశేఖర్‌రెడ్డి విద్యాసంస్థలపై జరుగు తున్న వేధింపులకు వ్యతిరేకంగా నె రులో ప్రారంభమైన ఈ ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా మారుస్తాం. రాజకీ యంగా ఎదుర్కొనే ధైర్యం ఉంటే చంద్రబాబు, లోకేష్ ప్రజల ముం దుకు రావాలి. కేసులు, దాడులతో వైయస్ఆర్ సీపీని భయపెట్టలేరు అని లేళ్ల అప్పిరెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి విద్యాసంస్థల పైనే ప్రభుత్వం ఎందుకు దాడులు చేస్తోంది? డీఎస్సీ-2025లో జరిగిన అవకతవకలను ప్రశ్నించినందుకే ఆయన కాలేజీలను లక్ష్యంగా చేసుకోవడం రాజకీయ కక్షసాధింపునకు నిదర్శనం. ప్రభుత్వం తప్పు చేయకపోతే డీఎస్సీ అంశంపై సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతోంది? మేం లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధా నం చెప్పకుండా వ్యక్తిగత దాడులకు పాల్పడటం సరికాదు. చట్టసభల్లోనూ, ప్రజాక్షేత్రంలోనూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను వైయస్ఆర్‌సీపీ ప్రశ్నిస్తుండటంతో డైవర్షన్ రాజకీయాల్లో భాగం గానే వ్యక్తిగత వేధింపులకు దిగుతున్నారు. మంత్రి నారా లోకేష్‌తో పాటు ప్రభుత్వ పెద్దలు ఇటువంటి చర్యలను వెంటనే మానుకోవాలి. డీఎస్సీ నియామకాలపై వచ్చిన ఆరోపణలకు సమా ధానం చెప్పడంతో పాటు సీబీఐ దర్యాప్తుకు ఆదే శాలు ఇవ్వాలి. ఎమ్మెల్సీ చంద్రశేఖరరెడ్డికి వైయ స్ఆర్‌సీపీ పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుంది అని వరుదు కళ్యాణి స్పష్టం చేశారు.కందుకూరు నియోజకవర్గంలోని కరెడు పంచాయతీలో ఓ మహిళకు డీఎస్సీలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ.15 లక్షలు వసూలు చేశారు. ఇందుకు సంబంధించిన బ్యాంకు స్టేట్ మెంట్లు కూడా తమ వద్ద ఉన్నాయి. ఈ వ్యవ హారంపై ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసు కోలేదు. డీఎస్సీ నియా మకాల పేరుతో నిరుద్యోగులను మోసం చేసి, టీచర్ పోస్టులను విక్రయించిన వాస్తవాలను తాము ఆధారాలతో బయటపెడుతుంటే, వాటికి సమాధా నం చెప్పకుండా తమపై వ్యక్తిగత దాడులు చేస్తున్నారు. ప్రశ్నించిన వారిని మానసికంగా, ఆర్థికంగా దెబ్బతీయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. నియామకాల్లో అవకతవకలు, పేపర్ లీకుల వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు నైతిక బాధ్యత వహించాలి. నిజంగా చిత్తశుద్ధి ఉంటే నారాయణ విద్యాసంస్థలపై కూడా తనిఖీలు నిర్వహించాలి. ఆ సంస్థల్లో నిబంధనల అమలుపై సమగ్ర విచారణ జరిపితే అనేక విషయాలు బయటపడతాయి. ప్రభుత్వ వైఫల్యా లను ఎత్తిచూపిన వారిపై కక్షసాధింపు చర్యలు కొనసాగితే తగిన రాజకీయ ప్రతిస్పందన తప్పదని మాధవరావు హెచ్చరించారు.ప్రభుత్వాన్ని ప్రశ్నిం చే గొంతులను అణచివేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. శాసన మండలిలో ప్రభుత్వ విధానాలు, డీఎస్సీ–2025 నియామకాలపై ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి ప్రశ్నలు లేవనెత్తినందుకే ఆయనకు చెందిన విద్యాసంస్థలపై తనిఖీల పేరుతో వేధింపులు చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలపై మాట్లాడితే రాజకీయ కక్షతో దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ఇలాంటి దాడులు, బెదిరింపులకు మేము భయపడే ప్రసక్తే లేదన్నారు.


Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

ప్రజాభూమి

జనరల్ 13

మంగళవారం 23, జూన్ 2026

## 23న భూగర్భ జలాలు నిర్వహణ రీఛార్జి అనే అంశంపై శిక్షణ

ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లాలో "లోతైన భూగర్భ జల మట్టాలు గల ప్రాంతములో సుస్థిరమైన భూగర్భ జలాల నిర్వహణ, రీఛార్జ్ పద్ధతులు" అనే అంశం పైన ఏలూరులో ఒకరోజు శిక్షణ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు ఏలూరు జిల్లా గ్రౌండ్ వాటర్ అండ్ వాటర్ ఆడిట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ పి.కోదండరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని రాజీవ్ గాంధీ నేషనల్ గ్రౌండ్ వాటర్ డ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, రాయపూర్ తరుపున కేంద్రీయ భూగర్భజలబోర్డు వారు నిర్వహిస్తారన్నారు. ఈనెల 23వ తేదీ ఉదయం 10 గంటలకు ఏలూరు కలెక్టరేట్‌లోని గోదావరి మీటింగ్ హాల్‌లో శిక్షణా కార్యక్రమం జరుగుతుందని, కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ముఖ్యఅతిధిగా పాల్గొంటారన్నారు. దక్షిణ క్షేత్రము సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు ప్రాంతీయ సంచాలకులు ఎన్. జ్యోతి కుమార్, సిజిడబ్ల్యుబి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ యూనిట్ ఆఫీస్ సైంటిస్ట్-సి మరియు ఆఫీసర్ ఇన్ ఛార్జ్ డాక్టర్. సుచేతన బిస్వాస్, గ్రౌండ్ వాటర్, వాటర్ ఆడిట్‌డిపార్ట్మెంట్ డైరెక్టర్ కే. శాస్త్రి, జాయింట్ డైరెక్టర్ ఎన్.శ్రీనివాస్, వ్యవసాయ, ఉద్యానవనాలు, డ్వామా, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్, అధికారులు పాల్గొంటారన్నారు. ఏలూరు జిల్లాలో భూగర్భ జల వనరులు, హైడ్రోలాజికల్ వ్యవస్థల గురించి అవగాహనా, భూగర్భజలాల అభివృద్ధి, నిర్వహణ మరియు వాన నీటి సంచయనము, వ్యర్ధ జలాల రీసైక్లింగ్ అండ్ రీయూజ్ తదితర అంశాలపైనా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. డిపార్ట్మెంట్ అఫ్ అగ్రికల్చర్, భూగర్భ జలశాఖ డిపార్ట్మెంట్ అఫ్ హార్టికల్చర్ జిల్లా శాఖల నుండి అభ్యర్థులు ఈ శిక్షణ కార్యక్రమము లో పాల్గొంటారన్నారు.

# పోలవరం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి పార్ధసారథి సమీక్ష

ప్రజాభూమి - బుట్టాయిగూడెం



పోలవరం నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలపై కె.ఆర్.పురం ఐటిడిఏలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర మంత్రి పార్థసారథి సోమవారం బుట్టాయగూడెం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ కార్యాలయంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతి, వివిధ శాఖల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలు, పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ముందుగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి ఒక్కో శాఖ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, విద్య, వైద్యం, వ్యవసాయం, ఉద్యానవనం, గిరిజన సంక్షేమం, విద్యుత్, రహదారులు మరియు భవనాల శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, గృహ నిర్మాణ శాఖ తదితర శాఖల అధికారులు తమ శాఖల పనుల పురోగతిని వివరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల స్థితిగతులను మంత్రి, ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమయ్యాయని, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని ఆదేశించారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధే తమ ప్రధాన ధ్యేయమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల అభివృద్ధి, విద్యా మరియు వైద్య సేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను గుర్తించి సంబంధిత అధికారుల ద్వారా తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా పూర్తి కావాలని, ప్రభుత్వ నిధులను సమర్ధవంతంగా వినియోగించి ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనాలు చేకూరే విధంగా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. శాఖల మధ్య సమన్వయం పెంచుకుని పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో అధికారులు తమ శాఖలకు సంబంధించిన సమస్యలు, అవసరాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను మంత్రి మరియు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై స్పందించిన మంత్రి, ఎమ్మెల్యే సంబంధిత అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో, ఆర్డీవో రమణ, ఏఎంసీ చైర్మన్ పొట్ట రామారావు, వివిధ శాఖల జిల్లా మరియు మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమైక్యతతోనే విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి



ప్రజాభూమి ప్రతినిధి - పెదవేగి

సమైక్యత తోనే విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి సాధ్యమని పెదవేగి మండల విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు దేవరపల్లి ప్రసాద్ పేర్కొన్నారు. ఏలూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం పిలుపు మేరకు పెదవేగి మండలం లోని గ్రామాలలో మండలనాయకులు పర్యటన కొనసాగిస్తూ పటిష్ఠమైన మండల సంఘాన్ని బలోపేతంచేస్తున్నారు ఇందులో భాగంగా పెదవేగి మండలం లోని.బిసింగవరం,అంకన్న గూడెం,పెదకడిమి, అమ్మ పాలెం, భోగాపురం,గ్రామాల్లో మండలసంఘ నాయకులు పర్యటించారు. ప్రతికుటుంబసమస్యల్ని నమోదు చేశారు. ఈపర్యటనలో మండల నాయకులు దేవరపల్లి ప్రసాద్,సుగంధం రాంబాబు,జయవరపు శ్రీనివాస్,తిప్పర్తి విరాట్,తిప్పర్తి సత్యన్నారాయణ,యలమర్తి ధర్మారావు, గంటల కామేశ్వరరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా అధ్యక్షులు దేవరపల్లి ప్రసాద్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అభివృద్ధికి సంఘమే శరణ్యమన్నారు ప్రతి కుటుంబం సంఘంలో భాగస్వామి కావాలన్నారు, జిల్లా సంఘం ఆదేశాలతో అభివృద్ధి కోసం సంఘటితంగా కృషి చెయ్యాలని కోరారు.

## మానవత్వాన్ని చాటుకున్న కలెక్టర్ వెట్రిసెల్వి



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

ఏలూరు,కలెక్టరేట్ గోదావరి సమావేశపు హాలులో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రజల నుండి వినతులను స్వీకరిస్తూ, వాటిని పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశిస్తూ బిజీ ఉన్న సమయంలో ఒక కదల లేని వృద్ధురాలు చేతిలో వినతి పత్రాన్ని చూసారు. అర్జీదారులు రద్దీ ఎక్కువగా ఉండడంతో తన వద్దకు వచ్చేందుకు ఇబ్బంది పడుతున్న ఆ వృద్ధురాలిని చూసిన వెంటనే స్టేజీ నుండి కలెక్టర్ హుటాహుటిన కిందకు వచ్చి ఆ వృద్ధురాలిని సమస్యను గురించి కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఉంగుటూరు మండలానికి చెందిన కొండేటి వెంకటలక్ష్మి తాను బీదరికంతో బాధపడుతున్నానని, తనకు రైస్ కార్డు మంజూరు చేయాలనీ, ట్రై సైకిల్ మంజూరు చేయాలనీ కోరారు. నిలువ నీడ లేదని, తనకు ఇల్లు మంజూరు చేయవలసిందిగా కలెక్టర్ ను కోరారు. దరఖాస్తును పరిశీలించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ స్థాయి వ్యక్తి స్వయంగా తన దగ్గరకు వచ్చి తన సమస్యను గురించి అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కారాన్ని చర్యలు తీసుకోవడం, కలెక్టర్ తన పట్ల చూపిన ఆప్యాయత, ఆదరాభిమానాలకు ఆ వృద్ధురాలు ఎంతో సంతోషానికి గురయ్యారు.


## లయన్స్ జిల్లా ప్రి క్యాబినెట్ సమావేశం నిర్వహణ

ప్రజాభూమి - ఏలూరు

న్యూ అశోక్ నగర్‌లోని కేకే అండ్ హెచ్ఎల్ కాంప్లెక్స్‌లో లయన్స్ జిల్లా ప్రి క్యాబినెట్ సమావేశం జిల్లా నూతన గవర్నర్ డాక్టర్ డి. సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే లయన్స్ సంవత్సరం నుంచి వినూత్న సేవా కార్యక్రమాల ద్వారా మానవాళికి మరింత చేరువ కావాలని, జిల్లా ప్రతినిధులు సేవలను విస్తరించి జిల్లాను అంతర్జాతీయ స్థాయిలో ముందంజలో నిలపాలని పిలుపునిచ్చారు. జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్‌వీవీఎస్ పాపారావునాయుడు మాట్లాడుతూ గత సంవత్సరంలాగే సేవా కార్యక్రమాలను మరింత ఉత్సాహంగా కొనసాగించాలని సూచించారు. సమావేశంలో వచ్చే సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్, జిల్లా లక్ష్యాలు, సేవా కార్యక్రమాల విస్తరణ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం జూలై 3 నుంచి 7 వరకు హాంకాంగ్‌లో జరిగే ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌కు హాజరుకానున్న గవర్నర్ డాక్టర్ సుబ్బారావు దంపతులను సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ పి. సుభాష్ బాబు, జిల్లా వైస్ గవర్నర్లు, పూర్వ గవర్నర్లు, జిల్లా క్యాబినెట్ సభ్యులు, అడ్మినిస్ట్రేటివ్ అధికారులు పాల్గొన్నారు.

## పారా లీగల్ వాలంటీర్లకు శిక్షణ

ప్రజాభూమి - ఏలూరు




రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీ ర్లకు సోమవారం ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి మాట్లాడుతూ, మారుతున్న చట్టాలు, విధివిధానాలపై అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లీగల్ ఎయిడ్ క్లినిక్‌లలో పనిచేసే వాలంటీర్లు కక్షిదారులకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు మధ్య వారధిగా పనిచేయాలని సూచించారు. ప్రతి రెండు, మూడు నెలలకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి : కలెక్టర్ కె. వెట్రిసెల్వి


ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా



ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అందిన అర్జీలను నిర్దేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ హాలులో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వారితో పాటు జాయింట్ కలెక్టర్ యు.జె. అభిషేక్ గౌడ, ఇంచార్జ్ డిఆర్ఓ ఎల్. దేవకీదేవి, ఏలూరు ఆర్డిఓ కె. లక్ష్మీప్రసన్న, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటిలు అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో అందిన ప్రతీ అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలన్నారు. ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా నాణ్యమైన పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లలో 307 అర్జీలు అందాయన్నారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ప్రజల నుండి అందిన అర్జీలకు సంబంధించి సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యకమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ ఎన్.వి. నాంచారయ్య, కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను త్వరితగతిన, పారదర్శకంగా పరిష్క రించడమే మా లక్ష్యం

### ఎస్పి కె. ప్రతాప్ శివ కిషోర్



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లోని కాన్ఫరెన్స్ మందిరంలో ప్రజల సమస్య ల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్,ఏఆర్ అదనపు ఎస్పీ జి. ముని రాజా తో కలిసి జిల్లా నలు మూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి నేరుగా అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం పూర్తి స్థాయిలో సాంకే తికతను జోడించి, పేపర్ లెస్ పద్ధతి లో పారదర్శక మైన ఆన్ లైన్ విధానంలో నిర్వహించినారు. జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమానికి ప్రజల నుండి 73 ఫిర్యాదులు అందాయి. వీటిలో ప్రధానంగా భూవివా దాలు కుటుంబ తగాదాలు ఆర్థిక మోసాలు ఎస్పీ ప్రతి ఒక్క ఫిర్యాదు దారుడితో స్వయంగా మాట్లాడి, సదరు ఫిర్యాదులపై చట్టప్రకారం తక్షణమే నిష్పక్ష పాతంగా విచారణ చేపట్టి, బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని, విచారణ నివేదికలను సకాలంలో సమర్పించాలని సంబంధిత పోలీస్ అధికారు లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ప్రజల కోసం ప్రత్యేక వెసులుబాట్లు ఎస్పీ సూచనలు దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు తమ సమస్యల కోసం జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి డబ్బు, సమయం వృథా చేసుకోకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ పలు కీలక వెసులుబాట్లను, ప్రత్యా మ్నాయ మార్గాలను వివరించారు. జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్ల ప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, బాధితు లకు త్వరితగతిన న్యాయం జరిగేలా పారదర్శకమైన సేవలు అందిస్తామని ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా శ్రీ సత్య సాయి సంఘం వారు ఫిర్యాదుల పరిష్కార వేదిక హాజరైన టువంటి ఫిర్యాదు దారులకు భోజన సదు పాయాలను కల్పించినారు.

## జిల్లా నిరుద్యోగ యువతకి ఉచిత శిక్షణ

ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఫీల్డ్ టెక్నీషియన్ కంప్యూటింగ్ మరియు పెరిఫెరల్స్ (కంప్యూటర్ హార్డ్వేర్) కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్థానిక డి. యల్.టి.సి సహాయ సంచాలకులు డీ.భూషణం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి కౌశల్ వికాశ్ యోజన క్రింద ఫీల్డ్ టెక్నీషియన్ కంప్యూటింగ్ మరియు పెరిఫెరల్స్ (కంప్యూటర్ హార్డ్వేర్) కోర్సులో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంటర్ ఆ పైన ఉత్తీర్ణులైన వారు 15 నుంచి 35 ఏళ్ల లోపు వారు అర్హులని, దరఖాస్తులను ఈనెల 30వ తేదీ లోగా సహాయ సంచాలకులు, డి.ఎస్.టి.సి., జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద, నరసింహరావుపేట, ఏలూరు వారి చిరునామాకు పంపాలన్నారు. వివరాలకు: 9493482414 నెంబర్ ను సంప్రతించవచ్చన్నారు.

## త్రైతారాధన పై ప్రచారం



ప్రజాభూమి ప్రతినిధి - పెదపాడు

ఏలూరు జిల్లా, పెదపాడు మండలంలోని వేంపాడు గ్రామంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక నూజివీడు కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. త్రైతారాధన ప్రత్యేకతను బోధించడం తదితర అంశాలను వివరించారు. భగవద్గీతలో పరమాత్మ నే సర్వ జీవ రాశులకు తండ్రి అని తెలియజేశారు. భగవద్గీత లోని పురుషోత్తమ ప్రాప్తి యోగం అధ్యాయం నందు 16 వ, 17 శ్లోకాల్లో క్షర పురుషుడు, అక్షర పురుషుడు, పురుషోత్తముడు అనే జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అనే మూడు ఆత్మలు ఉన్నాయి అని వివరించారు. బ్రహ్మయోగం, కర్మయోగం, భక్తియోగం అనే మూడు ధర్మాల గురించి తెలిపేదే త్రైతారాధన అని తెలిపారు. త్రైతారాధన తో ముక్తి అంటే ఏమిటో తెలుస్తుంది అన్నారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నూజివీడు కమిటీ అద్యక్షుడు, సభ్యులు పోలిమెట్ల అరుణ్ కుమార్, కోటేశ్వర రావు , శ్రీకాంత్ , అశోక్ , మోహన్ కుమార్, ధీరజ్ , విశ్రాంతమ్మ, మహాలక్ష్మిలు పాల్గొన్నారు.

## జూట్ కార్మికులకు నిరుద్యోగ భృతికై ఇఫ్టూ వినతి : సానుకూలంగా స్పందించిన ఈఎస్ఐసి రీజినల్ డైరెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా



శాశ్వతంగా మూసివేసిన ఏలూరు, కొత్తూరు జూట్ మిల్లుల కార్మికులకు ఈఎస్ఐసి ద్వారా రావాల్సిన నిరుద్యోగ భృతిని వెంటనే చెల్లించాలని కోరుతూ ఐ.ఎఫ్.టి.యు. ఆధ్వర్యంలో జూట్ కార్మికులు విజయవాడ వెళ్లి ఈఎస్ఐసి రీజినల్ డైరెక్టర్ ఎం. రామారావుకి వినతి పత్రం సమర్పించారు. జిల్లాలోనే అతిపెద్ద పరిశ్రమలైన ఏలూరులో గల శ్రీకృష్ణా జ్యూట్ మిల్లును ది. 3--3--2022న యాజమాన్యం అక్రమంగా, అకారణంగా, అకస్మాత్తుగా మూసివేసింది. పర్యవసానంగా దాదాపు 2000 మందికి పైగా కార్మికులు ఉపాధి కోల్పోయారు. అలాగే ది.8--4--2024న కృష్ణా హెస్సియన్స్-- కొత్తూరు జూట్ మిల్లును మూసివేసింది. దాంతో మరొక 2 వేల మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. మొత్తం 4000 మంది జూట్ మిల్లుల కార్మికులు రోడ్డున పడ్డారు. శాశ్వతంగా రెండు జూట్ మిల్లులు మూసివేయడంతో ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ 4 వేలకు మందికి పైగా జూట్ కార్మికులకు ఈఎస్ఐసి ద్వారా నిరుద్యోగ భృతి త్వరగా ఇప్పించాల్సిందిగా ది.23-04-26 విజయవాడ ఈఎస్ఐసి రీజినల్ డైరెక్టర్కి వినతిపత్రం సమర్పించారు. వారు వెంటనే స్పందించి కార్మికులకు నిరుద్యోగ భృతి అందించేందుకు చర్యలు తీసుకున్నారు. వారి చొరవతో కొత్తూరు జూట్ కార్మికులకు ఇప్పటివరకు సుమారు 150 మందికి చెల్లించారు. అయితే ఇంకా చాలామంది ఉన్నారు. అలాగే ఏలూరు జూట్ కార్మికులకు ఇంతవరకు చెల్లింపులు ప్రారంభించలేదు. మిల్లులు మూసివేయడం వల్ల ఉపాధి కోల్పోయిన కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతూ, తీవ్ర నిరాశ నిస్పృహలలో ఉన్నారు. నిరుద్యోగ భృతి వస్తే కొంత ఊరటగా ఉంటుందని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. కావున ఇప్పటికే నిరుద్యోగ భృతి చెల్లింపులు ప్రారంభించిన కొత్తూరు కార్మికులకు మిగతా వారికి వెంటనే చెల్లించే ఏర్పాటు చేయాలనీ, అలాగే ఇంత వరకూ ప్రారంభించని ఏలూరు మిల్లు కార్మికులకు కూడా వెంటనే నిరుద్యోగ భృతి చెల్లింపులు ప్రారంభించాలని సోమవారం విజయవాడ వెళ్లి ఈఎస్ఐసి రీజినల్ డైరెక్టర్కి ఇఫ్టూ బృందం విజ్ఞప్తి చేసింది. రీజినల్ డైరెక్టర్ ఎం. రామారావు స్పందిస్తూ స్టాఫ్ కొరత వల్ల కొంత ఆలస్యం అయ్యిందనీ, ఇకనుండి వేగంగా కొత్తూరు జూట్ కార్మికులకు నిరుద్యోగ భృతి చెల్లించే ఏర్పాటు చేస్తామని చెప్పారు. వారం లేదా పది రోజుల్లో మరో 50 మందికి చెల్లిస్తామని తెలియజేశారు. అలాగే ఏలూరు జూట్ మిల్లు విషయం ఉన్నతాధికారులకు నివేదిక పంపామని వారి నుండి ఆదేశాలు రాగానే చెల్లింపులు ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా కార్మికులనుద్దేశించి ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి యు వెంకటేశ్వరరావు(యు.వి), ఏలూరు నగర ఐ.ఎఫ్.టి.యు అధ్యక్షులు బి సోమయ్యలు మాట్లాడుతూ కార్మికులందరికీ నిరుద్యోగ భృతి వచ్చేవరకు ఐ.ఎఫ్.టి.యు. పోరాడుతుందని తెలియజేశారు. అవసరమైతే ఏలూరు శాసనసభ్యులు, ఏలూరు పార్లమెంటు సభ్యులకు కూడా మరోసారి ఈ విషయాన్ని నివేదించి, వారి సహకారం తీసుకుందామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర సహాయ కార్యదర్శి యు వి, ఐ.ఎఫ్.టి.యు. నగర అధ్యక్షులు బి సోమయ్య లతో పాటు ఏలూరు మిల్లు నుండి కోసూరి నూకరాజు,బుద్దా నాగేశ్వరరావు, బగాది రమణ, సిద్ధార్ధ,కె. శ్రీనివాసరావు, జరజాపు ఉమ,శ్రీను,సొంగా అప్పారావు, ఎస్. శ్రీరాములు, ఎం.వెంకటేశ్వరరావు,బి.శివ,డి.శివరంజన్ రావు, బి.ఏడుకొండలు, సీతారామయ్య కొత్తూరు జూట్ నుండి వై.సాంబశివరావు, ఎం. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న విద్యార్థుల ఆందోళన



ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

తమ పాఠశాల స్థాయిని కుదించవద్దని కోరుతూ విద్యార్థులు చేపట్టిన ఆందోళన కార్యక్రమం 5వ రోజుకు చేరింది. మండలంలోని లంకపాకల పాఠశాల గేటు ముందు సోమవారం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులతో కలసి బైఠాయించి, నిరసన కార్యక్రమం చేపట్టారు. లంగపాకల గిరిజన ఆశ్రమ పాఠశాలను యధావిధిగా మూడు నుండి పదవ తరగతి వరకు కొనసాగించాలని డిమాండ్ చేశారు. 8, 9, 10 తరగతి లను ఎత్తివేసి ఆదివాసి కొండ రెడ్డి గిరిజనులకు విద్యను దూరం చేయవద్దని, ఆదివాసి విద్యార్థులకు అన్యాయం చెయ్యొద్దని నినాదాలు ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో అలివేరు సర్పంచ్ కారం లక్ష్మి, ఉప సర్పంచ్ చింతల కృష్ణ,కెచ్చేల చిన్నన్న, పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నే వినోద్, కరకాల ప్రతాప్, మాల్చి నాగన్న, కబడ్డీ సోమరాజు,కరకాల ప్రతాప్ రెడ్డి,కెచ్చేల బాలు రెడ్డి,గోగుల సంధ్య,చింతల పద్మ, మాల్చిశ్రావణి తదితరులు పాల్గొన్నారు.


## నూజివీడులో క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

రోటరీ క్లబ్ అఫ్ నూజివీడు మాంగో టౌన్ మరి యు రోటరీ కమ్యూనిటీ సర్వీస్ ట్రస్ట్, నూజివీడు వారి ఆధ్వర్యంలో నూజివీడు నియోజకవర్గంలో జులై, 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు ఉచిత కాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అఫ్ నూజివీడు మాంగో టౌన్ ప్రెసి డెంట్ బోయపాటి ముఖర్జీ ఒక ప్రకటనలో తెలిపారు.జులై, 1వ తేదీన ఆగిరిపల్లిలోని ఎం. వి.ఆర్. జిల్లాపరిషత్ హైస్కూల్ లో, జులై, 2వ తేదీన చాట్రాయి లోని గొల్ల నాగభూషణం మిల్లు వద్ద, జులై, 3వ తేదీన ముసునూరు లోని దేవినేని ప్రసాద్ ఇంటి ఆవరణలో, జులై, 4వ తేదీన నూజివీడులో రోటరీ ఆడిటోరియం లో నిర్వహిస్తారన్నారు.బసవ తారకం ఇండో–అమెరికన్ కేన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, హైదరాబాద్ వారిచే ఉచిత కేన్సరు నిర్ధారణ వైద్య శిబిరం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి వచ్చేవారు గుర్తింపుకార్డు తెచ్చు కోవాలని, వ్యాధి నిర్ధారణ జరిగిన తరవాత తెల్లరంగు కార్డుదారులకు బసవ తారకం ఇండో–అమెరికన్ కేన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, హైదరాబాద్ నందు చికిత్స పొందే అవకాశం ఉందన్నారు. వివరాలకు రోటరీ క్లబ్ కార్యదర్శి ఎం. శ్రీనివాస్ 9393766555 ఫోన్ నెంబర్ కు సంప్రతించవచ్చని, ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ముఖర్జీ కోరారు.

## మానవత్వంతో ఆదుకుంటున్నాం

76 మందికి రూ. 66.42 లక్షలు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి నిమ్మల.



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మానవత్వంతో పని చేస్తుందని, పేద మధ్యతరగతి వర్గాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్యసాయంగా ఆర్థికంగా ఆదుకుంటున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లులోని మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద పాలకొల్లు నియోజకవర్గంలోని నిరుపేద వర్గాలకు చెందిన 76 మందికి ముఖ్యమంత్రి సహాయనిధిగా 66.42 లక్షల చెక్కులను కూటమి నాయకులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ గత వైసిపి ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయనిధి అమలు చేయలేని మానవత్వం లేని వ్యక్తి జగన్ అని పేర్కొన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్ద ఎత్తున సాయం అందిస్తున్నామని, ఈ రెండేళ్లలో 14.22 కోట్లు అందించామని మంత్రి నిమ్మల తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి సాయం అందుకున్న పలువురు ఆర్థిక పరిస్థితులను వివరిస్తూ వారి కుటుంబానికి ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. గొడ్డలి పార్టీకి అసత్యపు చానల్, అబద్దాల పత్రిక ఉందని, కూటమికి మాత్రం లబ్ధి పొందిన లబ్ధిదారులే మరో 10 మందికి బయలు జరిగిన విషయాన్ని చెప్పి మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి నిమ్మల కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కులంతోనే కదా రిజర్వేషన్లు కార్పొరేషన్లు




ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

కులంతోనే కదా రిజర్వేషన్లు కార్పొరేషన్లు , ఏర్పడ్డాయని వైసీపీ నేత ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. ఈమేరకు వెంకటాయపాలెంలో వైసిపి రాష్ట్రస్థాయి కాపు నేతలతో జరిగిన ప్రత్యేక భేటీ తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కులాలు దరిద్రం పోతే రాష్ట్రం బాగుపడుతుంది అన్న ఆయన మాటలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ఇక్కడ జరిగే సమావేశంపై ప్రచారమాధ్యమాల్లో రాష్ట్రంలో కాపులను విడగొట్టడానికి వైసీపీ కుట్ర పన్నుతుందని విపరీతంగా ఇష్టం వచ్చినట్లు ప్రచారం చేసారని అన్నారు. ఈ సమావేశం ఒక వ్యక్తిని, ఒక సంఘటనను సంబంధించి ఖండించడానికి మాత్రం కాదని పేర్కొన్నారు . కాపులు అన్ని పార్టీల్లోనూ ఉన్నారని అయితే ఇటీవల కూటమి ప్రభుత్వం కాపులను టార్గెట్గా చేసి పలు ఇబ్బందులకు గురి చేయడం, వారిని సంఘ విద్రోహులు శక్తులుగా పరిగణించడం వంటి పరిణామాలు చోటు చేసుకోవడం బాధాకరంగా ఉందని, చంద్రబాబు హయాంలో కాపులను టార్గెట్ చేయడం ఇబ్బందులకు గురిచేయడం పరిపా

### ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

టేనని తోట పేర్కొన్నారు. సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. అయితే రాష్ట్రంలో అతిపెద్ద సామాజిక వర్గం కాపు సామాజిక వర్గమేనని అన్నారు. ఎన్నికల్లో ఒక సామాజికవర్గంతో గెలవలేవని అన్ని సామాజిక వర్గాలు కలిసి వస్తేనే విజయం సాధించగలమని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాపులకు ఎక్కడ అన్యాయం జరిగినా ప్రతిఘటిస్తామని ఆయన పేర్కొన్నారు. తమ పార్టీ రానున్న రోజుల్లో అధికారంలోకి రాబోతుందని కూటమి పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను, తప్పిదాలను, ప్రజలకు చేరవేయడమే తమ లక్ష్యంగా పనిచేస్తున్నామని తోట పేర్కొన్నారు. కూటమి నేతలు గత వైసిపి పాలనలో మీరేం ఏం చేశారు అని పదేపదే అంటున్నారని కానీ మేము చాలా చేసాము ఫలితాలు చూసాం కానీ మీరు రానున్న రోజుల్లో భయంకరమైన దుర్మార్గపు పరిస్థితులు చూస్తారని తోట ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మాజీ సర్పంచ్ నక్క అనురాధను పరామర్శించిన రాజీవ్ కృష్ణ

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

తాళ్లపూడి మాజీ సర్పంచ్ నక్క అనురాధ ఇటీవల గుండె శస్త్రచికిత్స చేయించుకోగా, కొవ్వూరు నియోజకవర్గ రాజకీయ ప్రముఖులు, ప్రముఖ వ్యాపారవేత్త రాజీవ్ కృష్ణ సోమవారం ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు. శస్త్రచికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నక్క అనురాధ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న రాజీవ్ కృష్ణ, వైద్యులు సూచించిన జాగ్రత్తలను తప్పనిసరిగా పాటిస్తూ పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా తన ఆరోగ్యం గురించి స్వయంగా వచ్చి పరామర్శించిన రాజీవ్ కృష్ణకు నక్క అనురాధ, నక్క చిట్టిబాబు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నీలం వీరభద్రరావు, నామన సత్యనారాయణ (బుజ్జి), నీలం శివకృష్ణ, బోడపాటి కాశి, ఆత్కూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వంటనూనెల సురక్షిత వినియోగంపై అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

భారతీయ జనతా పార్టీ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు ఇలపకుర్తి కుసుమ కుమారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టిన తక్కువ నూనె మెరుగైన ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లాలో నూజివీడు పట్టణంలో మార్కెట్ యార్డ్ నందు మహిళలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. గ్యాస్ సిలిండర్ల సురక్షిత వినియోగం వంటనూనెల ఆరోగ్యకరమైన వాడకంపై ఈ సందర్భంగా మహిళలకు నిపుణులు ముఖ్య అతిథులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకురాలు రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షులు శ్రీమతి శరణాల మాలతీ రాణి ముఖ్య అతిథిగా, మరియు బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి కానూరి మాధవి నూజివీడు మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంపటి అరుణ డైరెక్టర్ ఎం సాంబ శివరావు (టీడీపీ) ఎన్ సీతా రత్నం, ఏం.నాగమణి, శ్రీమతి ఉమ మహేశ్వరి (జనసేన), పి.కృష్ణ కుమారి(టీడీపీ)పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ వంటగదిలో మహిళలు తీసుకునే చిన్న చిన్న జాగ్రత్తలు, కుటుంబ ఆరోగ్యంతో పాటు దేశ ఆర్థిక భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు గ్యాస్ సిలిండర్లను సురక్షితంగా ఎలా వాడుకోవాలి వంట సమయంలో గ్యాస్ వృధా కాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు వంట నూనెలు గ్యాస్ వాడకాన్ని తగ్గించి ఆవిరి మీద ఉడికించడం వంటి ఆరోగ్యకరమైన పద్ధతుల్లో రుచికరమైన వంటలు ఎలా తయారు చేయాలో అవగాహన కల్పించారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన కరెంటు కుక్కర్ల నుఉపయోగించుకుని వంటలు వండు కోవాలని తద్వారా గ్యాస్ ఆదా అవుతుంది అని మహిళలకు సూచించారు వంటగది నిర్వహణ ద్వారానే మహిళలు కుటుంబ రక్షణతో పాటు దేశ ప్రగతిలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా17:38 రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అడపా శోభారాణి బిజెపి జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి శివరాజు వసుంధర బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఓగిరెడ్డి జ్యోతిర్మయి ఉపాధ్యక్షులు మానూరి పద్మావతి సెక్రటరీ శ్రీదేవి మరియు బిజెపి మహిళా నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ఏర్పాట్లు మరియు సభ అనంతరం సాత్త్విక ఆహారం కు జి ఎస్ ఎన్ ఫౌండేషన్ చైర్మన్ మరియు బిజెపి క్రియాశీల సభ్యులు గోగినేని వెంకట శశి రేఖ సహకారం అందజేశారు.



## పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని మంత్రిని కోరిన టిడిపి మండల కమిటీ

ప్రజా భూమి ప్రతినిధి–వేలేరుపాడు



పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోయి నిర్వాసితులుగా మారే ప్రజల కష్టాలను అర్థం చేసుకొని, నెలకొన్న సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని టిడిపి మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్ మంత్రి గొలుసు పార్థసారధిని కోరడం జరిగింది. సోమవారం కొయ్యలగూడెంలో జరిగిన నియోజకవర్గ మీటింగ్ కు వేలేరుపాడు మండలం నుంచి భారీగా తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ మండలంలో ప్రధానంగా నిర్వాసితులు రకరకాల కష్టాలను అనుభవిస్తున్నారని అందులో ముఖ్యంగా ఎంతో మంది అర్హులను గత పాలకులు సూచనలతో అధికారులు నాన్ రెసిడెన్స్ పేరుతో వారికి ఏ విధమైన పరిహారాలను అందనివ్వకుండా దూరం చేయటంతో వారు నరకయాతన అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై తాము పలుమార్లు ఉన్నతాధికారులను కలిసి వివరించినప్పటికీ ఫలితం కనిపించలేదని తెలిపారు. ఇప్పటికైనా నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలి అని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్టం రాంబాబు, కరుటూరి రాధాకృష్ణ, బేతి శ్రీను, నోపా శ్రీరాములు, చాపర్ల శ్రీను, కోటిపల్లి ముత్యాలరావు తదితరులంతా పాల్గొన్నారు.

## పోలవరం పరిహారం చెందిన భూములు ఎవరివి వారు సాగు చేసుకోవాలి.

లేనియెడల ఆ భూములు గిరిజనులకే చెందాలి.

ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం

మండలంలోని స్థానిక రైతులు భూ పోరాట కమిటీకి రాసిచ్చిన ఒప్పంద హామీ పత్రానికి అందరూ కట్టుబడి ఉండాలి.భూ పోరాట కమిటీలో నిర్ణయించిన నిర్ణయాలలో స్థానికంగా ఉండే రైతు తన భూమి తాను చేసుకోవాలని గతంలో ఇచ్చిన హామీని యధావిధిగా అమలుపరచాలి ఇచ్చిన హామీకి మీరు మేము కట్టుబడి ఉండాలి.ఈ సంవత్సరం లో నుండి స్థానికంగా ఉన్న రైతు తన భూమిని తానే సాగు చేసుకోవాలి బినామీ పేర్లతో ఆ ప్రభుత్వ భూమిని లీజుకు ఇచ్చినా పక్షంలో మా భూపోరాట కమిటీకి తెలిసినా అటువంటి వారిపై కఠినమైన ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేయించడం జరుగుతుంది అని వారు తెలిపారు అదేవిధంగా స్థానికంగా లేనటువంటి పోలవరం పరిహారం పొందిన రైతులు భూములు ప్రభుత్వ భూమిగా లెక్కలోకి వస్తుంది కాబట్టి అట్టి భూమిని మండలంలోని గిరిజనులకు పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యే వరకు వ్యవసాయం సాగు చేసే అవకాశం కల్పించాలి అటువంటి భూమిపై మండలంలో పేద బీద కూలి చేసే గిరిజనులందరూ ఆహ్వానితులేని భూపారాట కమిటీ పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో కట్టి శ్రీను, కట్టి తమ్మయ్య, కుంజ వెంకట్రావు, కుంజ శ్రీను, తెల్లం తమ్మయ్య, వుయిక కన్నయ్య, పోడియం రామారావు, సో దే శ్రీరాములు, తొంద లక్ష్మయ్య, బొడ్డు జోగారావు, కట్టి చంద్రయ్య, మోసం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు..

## సినీ నిర్మాత డీవీవీ దానయ్య మాతృమూర్తికి నివాళులు అర్పించిన జక్కంపూడి రాజా

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి



ప్రముఖ తెలుగు సినీ నిర్మాత డీవీవీ దానయ్య మాతృమూర్తి ఇటీవల మరణించగా, సోమవారం పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు ఆయనను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షులు, రాజానగరం నియో జకవర్గ సమన్వయకర్త జక్కంపూడి రాజా స్థానిక నాయకులతో కలిసి దానయ్య నివాసానికి వెళ్లారు. మాతృమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సంద ర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ, “అమ్మ లేని లోటు ఎప్పటికీ తీర్చలేనిది. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తు న్నాను. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను” అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా ఆక్టివిటీ సెక్రటరీ వంబోలు పోసిబాబు, పుప్పాల సత్యనారాయణ, బండ్రె డ్డి వెంకటేశ్వరరావు, కొక్కిరాల కిషోర్, ప్రముఖ వ్యాపారవేత్తలు అప్పన రత్నాజీ, తుమ్మిడి కొండబాబు, పలువురు వైకాపా నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని దానయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మండల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి జనసేన పార్టీ నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి–ఏటపాక



ఎటపాక మండలం త్రిపుర పెంటవీడు గ్రామపంచాయతీ పరిధిలో గల త్రిపురపెంటవీడు గొల్లగూడెం వెళ్లే రహదారి నిర్మాణం చేపట్టాలని అలాగే గొల్లగూడెం వద్ద పుష్కర్ ఘాట్ నిర్మాణం చేయాలనీ అలాగే , మండలంలో ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్ లో సిబ్బంది కొరత ఉందని మూడు హాస్పిటల్లో గాను ఇద్దరు డాక్టర్లు మాత్రమే ఉన్నారని వెంటనే డాక్టర్లను సిబ్బందిని కూడా నియమించాలని , డాక్టర్లు సిబ్బంది కొరత వలన ఏజెన్సీ ప్రాంతంలో అందరూ కూడా ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నాయి కనుక వెంటనే యుద్ధ ప్రాతిపదికన సిబ్బందిని నియమించాలని జిల్లా కలెక్టర్ గారి దృష్టి కి తీసుకెళ్లడం జరిగింది. మండలం లో ఉన్న ముంపు గ్రామాలను ముంపు జాబితాలో చేర్చాలని మండలం మొత్తాన్ని యూనిట్ గా తీసుకొని 41.5 కాంటూర్ లో చేర్చాలని , శ్రీరామ్ నగర్ కాలనీ లో తాగునీళ్లు సమస్య గురించి డ్రైనేజీ సమస్య గురించి జిల్లా కలెక్టర్ గారికి జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంపచోడవరం మండల అధ్యక్షులు పాపోలు శ్రీను , ఏటపాక మండల కార్యదర్శి రాపోలు కుమార స్వామి పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమానికి తొలి ప్రాధాన్యత

### రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయిగూడెం

గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. మండలంలోని కోటరామచంద్రపురం ఐటిడిఏ కార్యాలయం సమావేశ మందిరంలో స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసరావు లు, సంబంధిత అధికారులతో కలిసి సోమవారం మంత్రి పార్థసారథి అధ్యక్షతన, పోలవరం నియోజకవర్గం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. శాఖలు, మండలాలు వారీగా రెండేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పూర్తి అయినవి, పెండింగ్లో ఉన్న పనులు, చేయవలసిన పనులను సుధీర్ఘంగా మంత్రి సమీక్షించారు. అనంతరం ప్రజలు నుండి అర్జీలను మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే చిర్రి బాలరాజులు స్వీకరించారు.

అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్తు పొయ్యిలు అందించారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ప్రకృతి సంపదను కాపాడే గిరిజనుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, గిరిజన ప్రాంతాలకు పూర్వవైభవం తీసుకు వచ్చేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా ఒక కుటుంబంలో ఒకరికి తప్పనిసరిగా ఉపాధి కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, పక్కాగా అమలు చెయ్యాలని అన్నారు. రాష్ట్రంలో ఒకేరోజు 13 వేల గ్రామ సభలు నిర్వహించి, పూజ్య బాపూజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం కొరకు ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. రాష్ట్రంలో 7 వేల కిలోమీటర్లు సీసీ రోడ్డులు నిర్మాణం చేసినట్లు చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఆర్అండ్ఆర్ కు సంబంధించి ఏవైనా సమస్యలుంటే వాటిని విచారణ చేసి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. గిరిజన ప్రాంతంలోని ఏడు మండలాల్లో ఉపాధిహామీ కింద రూ 30 కోట్లతో రహదారులను అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలు పాటించి, నిర్ణీత సమయంలోగా పూర్తి చెయ్యాలని ఆదేశించారు. గిరిజన సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమానికి అధికార్లు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు. గత ఐదుఏళ్లలో అభివృద్ధి, సంక్షేమం ఈ రెండు ఏళ్లలో జరిగిన కార్యక్రమాలు పూర్తి వివరాలు అందరికీ తెలిసేలా స్వర్ణగ్రామ సచివాలల్లో డిస్ ప్లే చెయ్యాలని ఆదేశించారు. గిరిజనులకు రాజ్యాంగ పరమైన హక్కులు, సంక్షేమ పథకాలు ప్రయోజనాలు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. గిరిజన సమస్యలు పరిష్కారంకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ జిల్లాలో గిరిజన సమస్యలు పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలు సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ఇప్పటివరకు విద్యుత్తు సౌకర్యం లేని గిరిజన ప్రాంతంలోని రెండు మండలాల్లో మూడు గ్రామాలకు సోలార్ విద్యుత్తు సౌకర్యం కల్పించుట శుభ పరిణామం అని, అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో ప్రతి గిరిజన ఇంటికి సోలార్ ప్యానెల్స్ ఉండేలా గిరిజనులకు అవగాహన కల్పించాలని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఇండ్లకోసం చేసుకున్న ధరఖాస్తులు పరిశీలన చేసి మంజూరుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నిరుద్యోగ యువతకు పరిశ్రమలు స్థాపనకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. జాబు మేళాలు నిర్వహించి చదువుకున్న గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.గిరిజన ప్రాంతంలో విద్యార్హతలు తక్కువగా ఉన్న యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి వారికి ఉపాధి కల్పించేందుకు పక్కా ప్రణాళికలతో అమలు చేసి లక్ష్యాలను అధికమించాలని అన్నారు. పశువులు, మేకలు, గొర్రెలు, తదితర జీవాలు పెంపకానికి రుణాలు కోరిన గిరిజనులకు ఈ ఆర్థిక సంవత్సరంలో నూటికి నూరుశాతం రుణాలను మంజూరు చేయించాలని మంత్రి స్పష్టం చేశారు. డ్వాక్రా మహిళలకు వివిధ వ్యాపారాలకు ఉదారంగా బ్యాంకు రుణాలు మంజూరు చేసేలా అధికారులు కృషిచెయ్యాలని అన్నారు.




అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచెయ్యాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, తాగునీటి సరఫరా, రహదారులు, వ్యవసాయం, గిరిజన సంక్షేమం తదితర అంశాలుపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కొంతమంది అధికారులు పనితీరు మరింత మెరుగు పరచుకోవాలని కోరారు. నిర్మాణ దశలో ఉన్న పనులు వేగవంతం చెయ్యాలని, పెండింగులో ఉన్న పనులు కార్యరూపం దాల్చేలా చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో పనిచేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషిచెయ్యాలని పేర్కొన్నారు. గిరిజన ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ దిశగా అధికార్లు ప్రత్యేక దృష్టిపెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈవో పి.జగదాంబ, ఆర్డీవో యం.వి. రమణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఐ.కిషోరు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, ఏయంసి ఛైర్మన్ పొట్టా రామారావు, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జయవరపు శ్రీరామ మూర్తి, సాంఘిక సంక్షేమ శాఖ జెడి వై.విశ్వమోహన్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ డిడి జి.సత్యనారాయణ, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.యు.శోభ, జిల్లా పరిశ్రమలు కేంద్రం జియం ఆర్.వెంకటరావు, జిల్లా, డివిజన్, మండల వివిధ శాఖలు అధికారులు, తహాశీదార్లు, యంపిడివో లు, ఐటిడిఏ ఇంజనీరింగు అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, గిరిజన సంఘాలు నాయకులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.